# తెలుగు జ్యోతి
# telugujyothi

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

A LITERARY MAGAZINE FROM THE TELUGU FINE ARTS SOCIETY INC



దీపావళి శుభాకాంక్షలు
(19వ పేజీలో కార్యక్రమ వివరాలు)

ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం
(నవంబరు 1, '86)

Non-Profit
Org.
Bulk Rate
US Postage
PAID

Address Correction Requested

NOVEMBER 1986

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుతున్న సాహిత్య పత్రిక

సంపుటి:3 నవంబరు '86 సంచిక: 11

**THE TELUGU FINE ARTS SOCIETY, Inc.**
( A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION )
77 Hillcrest Avenue, Morristown, NJ 07960

తెలుగు కళాసమితి

**Board of Trustees**
**1986-1988**

President
Dr. Rama K. Jonnada
(201)267-1764

Vice President
Mr. Ram Ammanamanchi
(718)565-7543

Secretary
Dr. V. Rajarao Bandaru
43 Church Lane
East Brunswick NJ 08816
(201)821-4268

Treasurer
Ms. Nirmala Akkapeddi
(201)267-7424

**Committee Chairpersons**

Cultural
Mr. Chintalpati S. Sastri
(201)390-4037

Educational
Mr. Sankara Rao Polepalli
(201)445-3279

Literary & Public Relations
Dr. K. V. Rao
(718)886-4647

Philanthrophic
Ms. Mangala Gouri Manikonda
(201)297-7422

Social
Ms. Vijayalakshmi Chimmiri
(718)445-6098

*Editor*
Dr. Kidambi Raghunath
1 Woodlake Dr.
Piscataway, NJ 08854
(201)463-0876

We acknowledge with thanks the Editors of Andhra Jyothi Telugu weekly and Wisdom magazines for allowing us to publish material from their magazines.

Cover page details See Page 16.

విషయ సూచిక:

1. హోదా ....... కథ.... గిడుగు లక్ష్మీదేవి ......3
2. తెలుగుబస్సు - మినీకథ .... వి. కవిత ......4,5
3. మందారం .. కవిత .. కొడిమెల శ్రీరామమూర్తి .....5
4. పాషాణ ... కవిత .. కల్లూరి భాస్కర్ ........5
5. దీపావళి - తిరుమల రామచంద్ర ........6
6. 20 QUESTIONS ....KU RAO........7
7. తొలిపలుకు .........8
8. అమెరికా .... విజ్జపమూరి సీతాదేవి ........9
9. రసజ్ఞుడి ఆవేదన ... కె.ర. .........9
10. తెలుగు జీవనవిధానం .... రాధికా శాస్త్రి .......10,11
11. పొరబడరా వెధవ .. మినీకథ .. మంజూష ....12,13
12. నవభారత నిర్మాణం .. కవిత .. కనకారావ్ సలాది .... 13
13. ఆణిముత్యాలు .. వెంకటేశ కనుమల్ల ........ 14
14. నెబిట్ ఖానా ... పి. నారాయణరెడ్డి ........14
15. MANIFESTATIONS OF LORD ... VENKAT KANUMALLA ...15
16. NEWS ABOUT TELUGU JYOTHI ........16,17,18
17. DEEPAVALI PROGRAM ........19
18. ఆంధ్రుల చరిత్ర ... Vavilala Krishna Sastry - .... 20,21
19. చలిపండుగ ప్రహసనం .. కథ .. బెలివేలు మంగశాస్త్రి .... 22,23
20. దీపావళి వంటలు ... రాణీ రావు ........ 24
21 TAXES ... DAMA VENKIAH ........25
22. రాలిపడిన సూర్యవృక్ష .. మినీకథ .. నవీన్ ........26,27
23. Problem of the month ........ 27
24. Health & Yoga ... Rani V. Rao ........ 28,29
25. శృంగార తరంగిణి ........30
26. పండుగలు - 2 అభిప్రాయం ... రాణీ రావు ........31
27. అమ్మ-నేను .. కథ ... భాగవతుల ........32
28. షాకింగ్ ట్రీట్‌మెంట్ — ........32
29. మాయావినోదం, వంటకర్తలు ........33
30. An Appeal ........34
31. ANSWERS TO 20 QUESTIONS ........35

**INDEX TO ADVERTISERS**

1. DATAGURU – 2; JEWELS INDIA – 3; RK VIDEO – 5; VRD SYSTEMS – 5; PRASAD GUDAVALLI – 6; Paul Rajan – 6; Delhi Palace – 7; INDIA Bazar – 9; Murthy Mukkavalli – 10; Dama Venkiah – 13; Vijaya Radhakrishna – 15; Coral & Jade Novelty – 16; Bank of Baroda – 17; B&A Security – 18; Sari Emporium – 23; Krishna Vempaty – 24; Shamiana – 24; Ram Kolluri – 27; Bank of India – 28; Kamala Enterprises – 29; Skyline – 30; Thogaviswan 31; Ali Enterprises – 31; Laxmi Palace – 32; Neetha Corals – 32; Century 21 – 33; N. Sethia – 33; Radhika Nagubandi – 34; State Bank of India – 34; Forth Marketing – 35, AIRINDIA – 36

Please Patronize our advertisers.

పాఠకులకు
దీపావళి
శుభా
కాంక్షలు
విశ్వశ్రేయో
భూయాత్.

తె.క.స.

**WE DELIVER THE BEST IN THE BUSINESS!**

SPECIAL SALE ON DEMO UNITS | LATEST IBM-PC AT IN STOCK

Hayes · IBM · HERCULES · EPSON · jr. · AMDEK · PGS · apple · COMPAQ · QUADRAM CORPORATION · OKIDATA · WANG

(Our prices are the lowest in New York)

**DON'T COMPROMISE: COME TO THE SPECIALISTS!**
We Will Write Programs To Meet Your Business Needs.
PERIPHERALS: • MONITORS – all brands • PRINTERS • DISK DRIVES • MODEMS
SOFTWARE: • ACCOUNTING • EDUCATIONAL • MEDICAL • GAMES • TRAVEL AGENCY

**DATAGURU**
75-23 Broadway, Elmhurst, N.Y. 11373 (718) IBM-6100

The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or the Telugu Fine Arts Society.

వాళ్ళిద్దరూ ఒకే ఆఫీసులో పనిచేస్తున్నారు. కానీ వాళ్ళ హోదాల్లో మాత్రం చాలా తేడావుంది.

ఒకరు ఆఫీసరు అయితే మరొకరు ప్యూను. వారి పేర్లు చంద్రశేఖర్, గంటయ్య.

వాళ్ళిద్దరూ ఒకే ప్రాంతంవాళ్ళు కావడంతో ప్రతి రోజూకాస్త అటుఇటుగా కలుసుకునేవాళ్ళు బస్ స్టాప్‌లో.

మొదటిరోజు ఆఫీసర్ని చూసిన గంటయ్య "నమస్కారం సార్" అంటూ ... కాస్త ముందుకు వెళ్ళి నిలబడ్డాడు, (ఆయనకు కాస్తదూరంగా) మరీ ఆఫీసరు గారితో సమానంగా నుంచుంటే బావుండదేమోనని.

ఇంతలో బస్సు రానేవచ్చింది. వచ్చివచ్చి గంటయ్య ముందు ఆగింది. ఆఫీసర్ అయిన చంద్ర శేఖర్ విసుక్కుంటూ... వగరుస్తూ... ఎలాగో బస్సెక్కాడు పరుగెడుతూ.

గంటయ్య సీటు చూపించాడు.

మరునాడు...

మామూలుగా ఇద్దరూ అక్కడే నిలబడ్డారు. కానీ... ఆఫీసరుగారు మాత్రం... 'ఛీ ఛీ ఈ హైదరాబాదులో బస్సులు ఏ జన్మకీ స్టాప్‌లో ఆగవు' అని అనుకొని... నిన్న గంటయ్య నుంచున్న చోట్లో తాను నుంచున్నాడు (నిన్న ముందుకి వెళ్ళి బస్సు ఆగిందని).

గంటయ్య మాత్రం... స్టాప్‌లోనే నుంచున్నాడు.




బస్సు యథావిధిగా వచ్చి స్టాప్‌లోనే ఆగింది. పాపం... ఆఫీసర్‌గారికి పరుగు తప్పలేదు. గంటయ్య మాత్రం ఠీవిగా బస్సెక్కాడు.

ఆ మరునాడు...

ఇంక ఇలాకాదని నిన్న తాను నుంచున్న చోటుకి, స్టాప్‌కి మధ్యగా నుంచుంటే నయం అనుకుని— ఆఫీసరుగారు అలానే మధ్యగా నుంచున్నాడు.

కొంచెం ఆలస్యంగా వచ్చిన గంటయ్య ఇది గమనించి ఆఫీసర్‌గార్కి దూరాన్నుంచే ఓ సలాం కొట్టి ఆఫీసరుగార్ని దాటి కాస్త దూరంగా నుంచున్నాడు.

బస్సు దానిటైం ప్రకారం రానూవచ్చింది, గంటయ్య ముందే ఆగనూ ఆగింది, ఎవరో మంత్రించినట్టు.

గంటయ్య కాలర్ ఎగరేస్తూ ఎక్కడం గమనించకపోలేదు ఆ ఆఫీసరుగారు.

ఇంక నాల్గోరోజు ఏమైతే అయిందని... తన ఆఫీసర్ దర్జా పక్కనపెట్టి గంటయ్యతో పిచ్చాపాటి కబుర్లు చెప్తున్నట్టు నటిస్తూ... తను... గంటయ్య ప్రక్కనే నుంచున్నాడు.

బస్సు ఈసారి వాళ్ళిద్దరి ముందు ఆగింది.

ఈ తంతును గమనిస్తున్న ఆఫీసర్‌గార్కి ఈ తిరకాసు ఏమిటో అర్థంకాక అది ఏమిటో తెలుసుకోవాలని "ఏమిటయ్యా బాబూ! బస్సు నువ్వు ఎక్కడ నుంచుంటే అక్కడే ఆగుతుంది. ఏమిటి... ఈ చిత్రం?" అని అడిగేశాడు.

దానికి ప్యూన్ అయిన గంటయ్య సిగ్గుపడుతూ "మరండీ... ఈ బస్ డ్రైవరు నాకు... పిల్లనిచ్చిన దాని తండ్రండి. అంటే మా మాంగారండీ..." అంటూ చెప్పాడు అసలురహస్యం.

'ఆహా! అల్లుడి హోదా అంటే ఇదేకాబోలు!' అని మనసులోనే అనుకున్నాడు ఆ పెళ్ళికాని ఆఫీసర్.




# Jewels India Inc.,

**AT SAM & RAJ**

*The Trendsetters in diamond & gold Jewellery*

**24 KT. BANGLES**

CHAINS & KARA BARS & COINS

**22 KT. JEWELRY**

CORAL JADE PEARLS ETC.

Gold $20.00/oz. over the London Closing Rates

All merchandise sold will even be guaranteed & approved in India by Jewels de paragon BANGALORE - 560 001.

**GOLD LINES**
(718) 507-1222
(718) 507-1523
**MAIL ORDERS ACCEPTED**
CLOSED TUESDAYS

In case of any problem, just tell us and we will make good your loss even after you return from India.

WE TRUST & RESPECT YOUR WORD WHY GO SOMEWHERE ELSE?
DO NOT SETTLE FOR LESS — BUY THE BEST

***37-08 74th Street, Jackson Heights, N.Y. 11372***





HAPPY DIWALI TO ONE AND ALL

ఇంతకు ముందు ప్రకటించిన విధంగా ఈ బహుమతి పొందిన కథలపై "తెలుగు జీవిత విధానం – నే జూసిన వైవిధ్యం" అనే శీర్షికలో మీ అభిప్రాయములు తెలుపండి. ప్రతి ఆరు కథలు ప్రకటించిన తదుపరి మీ అభిప్రాయములు తెలుపండి . . . . . . . . . . . . . . . . . . . . సంపాదకులు

(6వ కథ)

తెలుగుకళా సమితి (న్యూజెర్సీ) వారి 1986 మినీ కథల పోటీలో రు.250/-లు బహుమతి పొందిన కథ. 45

# తెలుగు బస్సు

ఎలాగయితే నేం, ప్రాణాలకు తెగించి- పోరాడి... విశాఖపట్నం వెళ్లే బస్సు లోకి జొరబడగలిగినందుకు నన్ను నేనే అభినందించుకున్నాను. సీటు కూడా దొరికేసరికి నా ఆనందం అంతా యింతా కాదు. బట్టలు నలి గితే ఏం? ఎముకలు నొప్పులు పుడితే ఏం? జోళ్ళు తెగితే ఏం? నేను బస్సులోకి రాగలిగాను, సీటూ సంపా దించుకోగలిగాను. అది తక్కువ విజ యం కాదు.

నా ముందు మహిళల స్థలం. నా వెనుక పురుషుల బల్లలు.

"ఈ మధ్యేం జరిగిందో తెలుసా?" నా వెనుక నుంచి.

"నాకు తెలియదు. చెప్పు"

"మా బామ్మర్ది అప్పారావు లేడూ, చెలం తమ్ముడు... వాడికి స్కూటరు ప్రమాదం జరిగింది"

"అయ్యో! పాపం... దెబ్బలేమయినా తగిలాయా?"

"దెబ్బలంటావేమిటి? స్కూటరు గుద్దీ సరికి రోడ్డుమీద పడిపోడంతో మణికట్టుకింద చేతివేళ్ళూ, చీలమండ కింద కుడి పాదమూ దుర్మరణం చెందాయా ఘోర రోడ్డు ప్రమాదంలో."

నాకు నవ్వాగడంలేదు- ఆ మనిషి భాషకి. చేతివేళ్లూ, పాదమూ దుర్మరణం చెందడం!... తలుచుకు తలుచుకు మనసులో నవ్వుకోసాగాను. అంతలో-

"ఒలే లొదినో...యిట్రా... నీకు సీటుంచాను" అంటూ నాముందు సీటులోంచి ఓ పెద్ద శాల్తీ గట్టిగా కేకేసింది బస్సు అదిరేలా.

ఆవిడ- ఆర్టీసీ బస్సంత వుంది. వొంటినిండా బంగారు నగలతో కోలారు గోల్డ్ ఫీల్డ్‌లా వుంది. ఆవిడ ముఖంనిండా కులం తాలూకు దర్జా వుంది. ఆవిడ ఒంటినిండా డబ్బు తాలూకు దర్పముంది. సినిమాల్లో బుద్ధుడి తలచుట్టూ




## పి. కవిత

కాంతి చక్రం తిరిగేటట్లు ఆవిడ చుట్టూ గొప్పతనం తిరుగుతూందా అనిపిస్తూంది.

"నువ్వేనేటే అప్పయ్యమ్మా... ఇంకెవరో అనుకున్నాను నాను..." అంటూ ఆ రెండో శాల్తీ ఆవిడ పక్కన కూర్చుని... "ఏడకెదుతున్నావ్?" అడిగింది.

"పట్నం." పట్నమంటే విశాఖపట్నం.

"ఇశాపట్నమా?"

"వోల్తేరు. వొయిజాగులో దిగి వోల్తే రెళ్లాలి..."

"వోల్తేరులో నీకేటి పనే వొదినా?"

"ఆ మధ్య మా రెండో డాట్టరుకి మారేజేశాం కదా..."

"మీ డాట్టరెవరే?"

"ప్చ్... డాట్టరంటే (డాటరు) అమ్మాయి..."

"మీ బొట్టి పేరు నూకాలమ్మ కదే.. డాట్టరంటావేటీ?"

"అదేలే. నీకు తెలవదు. మరే, మారేజీలో అల్లుడికి మాటిచ్చాం, సారె గనంగా పెడతామని."

"ఏటెడతన్నారేటి సారె?"

"లడ్లు, జంతికలు..."

"మా అల్లుడు పాతకాలపోడేటి లడ్లుతో సంకలు గుద్దీసుకోడానికి? టెంటుక్లాసు పాసై వింటరు సదూతున్నాడు."

టెంట్ క్లాసంటే- నాలుగా? ఇంటరంటే ఐదా?"

"నీకు తెల్దులే. వింటరంటే చాలా పెద్ద కళాసు."

"కళాసే పనా!.."

"వస్... నీకేటే తెల్దు. వోల్లకో. ఆళ్లెంత గొప్పోళ్లనుకున్నావు! మా అంత గొప్పోళ్ళు. కనకనే- ఏటడిగారో సారె పెట్టమని తెలుసా?"

"ఏటడిగారేటి? నాకే తెలుకనేదు."

"ఆ పేరేటో నాకూ సరిగ జ్ఞప్తినేదు.. బోండా మోర్టారు సైకిలు..."

"ఓహో! తురుతురా...?"

"ఆ. అంతేననుకున్నావేటి... డ్రైనింగు టేబులిమ్మన్నారు."

"అదేటో?"

"కూడు తింటారు బల్లమీద. అదీ."

"ఏటి సిత్రం... నేల మీద కూకుని తిన్లేరేటి? బల్ల కావాలా? ఎత్తుబల్ల.."

"అంతటితో వొల్లకున్నారేటి... అల్లుడు నోరిడిచి - నన్నంటే నన్ను.. 'అత్తా! సోపాకం బెడ్డు కొనివ్వవా' అన్నాడు..."

"తోపకేం బాగ్గెం? ఇంత తోప (అంబలి) కాచి పోసియ్యనేక పోయావా, ఆకలిమీదుండాడు కాబోలు..."

'అచ్చిస్... తోపా కాదు, సోపా... సోపా కం బెడ్డంటే- కూర్చుందుకూ, వాల్చుకుని కునికేందుకూ కూడా పనికొచ్చేదన్నమాట. గొప్ప గుం టదిలే గదిలో ఏసుకుంటే..."

నేను నవ్వాపుకోలేక పోతున్నాను ఆవిడ ఆంగ్ల భాషకి. నవ్వితే ఆవిడ నన్ను ప్రాణాలతో మిగలనివ్వదు. ఆర్టీసీ బస్సులా బహు భయంకరంగా వుందావిడ. అందుచేత దృష్టిని మరల్చుకుందుకు పేపరు తీశాను.

బస్సు పరుగెడుతూంది- భాషలా కుదుపులు, మలుపులు... బ్రేకులతో. ●

## మందారం

నేను చూశాను
అందాన్ని ఆవిష్కరించిన
ఓ మందారాన్ని!
ప్రకృతి ప్రసాదించిన
ఆనందాన్ని!
లలితలలితంగా
విహా నువ్విశతంగా రేకలు.
మధ్య పసుపు రాళ్ళతో పొదిగి
కెంపులు అద్దినట్లుగా చిన్నారి రేణువులు.
లేత కనకాంబరం
విహా లేత ఎరుపు
కలబోసి ముఖమల్‌తో
రూపు దిద్దుకొన్న మందారమది!
విడిగి విప్పారిన ఆ పుష్పంపై

మెల్లమెల్లగ వచ్చివాలిన
ఓ సీతాకోక చిలుక
ఎమరాల్డ్ గ్రీన్ రెక్కలతో
రోజారంగు సీతాకోక చిలుక
పూలభాషలు తెలిసిన చిలుక అది!
మందారంతో గారాలు పోయిన
మొలక అది!
తన గుండెలపై అదిచేసిన
నృత్యానికి పరవశించి
పులకరించింది మందారం!
అది పరమాత్మ పాద పద్మాలకే
అంకితమవుతుందో!
రమణీ లలామ వేణీభరాన్నే
అలంకరిస్తుందో!

-కొడిమెల శ్రీరామమూర్తి

" పాషాణా యత్ర పూజ్యంతే
రమంతే తత్ర దానవాః "

వయొక్తి నడుక్కోవచ్చు
కూతురికి మొగుణ్ణడుక్కోవచ్చు
లాటరీలో లక్ష లడుక్కోవచ్చు
వ్యాపారంలో లాభా లడుక్కోవచ్చు
నల్ల డబ్బు ఖర్చయ్యే మార్గా
లేవైనా అడుక్కోవచ్చు

కనబడని దేవుణ్ణి
కనబడీ కనబడని కోరిక లెన్నైనా
అడుక్కోవచ్చు

పిడికెడు గంజి కోసం
పట్టెడు మెతుకుల కోసం
మనిషిని మని షడుక్కోవడం నేరం!

దేవాలయ ప్రాంగణంలో
మసయ్యే మానవత్వం
రాళ్ళు పూజింపబడే చోట
ఆడుకొనే దానవత్వం

అద్దంలో బొమ్మకు అలంకారం దిద్దే
ఈ తలక్రిందులు వ్యవస్థలో
అన్నీ వైరుధ్యాలే
అన్నీ వైషమ్యాలే.

—కల్లూరి భాస్కర్




Professional Quality Transfer of VIDEO TAPE through

# DIGITAL SYSTEM

(From PAL (for India/Pakistan) to NTSC (for U.S./Canada) or NTSC to PAL)

FREE PICK-UP and FREE DELIVERY DOOR-TO-DOOR ANYWHERE IN THE U.S./CANADA AT NO EXTRA CHARGE.

Transfer done at very competitive rates.

NO FLICKERING • NO COLOR DROP • COPY AS GOOD AS THE ORIGINAL




**Ask for Sam**

# R.K. VIDEO DUB INC.

60-15 Roosevelt Ave., Woodside, N.Y. 11377

CALL TOLL FREE 1-800-851-8514 (Outside N.Y. State)

IN N.Y. STATE, CALL

(718) 639-2881 • (718) 779-5144 • (718) 429-2757

IN CANADA, CALL TOLL FREE 1-800-263-8181

Ask for Rita or John

IN FLORIDA, CALL (305) 372-9443

# VRD SYSTEMS

CONSULTANTS

SPECIALIZES IN

IMS
CICS
IDMS

13 AGATHA DRIVE
EDISON
NEW JERSEY 08817
(201) 287-2189

## దీపావళి

శ్రీ తిరుమల రామచంద్ర

దీపావళి చాలా ఆనంద దాయకమైన పండుగ. దీనిని దేశమంతా జరుపుతారు. ఇది దక్షిణ భారతంలో మూడునాళ్ళ పండుగ—ఆశ్వీజ బహుళ చతుర్దశి. అమావాస్య. కార్తిక శుద్ధ పాడ్యమి. మొదటి దినం నరక చతుర్దశి. రెండవనాడు దీపావళి అమావాస్య. మూడవనాడు బలి పాడ్యమి. ఉత్తర భారతంలో ఐదు నాళ్ళ పండుగ-ధనత్రయోదశి. నరకచతుర్దశి. దీపావళి అమావాస్య. బలిపాడ్యమి. యమద్వితీయ.

ఈ పండుగ జరిపే పద్ధతి వ్రతగ్రంథాలు ఇలా తెలిపాయి: త్రయోదశినాడు అపమృత్యు నివారణార్థం దీపాలు పెట్టాలి. దీనిని యమ దీపమంటారు. చతుర్దశి తెల్లవారుజామున నరకాల-రౌరవాది నరకాల-భయం తొలగడానికి అభ్యంగనస్నానం చెయ్యాలి. సాయంకాలం దేవాలయాలలోను. మఠాలలోను దీపాలు వెలిగించాలి. అమావస్యనాడు మర్రి. మామిడి. అత్తి. జువ్వి నేరెడు చెట్ల పట్టలు నీటిలోవేసి నానబెట్టి. ఆనీటితో స్నానం చేయాలి. ప్రదోషకాలంతో దీపదానంచేసి. ఉల్కలను (కొరువులను) తిప్పాలి. పిదప అలక్ష్మీనివారణార్థం లక్ష్మీపూజచేయాలి. అంతటా దీపాలు వెలిగించాలి. అలక్ష్మిని తప్పెటలు. చేటలు వాయిస్తూ తరుమాలి. పాడ్యమినాడు బలి చక్రవర్తి పూజచేయాలి. ఆనాటి ఉదయం జూదమాడాలి. యమద్వితీయనాడు చెల్లెలిఇంట భోజనం చేయాలి.

ధర్మశాస్త్ర గ్రంథాలలో ఇలావున్నా. దీపావళి పండుగతో తర్వాతతర్వాత చాలా గాధలు ముడిపడ్డాయి. (1) నరకాసురగాధ. కృష్ణుడు సత్యభామ సహితుడై నరక చతుర్దశినాడు నరకాసురుణ్ణి చంపాడు గనుక ఈ పండుగ జరుపుకొంటున్నారని ఈ గాధ సారాంశం. (2) బలి చక్రవర్తిగాధ. విష్ణువు త్రివిక్రముడై బలి చక్రవర్తిని మూడడుగులతో పాతాళానికి అణచివేశాడు గనుక ఈ ఉత్సవం జరుపుకొంటున్నాము. (3) రామభరత సమాగమం. రాముడు రావణవధా నంతరం లంకనుండి బయలుదేరి ఈ చతుర్దశినాడు కలుసుకొన్నాడు గనుక ఈ ఉత్సవం భరత్ మిలాప్ పేర జరుగుతున్నది. (4) జైనమత ప్రవర్తకుడైన మహావీరుడు అమావాస్యనాడు నిర్యాణం చెందాడు గనుక ఈ ఉత్సవం ఆచరణలోకి వచ్చింది. (5) విక్రమార్క చక్రవర్తి కార్తిక పాడ్యమినాడు పట్టాభిషేకం చేసుకొన్నాడు గనుక ఇది గొప్ప పండుగ.

ఈ కథలన్నీ తర్వాత చేరినట్టు కనిపిస్తున్నది. నరకనివారణార్థ స్నానం చేసి. దీపదానం చేసి. నరకంలో వున్న పితరులకు దారి చూపడానికి ఉల్కలు తిప్పి అంతటా దీపాలు పెట్టాలి-అనడమే ముఖ్యమని తోస్తుంది.

దీనిలో జ్యోతిశ్శాస్త్ర రహస్య మొకటి ముడిపడి వుంది. నరక చతుర్దశినాడు తులరాశి తూర్పు క్షితిజం మీద ఉదయిస్తుంది. మేషరాశి పశ్చిమ క్షితిజం మీద అస్తమించ బోతుంది. మేషరాశి కుజరాశి నరకుడు భూమి పుత్రుడు. ఆ దినాలలో మేషరాశి సూర్యాస్తమయ సమయంలో ఉదయిస్తుంది. అది అస్తమించే వరకు ఉంటే. మేషరాశిపై సూర్యుడుంటాడు. ఈ సూర్యుడే కృష్ణుడు. చంద్రుడు సత్యభామ సూర్యుడు చంద్రునితోపాటు మేషరాశిపై యుద్ధానికి వెళ్తున్నట్టు కనిపిస్తుంది. మేషరాశి పడిపోగానే. కన్యారాశిపై వస్తుంది. దీనిని పురాణ కథతో కలిపారు.

(డెట్రాయిట్ తానా ప్రత్యేక సంచిక నుండి)

## DEEPAVALI

Deepavali is the festival of lights. This festival is celebrated by everybody in India. The streets are decorated with oil lamps. The festival starts on Naraka Chaturdasi and continues for two days. On all these days fireworks are displayed. Many good things are supposed to have happened on these days. Krishna along with his wife Satyabhama killed the demon Narakasura, Vamana, the incarnation of God Vishnu buried the demon-king Bali on this day, King Rama and his brother Bharata met together after Ravana was killed, Mahavira, the Jain prophet expired, King Vikramarka was coronated. In all these stories the theme is that the good prevailed over the evil. We are driving away the evil by lighting lamps and by the fireworks, just like on Halloween. This year the festival occurs Nov.1 - Nov.3. ENJOY!!!

WITH BEST COMPLIMENTS FROM

DR.PRASAD R.GUDAVALLI

AND

GOOD CARE NURSING

AGENCY

SUITE 1412,1 Hanson Pl,
BROOKLYN,N.Y.11243

(718) 622-4300

PAUL R. RAJAN

ATTORNEY AT LAW

*Real Estate
*Personal Injury
*Corporate Law
*Commercial Law
*Wills & Trusts
*Estate Planning
*Matrimonial
*Immigration
*Tax

195 MAIN STREET
METUCHEN, NJ 08840
(201) 321-1991

233 BROADWAY, SUITE 771
NEW YORK, NY 10279
(212) 406-3923

EVENING & WEEKENDS APPOINTEMNTS AVAILABLE

Youth Forum

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

K.V.Rao.

In this forum, every month, 20 interesting questions will be asked and answers provided elsewhere in this issue. This month the questions are about countries of the world.

1. Which country gave the right to vote to women first ?
2. Apart from Italy, which are the three top wine producers in the world?
3. Birth stones - Which country started this fancy idea ?
4. Two countries got independence in 1975 from Portugal. Which are they ?
5. In 1964 Tanzania was formed by merger of what two countries ?
6. Name the communist country in which USA has a military base.
7. Australia was once"run over" by theses animals. Which animals ?
8. Which country started to construct Panama Canal first ?
9. Which country has the largest number of active volcanoes ?
10. Which country is the leading silver producer ?
11. Which foreign power ruled Russia last and when ?
12. In which country did Red Cross start first ?
13. Just before WW II, Poland was 'erased' out of world map. Who got it ?
14. Which are known as 'Sugar Islands'?
15. Which country has blown up a nuclear reactor intentionally and why ?
16. Which country had virtually monopaly of rubber until recently ?
17. Which member country has the 2nd largest army in NATO ?
18. Amongst the South American countries, which is the chief oil exporter?
19. Which 2 countries have not formally signed a treaty even though WW II ended in 1945 ?
20. In which country this happened twice : the Queen abdicates her throne in favour of her eldest daughter.?

Answers on page no. 35

**With Best Compliments From**

"NAMASTE" WELCOME TO

DELHI PALACE
INDIAN CUISINE

When you are shopping at 74th. Street (Jackson Heights) Shopping Center Please visit our CUISINE for delicious hot/cold food.

37-33 74 STREET, JACKSON HEIGHTS, NEWYORK-11372 TELE:- (718)507-0666

**LUNCH DINNER CATERING TAKE OUT ORDERS**
**BIRTHDAY PARTIES BUSINESS LUNCHEONS**

**Special Luncheon Mon - Fri : 12 - 4 p.m.**

**VEGETARIAN THALI - $ 3.75** **NON-VEGETARIAN THALI - $ 4.25**
**SOUTH INDIAN THALI - $ 4.75** **TANDOORI MIXED GRILL - $ 5.25**

WEEKEND LUNCH MENU
**Weekend Special SAT & SUN : 1 - 4 p.m.**

*1.SOUTH INDIAN SPECIAL*
*Choice of any Appetizers, Dosa/Uthappam,sambar,chutney* $ 5.75

*2.VEGETARIAN THALI*
*Choice of Alu Cholay/Mixed Vegetables Alu mutter,Masala,Dal Raita,Rice Pulao/Roti,Pickles,Papad* $ 4.75

*3.NON-VEGETARIAN THALI*
*Choice of Lamb/Chicken/Beef Curry, Mixed Vegetables,Raita, Rice/Chapathi/Poori,Pickles, and Papad.* $ 5.75

*4.TANDOORI MIXED GRILL*
*Tandoori Chicken,Chicken Tikka, Sheekh Kabab,Dal, and Chapathi/Poori.* $ 6.75

*These prices for carry out orders only: Full catering service available for slightly more.*

Newsday eats "Lovingly prepared Indian food" —Sylvia Carter/July 20, 1983

## పది సంవత్సరముల తర్వాత

1976 వ సంవత్సరము నవంబరు నెలలో ప్రప్రథమ ఉత్తర అమెరికా తెలుగు సమ్మేళనపు సన్నాహాలు సమృద్ధిగా సాగడం మొదలయ్యాయి. మొదట కొందరు ఉపమ్మతి చూపినా, వారూ, మరెందరోనూ కలిసి ఉత్సాహంగా ఈ సంబరాలలో పాల్గొన్నారు. భావి తెలుగులకు యిది నాంది అనే భావనలో ఈ సభలు ప్రారంభమయ్యాయి. ఆనాటి ప్రత్యేక సంచికలో యీ(ప్రక్కన ప్రచురించిన తొలి పలుకులు, తరువాతి పుటలలోని భావములు ప్రచురితమయ్యాయి. వీటిని చదువుతూంటే – ఆనాటికీ, యీనాటికీ తేడా కానీ, అభివృద్ధి గానీ కనిపించడం లేదు. ఈ తొలి పలుకులు మరీ మరీ క్రొత్తగా కనిపిస్తున్నాయి. ఈ దశాబ్దిలో జరిగిన మార్పులు (??) – తెలుగు స్కూళ్ళు ప్రారంభమయి కొన్ని చోట్ల ఉత్సాహము లేక ఆగిపోయాయి. మళ్ళీ ప్రారంభమవుతున్నాయి. కానీ ఆ బళ్ళలో చదువుకున్న పిల్లలు (ఈనాటి యువతీయువకులు) ఈనాటికీ తెలుగుముచ్చుకు కనిపించడం లేదు. తెలుగు సంఘాల స్థాపన, కొన్ని చీలికలు, కొన్ని చోట్ల రెండూ మూడూనూ జరిగాయి. ఆరవ తానా సభలు జరుగుతున్నాయి వచ్చే ఏడాది. ప్రతిసారీ ఒకే మాట, ఒకే ఆట, ఒకే పాట – మనుషులే వేరు. నా హయాంలో నేను బాగా చేశాను అని (ప్రక్కకు జారుకున్న వాళ్ళు) ఎందరో. ఇవేం బాగా లేదు, మారాలి అన్నవారూ లేకపోలేదు. సంగీత, సాహిత్య ప్రియులు, కళాకారులు వచ్చారు, వస్తున్నారు. వెళ్తున్నారు. అమెరికన్ దేశస్థులు మన సభలలో సున్నా. స్త్రీఘోష నిలిషమే తక్కువ మన కార్యక్రమాలలో. కొందరికి ఇక్కడ సన్మానాలు. మరికొందరికి ఆంధ్రదేశములో రాజకీయ(వేత్త)లలో కొందరికి చుట్టరికం, పొత్తూ, ఎత్తైన గద్దెలు – ఇక్కడ, వారికి రాకా పడ్డే అక్కడ మనవారికి పనులు జరుగుతాయి. కొందరు నిస్వార్థంగా సేవ చేస్తూనే వున్నారు. ఇవన్నీ ఎన్నాళ్ళు జరుగుతాయి? ఇంకో దశాబ్దమయిన తరువాత ఈ తొలిపలుకులను రాసే వాళ్ళనూ, తెలుగు వాళ్ళనూ తయారు చేస్తున్నామా? లేక ఇదంతా వేస్టా? మన పిల్లల ఊహల్లో వారికివన్నీ కావలెననుకుంటున్నారా? అవసరమా? లేక మన సరదా కోసమా? – వీటికి అవసరముందా? పోషణ అవసరమా? వీటన్నిటికి జవాబులు చెప్తారుగా! మీ అభిప్రాయాలను జ్యోతి ద్వారా పదిమందికి తెలియజెప్పండి. మీ పిల్లల అభిప్రాయాలు కూడా – వ్రాస్తారుగా

—. కిదాంబి రఘునాథ్ —

### ప్రప్రథమ ఉత్తర అమెరికా తెలుగు సమ్మేళనము న్యూయార్క్
### మే 28-29, 1977

# తొలి పలుకు

గుత్తికొండ రవీంద్రనాథ్

కన్వీనరు. ప్రప్రథమ ఉత్తర అమెరికా తెలుగు సమ్మేళనము

భారతావని స్వాతంత్ర్యం సంపాదించిన గత ముప్పై సంవత్సరాల లోను తెలుగువా రనేకులు విజ్ఞానాభివృద్ధికొరకు, ఆర్థిక పరిస్థితి మెరుగుదలకొరకు, తద్వారా మానసిక సంతృప్తి పొందుటకు ఉత్తర అమెరికాలో తాత్కాలికంగాను, స్థిరంగాను నివాసం యేర్పరచుకోవడం జరిగింది. ముఖ్యంగా, గత శతాబ్దంలో వేలాది యువతీ యువకులు తమ బిడ్డలతో స్థిర నివాసం యేర్పరచుకొన్నారు. వివిధ రంగాలలో ఔన్నత్యాన్ని సంపాదించిననూ, ఉత్తర అమెరికా సంస్కృతీ ప్రభావం 'చాలా యాంత్రికమా!' అని, 'అగమ్యగోచరమా!' అని, తెలుగు సంఘ వ్యవస్థలో పుట్టి పెరిగిన మనమందరం ప్రతిరోజు సందేహించక పోము. మున్ముందు, మనకు, మన పిల్లలకు వయస్సు పెరుగుతున్న కొలదీ ఈ సందేహం మరింత యినుమడించవచ్చు.

గత మూడువేల సంవత్సరాలకు పైగా మన తెలుగు సంస్కృతి మన తెలుగువారికి సంప్రదాయ సిద్ధంగా రంగరించి పోసిన విశేషాలు వినయవిధేయతలు, సహకారము, క్రమశిక్షణ, ఆహారము, వేషభాషలు, కళలు, పండుగ పబ్బాలు, ఆటపాటలు మున్నగునవి. ఇవన్నీ, మన తెలుగుజాతి నిండు గర్వాన్ని, వ్యక్తిత్వాన్ని యిప్పటి వరకూ యెలా నిల్పాయో, భవిష్యత్తులో అలాగే నిలుపగలవు. కాని, ఉత్తర అమెరికాలో ఈ నిండు గర్వాన్ని, వ్యక్తిత్వాన్ని నిల్పుటకు, యిచట నివసించుచున్న తెలుగుబిడ్డ లందరి సమాదరణ ముఖ్యమూ, అత్యవసరమూ !

ప్రస్తుతం మనం ఒక పరివర్తనా పర్వంలో జీవనం కొనసాగిస్తున్నాం. నిత్యం సందేహావస్థలో కాలం గడుపుతున్న మనము, మన ముందు తరముల వారు ఉత్తర అమెరికన్లతో యేవిధముగ కలియగలమో చెప్పడం కష్టం. ముందు తరముల వారికి మన ఆచార వ్యవహారములు తాత్కాలికంగా యెంత యేహ్యంగా, మొరటుగా, వెగటుగా ఉన్నా వారి దైనిక చర్యలలో విచక్షణా జ్ఞానం పెరిగినకొలదీ, మన తెలుగు సంప్రదాయంలో ఉన్న గొప్పదనం, విశేషం వ్యక్తమవుతూ మానవత్వం ఉట్టిపడుతుంది. అందువలన సంప్రదాయసిద్ధంగా వస్తున్న మన తెలుగుజాతి విశేషాలను మన ముందు తరముల వారు మరచిపోకుండ గట్టి పునాదులు వేయవలసిన బాధ్యత మన తరంవారి మీద ఉంది.

మన తెలుగు 'జాతి నిండు గర్వాన్ని' నిలుపుకొనుటకు మనము చేయనున్న ప్రయత్నాలకు నాంది మనం తలపెట్టిన ఈ 'ప్రప్రథమ ఉత్తర అమెరికా తెలుగు సమ్మేళనము.'

మన తెలుగు సంస్కృతి, ఉత్తర అమెరికా సంస్కృతులతో సంపూర్తిగా మిళితము కాకపోవుటవలన, మనము దైనందిన సాంఘిక జీవితములో యెదుర్కొంటున్న సమస్యలను కుణ్ణంగా పరిశీలించి, తదనుగుణముగ పరిష్కార ప్రతిపాదనలను రూపొందించి, తత్సారాంశములను ఆచరణలో పెట్టు ప్రయత్నములు చేయుటే ఈ సమ్మేళనపు ముఖ్యోద్దేశము.

ఈ మహా యజ్ఞం మనకందరకు నూతనోత్తేజాన్ని కలిగించి, ఉత్తరోత్తరా మనకూ, మన ముందు తరాల వారికీ అనేక విధాల మార్గదర్శి కాగలదని ఆశిద్దాం! మన తెలుగు సంస్కృతి ఉత్తమమైనదనీ, మన ఆశయాలు, లక్ష్యాలు, హర్షనీయములనీ, తెలుగు బిడ్డలుగ మనం కలుపుగోలుతనాన్ని, వినయవిధేయతలను, సహకారాన్ని సర్వదా ఆదరించగలమని నొక్కి వక్కాణించుటకు ఈ శుభసమయాన కంకణం కడదాం!

ఈ ప్రప్రథమ ఉత్తర అమెరికా తెలుగు సమ్మేళనము భవిష్యత్తులో మన తెలుగువారు తలపెట్టనున్న తెలుగు సమ్మేళనములకు, తెలుగు సంక్షేమ కార్యక్రమములకు మొదటి మెట్టుగా అండ నిచ్చిన ప్రత్యేక విశేషముగ పేరొందుటకు నడుంకట్టి పనిచేద్దాం!

ఈ లక్ష్యాలను నిర్వహించి మన గమ్యాలను చేరే నిమిత్తం, ఈ సమ్మేళనము ద్వారా మనం సాధించగల ప్రతిపాదనలు అనేకం రూపొందించబడ్డాయి :

1. ఈ సమ్మేళనపు ముఖ్యోద్దేశమును ఆచరణలో పెట్టుటకు, ఉత్తర అమెరికాలో నున్న ప్రాంతీయ తెలుగు సంస్థల నన్నింటిని సమిష్టిగా Federation of Joint Committee of Telugu Organisations in North America గా కేంద్రీకరించుట.
2. ఈ సమ్మేళనమునందు చర్చించబడి, ఆదర్శనీయములుగ ప్రకటించబడిన సారాంశములను వివిధ పద్ధతులలో ఆచరణలో పెట్టుట.
3. తెలుగువారు నివసించుచున్ననూ, ప్రస్తుతము తెలుగు సంస్థలు లేని ప్రదేశములలో వాటిని నెలకొల్పు అవకాశములను కల్పించుట.
4. తెలుగువారికి, ఉత్తర అమెరికన్లకు పరస్పర స్నేహ సంబంధములను పెంపొందించుటకు అవసరమైన ప్రతిపాదనలను రూపొందించి, ఆచరణలో పెట్టు ప్రయత్నములు చేయుట.
5. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వముతో సహకరించి, సాంస్కృతిక సారస్వత రంగములందు పరస్పర కార్యక్రమముల నమలు జరుపుట.
6. ప్రతి సంవత్సరము ఉత్తర అమెరికాలోని ప్రాంతీయ తెలుగు సంస్థల కన్నింటికీ, ఇతర తెలుగు వారికీ, తమ ప్రతిభా ప్రదర్శనలకై ఒకే వేదికమీద తెలుగు సారస్వత, సాంస్కృతిక కార్యక్రమములలో సదవకాశమును కల్పించుట.
7. ప్రస్తుతము ఉత్తర అమెరికాలో ఉన్న భారతీయు లందరికీ ప్రతినిధి సంస్థలుగ కృషి చేయుచున్న Association of Indians in America (AIA), Joint Committee of Indian Organisations మున్నగు వాటికి యధాశక్తితో సహకారము నందించుట.
8. ఈ సమ్మేళన సమయమున, విదేశములనుండి ఉత్తర అమెరికా పర్యటనకై విచ్చేసిన ప్రముఖ తెలుగు పండితులనూ, భాషా కోవిదులనూ, కళాకారులనూ, రాజకీయ వేత్తలనూ సన్మానించుట.

ఈ ప్రతిపాదనలను సాధ్యమైనంతవరకు ఆచరణలో పెట్టే నిమిత్తం, ఈ సమ్మేళనములో నిర్వహించుటకొరకు, మన తెలుగు సారస్వత సంస్కృతులను ఉట్టిపడ జేయగల ఒక విస్తృత కార్యక్రమం రూపొందించబడింది.

**PROPOSED PROGRAM :**

*Cultural :* DRAMAS, DANCES, 'BURRAKATHAS', 'HARIKATHAS', SONGS, MONOACTIONS, MUSIC AND OTHER TELUGU PROGRAMS

*Discussions :* Topics like 1. Dissemination of our Culture in North America, 2. Bringing up our children in North America, 3. Being a housewife, 4. Higher education for our children, 5. Marriages for our children, 6. Literary & Cultural developments of modern times, 7. Andhra Pradesh Industries and Telugus in North America, 8. Legal & Immigration problems facing the Telugus in North America.

ఈ కార్యక్రమములలో వందలాది తెలుగు ప్రతినిధులు, తమ సంఘముల ద్వారాను, వ్యక్తిగతంగాను పాల్గొనుచున్నారు. ప్రకటన కర్తలు అనేకులు ధన సహాయం చేయుచున్నారు.

ఈ సమ్మేళనము, ఈ కార్యక్రమము మన తెలుగు సారస్వత, సంస్కృతుల పటుత్వాన్ని, ప్రభావాన్ని నలుదిక్కులా వెదజల్లి, మన లనూ, మన ముందు తరముల వారినీ జీవితానంద సాగరంలో ముంచి తేల్చి, ఉత్తర అమెరికాలో మన తెలుగు వ్యక్తిత్వపు గుర్తింపున కొక పునాదిరాయిని నాటగలదని విశ్వసిద్దాం !

సర్వే జనాః సుఖినో భవంతు !

# అమెరికాలో భారతీయులు మన సంస్కృతి

**వింజమూరి సీతాదేవి అనంతాచారి,** హైదరాబాదు (ఫిలడెల్ఫియా)

ఇచ్చట నేను తెలుసుకున్న దేమనగా, అన్ని స్టేట్సులో భారతీయులు ఎక్కువగా యున్నారు. ఎక్కడికి వెళ్లినా భారతీయులు కనబడుచునే యున్నారు. ఒక్క అమెరికాలోనే 2 లక్షల మంది యున్నట్లు వినికిడి. ఇచ్చట కూడా అన్ని భాషల వారికి సంఘాలు యున్నవి. మన ఆంధ్రులకు న్యూయార్కులో ఆంధ్ర సారస్వత సాంస్కృత సంఘం యున్నది లైబ్రరీలు యున్నవి మన దేశమునకు, ఈ దేశమునకు చాల భేద ముండెడిది. నాకు తెలిసి 10, 15 సం. లలో ఎందరో భారతీయులు నివసించుచు మన దేశ పద్ధతుల నవలంభించుచున్నారు. అన్ని భాషల వారికి సంగీత సాహిత్య నృత్య ప్రదర్శనములు సినిమాలు అన్నీ జరుపుతూ అందరూ కలుసుకొనుచున్నారు. అయితే మన భాష మన పిల్లలకు నేర్పవలసి యున్నది. ఇచ్చట చదువుకొనుచు ఇచ్చటి వారితో మాట్లాడుతూ ఆంగ్ల భాష ముఖ్యమే కాని మన యువ దంపతులు వారి పిల్లలకు మన భాష నేర్పుతూ యుండవలెను. మనము మన భారత దేశమునకు 5, 6 సం కొకసారియైనను మన పెద్దలను చూచుటకు వెళ్లక తప్పదు. మన పిల్లలు అచ్చటికి వెళ్లి మన భాష రాక వారికి వీరి భాష రాక తికమక పడుతారు. వీరి తలిదండ్రులు మా పిల్లలకు తెనుగు రాదు అని చెప్పుచుండుట నేను చూచియున్నాను కనుక మన భాషను పిల్లలకు చిన్నప్పటినుండే వారితో మాట్లాడుతూ యుండాలి. తమిళులు వారానికి ఒక క్లాసు పెట్టుతూ వారి పిల్లలకు నేర్పుతున్నారు. అట్లాగే మన ఆంధ్రులు పిల్లలకు కూడా క్లాసులు పెట్టి నేర్పుట ఎంతైన అవసరం. వారలకు ప్రతిచోట ఆంధ్ర సంఘాలు పెట్టి సంవత్సరమున కొకసారి సాంస్కృతిక ఉత్సవాలు జరిపి వారలను ఉత్సాహపరచి అందులో ఆరితేరిన వారికి బహుమతులు ఇచ్చుచున్నయెడల ఇచ్చట కూడ మన దేశము లాగనే వృద్ధిచెందునని నా యభిప్రాయము. నేను యిక్కడ తెలుసుకున్నది ఏమనగా ఈ దేశస్తులు చాలా సౌమ్య స్వభావులు. సహృదయులు. సహాయపరులు. పెద్దవారలు శక్తి లేని వారు యుంటే చూస్తూ ఊరుకోరు. వెంటనే వారికి కావలసిన సహాయం చేస్తారు. ఎంత కొత్తవారైనప్పటికి చిరునవ్వులో పలుకరిస్తారు. మన భారతీయులు ఒక్కడైనా కనబడినప్పటికి ఎరుగునట్లు వారలే ఈ దేశములో యున్నట్లు చూస్తూ వెళ్లువారు. ఇచ్చట వారి పరిశుభ్రత, నడవడి మనం ఎంతో నేర్చుకోవలసి యున్నది. ఇచ్చటి వస్తువులు కూడా ఎంతో శుభ్రతగా యున్నవి. ఇచ్చట మన ఆంధ్రులు వారితో కలసి మెలసి తిరుగుతూ యుండక తప్పదు. ఆంగ్లము మాట్లాడవలసి యున్నది. అయినప్పటికి మన పద్ధతులు విడువక మన పిల్లలకు మన దేశ చరిత్రలు మన ఆచార వ్యవహారములు వారికి తప్పక నేర్పవలెను. కేవలం ఇచ్చటి పద్ధతులు అలవడ నక్కరలేదు. మన దేశ ఆచారమునకు కూడా ఏవిధమైన ఆటంకము లేదు. ఎవరి పద్ధతులు వారు జరుపుకోవచ్చును. ఇప్పటికి మన దేశములో ఇచ్చట ఉన్నవారు ఇంగ్లీషువారి పద్ధతులనే జరుపుకు తీరాలని, వీలుపడదని అనుకుంటూ యుంటారు. ఇక్కడ లేని వస్తువులు లేవు. అమెరికన్లు గూడా మన పద్ధతులకు ఉత్సాహపడుతూ యుంటారు. సంగీత, సాంస్కృత విషయములు వారు కూడా నేర్చుకొనుచున్నారు. ఇచ్చట యున్నప్పటికి వారితో కలసి మెలసి యుంటూ మన పద్ధతులు ఏమాత్రం విడువక జరుపుకొనుటకు ఏవిధమైన ఆటంకము లేదు గనుక మన పిల్లలను మన ఆంధ్ర భాష, మన పద్ధతులు నేర్పి భారత దేశానికి ఇక్కడి వారికి భేదము లేదని తెలియపర్చవలెనని నా యభిప్రాయము.

ఆంధ్రు లందరూ కట్టుగా యుండి మన పిల్లలను వృద్ధికి తేవలెనని కోరుచున్నాను.

## రసజ్ఞుడి ఆవేదన

**కిడాంబి రఘునాథ్, న్యూజెర్సీ**

నేనూ నేర్చుకున్నా సంగీతం
త్యాగరాజుని కీర్తనలు, దాసుగారి
గీతమాలలు, శ్యామశాస్త్రి
భక్తి పాటలు, దీక్షితార్యుని
మధుర కవితలు, అన్నీ నేర్చుకున్నా.
పాడి
మోడులను చిగిర్చలేను గానీ
రసావేశం సృష్టించగలను,
తియ్యని తెలుగు నుడికారాలతో
కావ్యగానం చేయుగలను,
జనావళిని మెప్పించగలను.
అయితే
నా గానం వినేవారేరీ !

తమిళమేమో మాటాడలేను,
చివర "ఎన్" తగిలించనేలేను,
కూటికోసం వేషాలు వేయలేను,
తైతక్క సినిమా పాటలు పాడలేను.
కనీసం ఉపన్యాసాలైనా యివ్వలేను.
మరి నేను,
నా దేశంలో,
నేను పుట్టిన తెలుగు దేశంలో
నేను నేర్చిన మధురగానం,
మట్టి కొట్టుక పోవలసిందేనా ?
మసకబారి మాడవలసిందేనా ??
నా గోడును వినేవా రెవరూ లేరా ???
నేనూ నేర్చుకున్నా సంగీతం.

పై రెండూ "ప్రప్రథమ ఉత్తర అమెరికా తెలుగు సమ్మేళనము, మే 1977" ప్రత్యేక సంచిక నుండి. ~~ఈ~~ నాటికీ, ఆ నాటికీ ~~ఈ~~ అభిప్రాయాలలో మార్పు వచ్చిందా?? మీకే తెలుసు.
— కి.ర.


# INDIA BAZAAR

FOR FINEST INDIAN GROCERIES & LATEST TELUGU VIDEO MOVIES

VISIT US AT

## INDIA BAZAAR

**NEW YORK**
42-65 Main St., Flushing, N.Y. 11355
**(718) 358-5252**
OPEN 7 days 10:00 AM to 7:30 PM

**NEW JERSEY**
170 South Main St., Metuchen, N.J. 08840
**(201) 549-8444**
Tue-Fri 2:30 PM-7:30 PM
Sat-Sun 11:00 AM-7:30 PM (Monday closed)

204 Hudson St., Hoboken, N.J. 07030
**(201) 653-8116**
Mon-Fri 4:00 PM-8:30 PM
Sat-Sun 10:00 AM-7:30 PM

## GANESH GROCERIES

72-26 37th Ave., Jackson Heights, N.Y. 11372
**(718) 458-7100**
OPEN 10:00 AM to 7:30 PM, closed Tuesday

42-75 Main Street, Flushing, N.Y. 11355
**(718) 961-9311**
OPEN 10:00 AM to 7:30 PM, closed Monday

***COME TO OUR STORES WHERE QUALITY COUNTS MORE AND COSTS LESS***

**Mail orders shipped everyday by UPS/cod**

# GANESH GROCERIES

# తెలుగు జీవన విధానం - నే జూసిన వైవిధ్యం .... నాడు - నేడు

శ్రీమతి రాధికా శాస్త్రి, RANDOLPH, NJ.

తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) నిర్వహిస్తున్న సారస్వత మాస పత్రిక "తెలుగు జ్యోతి" ద్వారా వెలువడే ఉగాది (86) పోటీ కథలు నేటి సంస్కృతికి ప్రతిబింబాలైతే, తెలుగు జీవిత (న) విధానంలో నాటికీ (మన ప్రవాసాంధ్రులం స్వదేశం వదిలిన నాటి తెలుగు జీవిత విధానానికీ) నేటి వర్తమాన జీవిత విధానానికీ గల పోలికలు, భేదాలు, మార్పులను గురించిన నా అభిప్రాయములను పాఠకులతో పంచుకోవడమే ఈ శీర్షిక ముఖ్య లక్ష్యం.

మన జీవిత విధానాన్ని నాలుగు భాగములుగా విభజించి చూడవచ్చు; 1. సంఘంలో మార్పు - Social, 2. ఆర్థిక పరిస్థితులు - ECONOMICAL ; 3. సగటు వ్యక్తి వినోదం, వికాసం - ENTERTAINMENT ; 4. స్వదేశం వదిలి వచ్చిన మన పద్ధతులు - TELUGUS IN U.S.A.

జన బాహుళ్యాన్ని దృష్టిలో వుంచుకుని పరిశీలిస్తే, నేటి మన తెలుగు ప్రజలు గత రెండు దశాబ్దాలకన్నా ముందడుగు వేశారనే చెప్పుకోవాలి. మన ప్రాంతాలలో అనేకమైన మార్పులు వచ్చాయి. ప్రజలకు కనీస సౌకర్యాలు లభిస్తున్నాయి. సామాన్య ప్రజలకు ఆహార ధాన్యాలు, తదితర నిత్యావసర వస్తువులు CONTROLLED RATES లో దొరుకుతున్నాయి. మధ్య తరగతి కుటుంబీకుల జీవన ప్రమాణం (STANDARD OF LIVING) పూర్వం కన్నా ఎక్కువగా పెరిగినట్లనిపించింది. పోతే రాజకీయ రంగంలో కూడా ముందంజ వేశామూ అంటే సందేహాస్పదమే! ఆ విషయం పాఠకులకు వదిలేద్దాం.

ప్రభుత్వ అధికారుల పాలనలో మాత్రం చెప్పుకోదగ్గ మార్పు వచ్చింది. పూర్వం అవినీతి, లంచగొండితనం ఉన్నా, అధికారులు Public గా లంచం అడగడానికి జంకేవారు. ఆ వ్యవహారాలన్నీ తెరవెనుక జరిగేవి. ఆ భయం పోయిందనిపించింది నా స్వానుభవంలో. రిజిస్ట్రారు ఆఫీసులో స్థలం రిజిస్టరు చేసే జడ్జిగారి రేటు స్థలం ఖరీదును బట్టి వుంటుంది. ఆయన ఎదురుగానే, వారి మనిషి ఎంత ఇవ్వాలో చెప్పగా విన్న నాకు ఆశ్చర్యంతో బాటు కించిత్ బాధ అనిపించింది. బంట్రోతులకు మామూలు ఇవ్వడం సామాన్యమే. కానీ, ఉన్నత పదవిలో వుండి న్యాయం చేకూర్చవలసిన న్యాయాధిపతే అవినీతికి పాల్పడితే, కంచె చేను మేసినట్లయింది. అయితే ఆ జడ్జిగారికి తెలియని విషయం నన్ను కలెక్టరుగారు పంపించినట్లు.

ఇకపోతే వ్యక్తుల అభిప్రాయములలో మార్పు కొట్టొచ్చినట్లు కనిపించింది. అంటే సనాతన కుటుంబాలు, వారి రీతులను కాలానుగుణంగా మార్చుకోక తప్పలేదేమో! అటువంటి కుటుంబములలో ఎన్నో ఆంక్షలు ఉండేవి. ముఖ్యంగా ఆడపిల్లల విషయంలో. ఉన్నత విద్యాభ్యాసం అలంకరణలో ఒక భాగం అన్నట్లుండేది. ఇప్పుడు ఆ వ్యక్తులే ఆడవారి ఉద్యోగం విషయంలో కూడా అభ్యంతరం చెప్పడము లేదు. అంతే కాదు. వివాహాది విషయములలో కూడా కాలంతో వచ్చే మార్పును అంగీకరిస్తున్నట్లనిపించింది. అయితే వరకట్నాలు మాత్రం సంఘంలో యథావిధిగా వున్నాయి. రూపాయి విలువ తగ్గింది కాబట్టి కట్నం రేటు దానికి తగ్గట్లు Adjust అవుతోంది, ఇక్కడి Social Security Payments, CPI తో Index చేసినట్లుగా. కట్నాల ధర పెరిగింది గానీ, అన్ని కుటుంబాల ఆదాయం అంతగా పెరగలేదు గదా! అందువలన కట్నాల ధరలు అందుబాటులో లేని తల్లిదండ్రులు ఆడపిల్లలు ఉద్యోగాలు చేసి సంపాదిస్తారనే ఊరుకోక తప్పడం లేదు. అదీగాక వరుని తల్లిదండ్రులు సంపాదనాపరురాలినే ఎన్నుకొంటున్నారు. ఈ మధ్య చదివిన ఒక కథలో అత్తగారు క్రొత్తగా కాపురానికి వచ్చిన కోడలిని ఎంతో ప్రేమగా చూసుకొంటోంది. పెళ్ళయిన మొదటి నెల దాటి జీతాలిచ్చే రోజున కోడలు ఇంటికి రాగానే జీతం అడిగితే 300 రూపాయలు చేతిలో పెడుతుందా అమ్మాయి. 1200 రూపాయలు వస్తాయని ఎదురుచూసిన అత్త అడుగుతే cuts అన్నీ ఏకరువు పెడుతుంది కోడలు. అందులో ముఖ్యమయినది తన పెళ్ళి కట్నం కానుకల కోసం తీసుకున్న Loan! నోరు పెగలలేదు అత్తకు మరి!

అమ్మాయిలు స్వతంత్రంగా ఆలోచించి ముందంజ వేయగలగడం చెప్పుకోదగ్గ మార్పే. మరో చిన్న విషయం. మన వాళ్ళు తాతల పేర్లు మనుమలకు పెట్టుకోవడం సహజం. అయినప్పటికీ కాలంతో వస్తున్న మార్పును బట్టి ఒక తాతగారు తన మనుమడికి "అవధాని" అనే పేరు వద్దన్నారు - ఉద్యోగాలు రావేమోనన్న భయంతో!!!!

రెండవది సంఘంలో ఆర్థిక మార్పులు. ధరలు పెరిగినా ఆదాయం కూడా పెరిగింది. కుటుంబాలను పరిమితి చేసుకుని సుఖమయ జీవనం గడుపుతున్నారు. భార్యాభర్త ఇరువురూ ఉద్యోగస్థులయిన కుటుంబాల జీవన ప్రమాణం పెరిగింది. డబ్బు సంపాదించడం - ఖర్చు చేయడం కూడా నేర్చుకున్నారు. మనం ఇక్కడ రెండు సార్లు ఆలోచిస్తామేమోగానీ మనవారు విరివిగా ఖర్చు చేస్తున్నట్లనిపించింది (చీరలపై!!). పైగా, అమెరికాలో వున్న దానివి. నువ్వు కొనడానికి వెనుకాడుతున్నావేమని ఓ విసురు! పూర్వపు తల్లిదండ్రులు డబ్బు వున్నా, తమకోసమని ఖర్చు చేసింది తక్కువే అనుకోవాలి. వారి జీవితమంతా సంసారం కోసమే గడిపినట్లుయింది. నేటి ప్రజలు తమ సుఖాలకోసం ఖర్చుకి వెనుకాడడం లేదు. మధ్య తరగతి ఇళ్ళల్లో TV సామాన్యమై పోయింది. ఆర్థికంగా కొంచెం వున్నవారికి VCR - PRESTIGE SYMBOL - మునుపు REFRIGERATOR లా. హాయిగా వెండితెర మీద చూడక ఇదేమిటంటే మా మరదలికి కోపం వచ్చింది!

ఇక మూడవది సామాన్య వ్యక్తికి లభించే వినోదం. డబ్బు గలవారికి TV, VCR తదితర కార్యక్రమాలు ఎన్ని వున్నప్పటికీ, సామాన్యుడికి, సినిమాయే ఏకైక వినోదం. తాను నిజ జీవితంలో పొందలేని సంతోషాన్ని (తీరని కోరికలను) తెరపై బొమ్మలలో తాదాత్మ్యం చెంది తృప్తి పడుతాడు. ఆ మానసికానందానికి సినిమా

(11వ పేజీలో చూడండి)

ఇంట్లో వాదం చేస్తుంది. అయితే ఈ వెండి తెరపై చూపించే కథలు వాటి ఇతివృత్తాలు, పాత్రల వ్యక్తిత్వాలలో చాలా తేడా వచ్చింది. సినిమా ప్రభావం సామాన్య ప్రజలపై వుంటుందని తెలిసి కూడా నేటి నిర్మాతలు తీసేవి చూస్తుంటే వారు ప్రజానీకంలో పురోగమనాన్ని కోరుతున్నారో, తిరోగమనానికి చేయూత నిస్తున్నారో అర్థం కాదు. అమెరికాలో తెలుగువారికి మన సినిమాలెలా వున్నాయోనని శ్రీ పులిపాక గారు "జ్ఞానం" కథలో ప్రత్యేకించి చెప్పక పోయినా ఇక్కడకు వచ్చే VIDEO MOVIES చూస్తే స్పష్టంగా తెలుస్తుంది. స్త్రీ శీలం ప్రధాన వస్తువు చాలా సినిమాలలో. దానిని ఎంత అసభ్యంగా చూపించగలుగుతే అంతటి కనక వర్షం కురుస్తుందట ఆ సినిమాకు! అది తమ వ్యాపార దృష్ట్యా తీశామని ఒప్పుకుంటే పరవాలేదు. ఖర్చు, పెట్టుబడి, RISK ఎక్కువగనుక దానికి తగిన Rate of Return ఉండాలనుకోవడం సహజమే. కాని, వారిలో అసహజత్వం ఎక్కడంటే, సన్నివేశాలు ప్రజల కోరికకు అనుగుణంగా తీస్తున్నామని మనపై రుద్దడం. నేటి తెలుగుజనం అటువంటివి చూడాలని ఉవ్విళ్ళూరుతున్నారా? నా ఉద్దేశ్యంలో నిర్మాతను, దర్శకుడినే తిట్టుకుంటూ వెడుతున్నారు సినిమా హాలునుండి. సినిమా పేరుకీ, కథకీ పోలికే వుండదు. "కృష్ణావతారం" సినిమా పేరు పేపరులో చూసి పిల్లలను తీసుకెళ్ళమని మా తమ్ముడితో అంటే, పేరు చూసి మోసపోవద్దన్నాడు. అది పౌరాణికము కాదట!!! పిల్లలు ఇంట్లో వున్నప్పుడు మన తెలుగు సినిమా వీడియోలు చూడవద్దని శ్రీవారి ఉవాచ. ఇక్కడ పుట్టి పెరిగే మన పిల్లలకు తెలుగు సినిమాలలోని సన్నివేశాలు చాలా అసభ్యంగా, ఎబ్బెట్టుగా కనిపిస్తాయి. మనం వాళ్ళకు మన జాతి గొప్పతనాన్ని, సంస్కృతి, సంస్కారాలను గూర్చి చెప్తాంగా!!

చివరి అంశం — స్వదేశం వదలి ఇక్కడ నివసిస్తున్న ప్రవాసాంధ్రులను గూర్చి. ఇక్కడ మనం, మన భాష, సంస్కృతి, సంప్రదాయాలను పెంపొందించుకోవడానికి చేస్తున్న కృషి చూస్తూంటే కలా? నిజమా? అనిపిస్తుంది. ఇవన్నీ పాతకాలపు బూజు భావాలని, మనమే అక్కడ గనుక జీవనం గడుపుతూంటే, అక్కడివారిలాగా నవీన పద్ధతుల నవలంబించే వారిమేమో. మనం జరుపుకుంటూన్న పండుగలను, సారస్వత, లలిత కళా సమ్మేళనాలను చూసి ఇక్కడ VISIT కి వచ్చిన మన తల్లిదండ్రులు, తదితర పెద్దలూ వారికన్నా మనమే ఎక్కువగా జరుపుకుంటున్నామని అనడం అతిశయోక్తి కాదేమో!

ఓసారి మన దేశం VISIT కి వెళ్ళినప్పుడు ఉగాది పండుగ జరుపుకొంటోంది, ఒక అమెరికన్ కంపెనీలో పని చేసే తెలుగు సంఘం. ఆ సందర్భంలో మా అమ్మాయి (7 yrs) అర్థంటుగా తెలుగు పాట నేర్చుకుని పాడింది. ఆశ్చర్య పోయి ముక్కుమీద వేలేసుకున్నంత పని చేశారుట audience. ఏదో ROCK MUSIC పాడుతుందని అనుకున్నారుట స్టేజి మీదకు వెళ్ళగానే.

- మరి మనం ఇక్కడ వరలక్ష్మీవ్రతం, బొమ్మల కొలువు, పేరంటం, మంత్రపుష్పం చదవడం లాంటివి శ్రద్ధగా చేస్తామని తెలిస్తే మన వారికి ప్రవాసాంధ్రులపై ఎలాంటి అభిప్రాయం కలుగుతుందేమోనని భయంగా వుంది.

ఆధునిక జగతిలోని మంచికి ప్రాచీన సంస్కృతి వ్యతిరేకం కాదు. "పురాణమిత్యేవ న సాధు సర్వమ్" అంటారు శ్రీశ్రీశ్రీ కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ శంకరాచార్యుల వారు. "ప్రాచీనమైనదనినంత మాత్రాన దానినే సంపూర్ణంగా గ్రహించడం కాదు." ప్రాచీనతతో పాటు ఉత్తమమనుకున్న నవీనత్వాన్ని కూడా స్వీకరించడం మనధర్మం. మనం ఇక్కడ ప్రాచీన, పాశ్చాత్య సంస్కృతుల సమన్వయానికి పాటు పడుతున్నాం. "మనం మారాలి. మారాము కూడా. అయితే మనదేశంలో మనవారు అనుకునేది ఒక రకంగా, మనం మారింది వేరొక రకంగా. మార్పు ప్రగతికి చిహ్నం."

ఇదే నేను చూసిన వైవిధ్యం - అక్కడా - ఇక్కడా; నాడు - నేడు.

---

సూచన:

తెలుగు కళా సమితి తరఫున ఆంధ్రజ్యోతి నిర్వహిస్తున్న ఉగాది కథల పోటీలోని కథలను చదివి, "మన జీవిత విధానం - నేను చూసిన వైవిధ్యం" అనే శీర్షిక మీద వచ్చిన 'వ్యాసములలో' మొదటిది. శ్రీమతి రాధికా శాస్త్రికి మా కృతజ్ఞతలు. అందరూ ఇందులో పాల్గొంటారని ఆశిస్తున్నాము. వచ్చిన వ్యాసముల స్థాయి, సంఖ్యలను బట్టి తరువాతి అంశములను నిర్ణయిస్తాము. "ఈ వ్యాసములను ఆంధ్రజ్యోతిలో ప్రచురణకై (కొన్నింటిని మాత్రమే) సన్నాహాలు జరుగుతున్నాయి"

— కె.ర.- సంపాదకులు

MURTHY V. MUKKAVALLI

Certified Public Accountant

offers

Professional Services In :

* Taxation *
* Auditing *
* Budgeting *
* Accounting *
* Cash Management *
* Financial Planning *

97-25, 64th Avenue
Rego Park, N.Y. 11374.

Bus : (718)830-9221
Res : (718)544-4043

తెలుగుకళా సమితి (న్యూజెర్సీ) వారి 1986 మినీ కథల పోటీలో రు.250/-లు బహుమతి పొందిన కథ

# మంజూష

పావనమూర్తి సిగరెట్ వెలిగించుకుని, పొగ గుండెల్నిండా పీల్చుకుని బైటకి వదిలాడు. మనసులో టెన్షన్ కాస్త తగ్గినట్లనిపించింది. సీట్లో కూలబడి టేబుల్ మీద ఎదురుగా కనబడిన ఫైల్ ని దగ్గరగా లాక్కుని చదవడం మొదలుపెట్టాడు. ఒక్కక్షరం బుర్రకెక్కడం లేదు. మనసంతా విపరీతమైన ఆందోళనగా, అసహనంగా వుంది. శరీరమంతా వణుకుతోంది.

తననుకున్నట్లు జరుగుతుందా? జరగక ఏమవుతుంది. బ్రహ్మాండమైన ప్లాన్ వేసాడు తను. మధుసూదనం, తనూ ఒకే రోజు ఉద్యోగంలో చేరారు. అప్పట్నించీ ప్రతీ క్షణం...వెధవ తనతో పోటీయే. తమ కొలీగ్ రాధ నిద్దరూ ప్రేమించారు. కాని ఆవిడ గారు మధుగాడ్ని వలచి పెళ్ళాడిన రోజున తనింత ఇదిగా బాధపడలేదు. తెల్లగుర్రమెక్కేసి బాధని మరిచి పోవడానికి ప్రయత్నించాడు. తన కొడుకు ఆవారాగా తిరుగుతూండొచ్చు. కాని అందరి ముందూ తనకి పిల్లల్ని పెంచడం రాదన్నట్లు మాట్లాడిన రోజున తను బైటపడలేదు. డిగ్రీలమీద డిగ్రీలు సంపాదించేసి ప్రమోషన్లు కొట్టేసిన రోజున కూడా 'అతని అదృష్టం' అని సరిపెట్టుకున్నాడు. కాని ఈ రోజున తన కూతురికి కుదరాల్సిన పెళ్ళి సంబంధం చెడగొట్టి తన కూతురికి కుదుర్చుకున్నాడు. అందులో అతని ప్రమేయం ఎంత వరకూ అన్నది తనకనవసరం. పెళ్ళి కొడుకు తండ్రి మధుగాడికి ఫ్రెండుట. నూరు అబద్ధాలాడైనా పెళ్ళి చెయ్యమన్నారు పెద్దలు. కాని వీడు...ఈ మధుగాడేం చేశాడు? బోడి ప్రిన్స్‌పుల్స్. అబద్ధం పలకడట. తన కూతురు ఈ కాలం వాళ్ళలా మగపిల్లల్తో స్నేహం చేసే వుండొచ్చు. ఆ మాటెందుకు చెప్పాలి? మనసు విరిగిపోయిన ఆ పెళ్ళికొడుకు తండ్రికి కాకతాళీయంగా మధుగాడి కూతురు కనబడిందట. ఆ పెద్ద మనిషి మురిసి ముక్కలైపోయి 'నీ పిల్ల నా ఇంటి కోడలు కావాల్సిందేనని' పట్టుబట్టాడట. వీడు వచ్చినట్లు ఒప్పుకోవాల్సొచ్చిందట. బంగారంలాంటి మాచ్. కానీ కట్నం లేకుండా అమెరికా అల్లుడు వస్తాడని తనెంత సంబరపడ్డాడు? ఆ ఛాన్స్ వాడు కొట్టేశాడు. పైగా ఎంత అప్రతిష్ట! పైగా ఆ సంగతి తన దగ్గరకొచ్చి ఎలా చెప్పాడు- ''ఇందులో నా తప్పేమీ లేదు మూర్తీ. చాలా ఏక్సిడెంటల్ గా అతను మా అమ్మాయిని చూడటం, కోడల్ని చేసుకుంటానని పట్టు పట్టడం జరిగింది'' అంటూ తన చేతులు పట్టుకున్నాడు. దగా! నటన. అంతా మోసం. వచ్చినా ఈ పెళ్ళి జరగనివ్వడు తను! కనీసం మధుగాడి కళ్ళముందు!! అందుకే తను ప్లాన్ వేసాడు.





అదేం ఆదర్శమోకాని, ఏమన్నా ప్రాజెక్ట్ మొదలెడితే లాబ్ వర్క్ కూడా మధే చూసుకుంటాడు. అసిస్టెంట్స్ మీద వదిలేసి హాయిగా వుండడు. పేపర్స్ కూడా కరెక్ట్ బయోడేటా వుండాలికాని ఏదో చేసి ఏమో వ్రాయడు. 'ది హానరబుల్ గ్రేట్ సైంటిస్ట్... డాక్టర్ మధుసూదనం' ఇంకొక్క గంటలో ఏమవుతాడు? చావొచ్చు. లేదా గుడ్డివాడవొచ్చు. కనీసం వంట్లో సగం రక్తం పోగొట్టుకోవచ్చు. హీటర్ మీద గ్లాస్ జార్ పెట్టాడు తను. దానికి చాలా చాలా సన్నటి చీలిక వుంది. అందులో పర్ క్లోరిక్ ఏసిడ్ పోసాడు తను. పక్క టేబుల్ దగ్గర ఏదో ఎనాల్సిస్ చేస్తున్న మధుసూదనాన్ని అడిగాడు తను. ''కాస్త చూస్తూంటావా మధూ...కొద్దిగా పనుంది. నా రూమ్ కెళ్ళొస్తాను.'' మధుసూదనం చిరునవ్వుతో అంగీకరించాడు. తను నీట్ గా ఇవతలికొచ్చేసాడు. తనకి తెల్సు మధు పని కనీసం రెండు గంటల వరకైనా పూర్తవదని. వాడక్కడే వుంటాడు. చీలికలోంచి ఏసిడ్ మెల్లమెల్లగా కారి ఒక్క చుక్క హీటర్ మీద పడ్డ క్షణం...ఇనిస్టిట్యూట్ అంతా పెద్ద శబ్దంతో దద్దరిల్లిపోతుంది. వీడి పార్ట్స్ కూడా దొరకవేమో! వలచి వలపించుకుందిగా రంభ... రాధ ఏడుపు చూసి తీరాలి. ఎన్నో రోజులుగా అణుచుకున్న తన కసి ఈ రోజు తీరుతుంది. పుట్టలో పడుకున్న త్రాచు తోకని గిల్లినట్లు తనని గిల్లాడు వాడు. పగ... పాము లక్షణం. ఏమిటి? కణతలు పగులుతున్నట్లు

# ఒరేయ్! చెరపకురా చెడేవు

బాధ? వెధవది హై బి.పి. తనకి. తలలో నరాలు చిట్లుతున్నట్లు ఏదో టెన్షన్. తను మామూలుగా వుండాలి.

తనసో సాధు జంతువుగా, మధుసూదనాన్ని పెద్ద

'తెలుగు జీవన విధానం
"నేను చూసిన వైవిధ్యం
లాంటి కథలు" శీర్షిక క్రింద
ఉత్సాహంగా పాల్గొని
మీ అభిప్రాయములు వ్రాయండి

వచ్చే నెల కథలు :
9వ కథ .. ఏ జూహోహా జిందగీ
10వ కథ .. దీవెన
11వ కథ : చేటపెయ్య
12వ కథ : సంగీత జ్ఞానము

పులిగా విశ్రాంతి తీసుకోవడానికి ప్రయత్నించాడు. కాని పోలిక కుదరడం లేదు. మనసంతా తుఫానులో ఆకులా వణికిపోతూంది. గడియారంలో సెకను ముల్లు జరుగుతూంటే నరాల్ని ఎవరో సాగదీస్తున్న భావన. బట్టలు చెమటతో ముద్దయ్యాయి. ఎంత కాదనుకున్నా మెదడులో ఒకటే దృశ్యం. గ్లాస్ జార్ పగులులోంచి కారబోతున్న ఏసిడ్ వెళ్లి మంట మీద పడటం. పెద్ద మెరుపు. అలుముకుంటున్న మంటల్లో మాడి మసవుతున్న మధుసూధనం. దీనంగా ఏడుస్తున్న రాధ ముఖం. కాలం గడుస్తున్న కొద్దీ వెడెక్కిపోతున్న గాజు గిన్నెలా వున్నాడతను. వెళ్ళాలి. తను కారిడార్ చివర్న నిలబడితే లాబ్ కనబడుతూ వుంటుంది. లేచాడు పావన మూర్తి. శరీరం పెద్ద ఇనుప దుంగలా వుంది. బలవంతంగా శరీరాన్ని కారిడార్ స్తంభం వరకూ ఈడ్చుకొచ్చి స్తంభానికి చేరబడి నిలబడ్డాడు. బి.పి. సర్రున పెరిగిపోతోంది. మెదడులో ఏదో తెగిపోతున్న బాధ. ఫ్యాన్‌ని పిలవాలనుకున్నాడు. ఎంత ప్రయత్నించినా నోట్లోంచి మాట బైటికి రావడం లేదు. తనకేం జరుగుతోందో తెల్సుకునే లోపునే స్పృహ తప్పింది పావనమూర్తికి.

మళ్ళీ స్పృహ తెల్సేటప్పటికి హాస్పిటల్లో వున్నట్లు గ్రహించాడు పావనమూర్తి. లేచి కూర్చోవాలనుకున్నాడు. కుడి చెయ్యీ, కుడికాలు స్వాధీనంలోకి రావడం లేదు. అతని గుండె ఝల్లుమంది. సర్వ శక్తులూ కూడదీసుకుంటుంటే నోట్లోంచి ఏవో శబ్దాలు బైట పడుతున్నాయి. అతనికి అర్థమైంది. తనకి పెరాల్సిస్... పావనమూర్తి కళ్ళల్లోంచి కన్నీరు జలజలా కురిసింది.

అలాంటి పరిస్థితిలో కూడా అతనిలో కదుల్తూ తొలిచేస్తున్న ఆరాటం 'మధుసూధనం ఏమయ్యాడు?'

"డోంట్ బీ సిల్లీ...మూర్తీ" ఎవరో మృదువుగా తన కన్నీళ్ళు తుడుస్తున్నారు. వణుక్కున కళ్ళెత్తి మాసాడు పావనమూర్తి, ఆ కంఠ స్వరాన్ని గుర్తించి. అతను మధుసూధనం. పావనమూర్తి నవనాడులూ జారిపోయి నట్లయ్యాయి. విశ్వప్రయత్నం మీద తనడగదల్చుకున్నది అడిగాడు పావనమూర్తి.

"ఓహ్...లాబ్‌లో నీ ఎనాల్సిస్సా! భలే వాడివోయ్...అసలు హీటర్ స్విచ్ ఆన్ చేయకుండా ఎక్స్‌పరిమెంట్ నా కప్పజెప్పి వెళ్ళావు. నాపని సగంలో వుండగానే ఎవరో వచ్చి చెప్పారు. 'నువ్వు పడిపోయావని. అన్నీ ఆపేసి పరుగెట్టుకొచ్చాను. వర్రీ దేముందిలే. ముందు నువ్వు మనసు ప్రశాంతంగా వుంచుకోవాలి."

ఈ సారి పావనమూర్తి కళ్ళల్లో కన్నీటి జలపాతాలకి అంతేలేదు. ●

## ✱ నవ భారత నిర్మాణం ✱

నవభారత నిర్మాణానికి నాందిపాట పాడరా
నిఖిల జగం మెచ్చేటట్లు త్యాగబుద్ధి చూపరా ॥నవ॥
యువతరానికి, నవతరానికి సేవలు చేసి తరించరా
యువతరానికి, నవతరానికి సేవలు చేసి తరించరా
దేశ ప్రగతికై త్యాగం చేసిన
దేశభక్తుల తలంచరా ॥నవ॥

విజ్ఞతలో శక్తియుక్తులలో
నీ పోటివారు లేరురా
బాధ్యత మరచి, హక్కులు కోరుట
భావ్యం కాదని ఎంచరా ॥నవ॥

ప్రతీ ఘడియకు విలువున్నదని
గడచిన కాలం తిరిగి రాదని
కాలం విలువ గుర్తించి నీవు
మేలైన బాట సాగరా ॥నవ॥

✱ కనకారావ్ సలాది ✱
ఆకాశవాణి: విశాఖపట్నం.

### జోకాభిరామాయణం

భూతదయ గురించి పాఠం చెబుతూ ఉపాధ్యాయుడు—
"ఒక కుర్రాడు గాడిదను కర్రతో బాదుతుండగా నేను వెళ్ళి చెప్పి కొట్టటం మానిపించాను. దీన్నే మంటారు?"
వెనుక నుంచి—
"సోదర ప్రేమ" అన్నాడో కుర్రాడు.



నీ వెక్కదలచుకున్న రైలు
ఓ జీవితకాలం లేటు — శ్రీశ్రీ




**Dama Venkaiah**
**140-14 Laburnum Ave.**
**Flushing, NY 11355**
**718/762-7173**

**Northwestern Mutual Life**
**The Quiet Company**

Satisfied with your IRA Return?
NML ONE FUND a mixture of Stocks, Bonds and Money Market portfolios earned 22.5% in 1985, 69.4% in 4 years.

When is your C.D. maturing next?

Instead of renewing at 7 to 10% Taxable Interest consider NML Single Premium Taxdeferred Annuity and earn over 10%. Invest 10,000 today and get over

| | | |
|---|---|---|
| 15300 | in 5 | years |
| 25400 | 10 | years |
| 42000 | 15 | years |
| 69100 | 20 | years |

1) Your money available to you anytime tax free
2) Bonus Life Insurance between 60,000 and 150,000.

FOR TAX SEMINARS IN NOVEMBER & DECEMBER CONSULT/Call Mr. DAMA.

xxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxx
I R A, KEOUGH, and Deffered Annuities
Deductable Business Expense policies
Personal Disability Income Insurance
Life Insurance paid up in 6 to 9 years
Corporate/Partnership Pension plans
Corporate/Partnership Buy-Sell plans
xxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxxx

## * భాగవత ముత్యాలు **

వెంకటక్ కనుమళ్ళ
ఫ్లషింగ్ ; న్యూయార్క్:

విష్ణుకీర్తనంబులు వినని కర్ణంబులు
కొండల బిలములు కువలయేశా!
చక్రి పద్యంబులు చదువని జిహ్వలు
కప్పల జిహ్వలు కౌరవేంద్రా!
శ్రీ మనోనాథు వీక్షింపని కన్నులు
కేకి పింఛాక్షులు కీర్తిదయిత!
కమలాక్షు పూజకు గాని హస్తంబులు
శవము హస్తంబులు సత్యవచన!

హరిపద తులసీదళామోద రతిలేని
ముక్కు పందిముక్కు ముని చరిత్ర!
గరుడగమను భజనగతి లేని పదములు
పాదపముల పాదపటల మనఘ!

OUR EARS ARE NON-DIFFERENT FROM THE CAVES IF THEY ARE NOT LISTENING TO THE CHANTINGS OF LORD VISHNU. OUR TONGUES ARE THE SAME AS OF THE FROGS IF THEY ARE NOT GLORIFYING LORD HARI. OUR EYES ARE IDENTICAL TO THE SPOTS OF THE PEACOCK-FEATHERS IF THEY COULD NOT ENJOY THE BEAUTY OF LORD NĀRĀYANA. OUR HANDS ARE AS GOOD AS DEAD IF THEY ARE NOT WORSHIP-ING LORD GOVINDA. OUR NOSE IS SO CLOSE TO THAT OF A PIG IF IT DOES NOT ENJOY THE FRAGRANCE OF TULASI OFFERED AT THE FEET OF LORD KRISHNA. OUR FEET ARE NOT DIFFERENT FROM THOSE OF ANIMALS IF THEY ARE NOT LEADING US TO THE WORSHIP OF LORD KESAVA.

నారాయణుని దివ్య నామాక్షరములపై
కరగని మనములు కఠిన శిలలు
మురవైరి కథలకు ముదితాశ్రు రోమాంచ
మిళితమై యుండని మేనుమొద్దు
చక్రికి మ్రొక్కని జడుని యౌదల నున్న
కనక కిరీటంబు గట్టె మోపు
మాధవార్పితముగ మనని మానవు సిరి
వన దుర్గ చంద్రికా వైభవంబు
కైటభారి భజన గలిగియుండని వాడు,
గాలిలోన నుండి కదలు శవము
కమలనాభు పదము గనని వాని బ్రతుకు,
పసిడి కాయలోని ప్రాణి బ్రతుకు.

THOSE MINDS ARE THE HARD ROCKS THAT WON'T MELT AT THE CHANTING OF THE NAMES OF LORD NĀRĀYANA. THAT BODY IS JUST A BIG LOG WHICH IS NOT GETTING ELECTRIFIED IN LISTENING TO THE STORIES OF LORD MURĀRI. THAT CROWN ON THE HEAD OF A* MAN WHO IS NOT OFFERING ALL HIS MIGHT TO LORD MĀDHAVA IS WASTED AS THE PLEASANT MOONSHINE IN THE FOREST. ONE WHO IS NOT WORSHIPING LORD VISHNU IS JUST A MOVING CORPSE. THE LIFE OF A PERSON WHO IS NOT TRY-ING TO REALISE LORD JANĀRDHANA IS THE SAME AS THAT OF A WORM IN A FRUIT.

* DULL FELLOW WHO DOES NOT PROSTRATE BEFORE LORD HARI IS JUST A BUNDLE OF WOOD. THE RICHES OF A

ఏ నరుడేనాక నిమిషం, పైన వృథావాద గతిని హరిపదకమల
ధ్యానానందుడు గాడేని నరునకు నాయువల్పమగు మునినాథా!"

IF ANY HUMAN BEING IS WASTING HIS TIME INSTEAD OF SERVING THE LOTUS FEET OF LORD HARI, HIS LIFE OF EXPECTANCY IS DIMINISHING CONSTANTLY.

ఏ పరమేశుచే జగము లీ సచరాచర కోటితో సము
ద్దీపిత మయ్యె నే విభుని దివ్యకళాంశజు లబ్జగర్భ గౌ
రీపతి ముఖ్య దేవముని బృందము లెవ్వడనంతు డచ్యుతుం
డా పురుషోత్తముండు కరుణాంబుధి కృష్ణుడువో నరేశ్వరా!"

VIDURA IS TELLING KING DHRUTA-RĀSHTRA "THAT SUPREME LORD PURUSHOTTAMA, WHO IS ALSO CALLED ACHYUTA AND ANANTA; WHO CAN ILLUMINATE ALL THE UNIVERSES; CREATE SUSTAIN AND ANNITULATE ALL THE MOVING AND NON-MOVING ENTITIES AND WHOSE DIVINE PARTS AND PARTIAL MANIFESTATIONS ARE BRAHMA, SHIVA AND ALL OTHER SAGES AND DIVINE BEINGS, IS NONE OTHER THAN 'LORD KRISHNA'.

తలప బ్రాహ్మణు లుత్తములు, వారికంటెను వేదవేత్తలు,
వేదవిదుల కంటె
విలసిత వేదార్థ విదులు, వారలకంటె సమధిక
శాస్త్ర సంశయము మాన్పు
మీమాంసకులు, మరి మీమాంసకుల కంటె నిజ
ధర్మ విజ్ఞాన నిపుణులు, పరయ
వారికంటెను సంగ వర్జిత చిత్తులు, దగ వారికంటె
సద్ధర్మ పరులు,
ధార్మికుల కంటె సత్త్వమోత్తముడు వినుము, సమత వర్తించు
నప్పణీకృతముడు, ఘనుడు."

WHO IS THE GREATEST? WELL, THE BRĀHMINS (WHO ARE HAVING BRAHMAN JNĀNAM) ARE GREAT. THOSE WHO KNOW VEDAS ARE GREATER THAN BRĀHMINS. THOSE WHO KNOW THE REAL PURPORT OF VEDAS ARE STILL GREATER. COMPARED TO THEM, PEOPLE WHO CAN CLARIFY THE SUBTLE ASPECTS OF SCRIPTURE ARE GREATER. COMPARED TO THEM, THOSE WHO ARE DEVOTED TO THEIR PRESCRIBED DHARMA ARE BETTER. RELA-TIVE TO THEM, WHO ARE RENOUNCED ARE BETTER. COMPARED TO THEM, THOSE WHO ARE OF RIGHT CONDUCT AND PRACTICES ARE GREATER. BUT THE MAN WHO RENOUNCED ALL ACTIONS, THEIR RESULTS AND EVERYTHING TO LORD NĀRĀYANA AND LEFT ALL OTHE THINGS IS THE GREATEST.

నీ నామస్తుతి స్వపచుం, డైనను జిహ్వాగ్రమందు
నను సంధింపన్
వానికి సరి భూసురుడున్, గానేరడు చిత్రమిది
జగంబుల నరయన్

ONE WHO IS CONSTANTLY CHANTING THE NAME OF LORD NĀRĀYANA IS SUPERIOR TO A LEARNED BRĀHMIN, EVEN THOUGH HE BE AN UNTOUCHABLE OR HARIJAN.

## నౌబత్ ఖానా

అరిగిపోయిన నాణాలగోల —
తమని అవతలికి నెట్టుతున్నారని.
రాలిపోయిన పండుటాకుల ఫిర్యాదు —
చెట్టునుంచి తమని వేరు చేస్తున్నారని.
ప్రవాహాన్ని బట్టే ప్రయాణం,
అంకెలు చెరిగిన నాణెం
ఇంకిపోయిన ప్రవాహం
పండుటాకులూ అంతే,
పసచస్తే అవి పనికొచ్చేవి ఎరువుకే.
చచ్చు ఎరువు బతికిస్తుంది
పంటి మొక్కలను.
పరమ దుర్గంధమైనా మొలిపిస్తుంది
ప్రాణ సుగంధాలను.
ఆకాశంలోని అజ్ఞాత నేరస్థులు చుక్కలు.
చీకట్లో బయటపడతాయి ఆ
చిరునామాలు.
మొక్కల్ని మాసిన చుక్కలకు
దిక్కు తోచదు.
ఎన్నియుగాలు వేలాడాలి
ఆకాశం చూరుపట్టుకుని
రవ్వలు పొదిగిన రాళ్ళగుత్తుల్లా.
ఆత్మహత్య చేసుకుని భూమ్మీద పడిపోతే
మట్టి ఊపిరి పోసుకుని
మళ్ళీ మొలవచ్చు మొక్కల్లా.
అవకాశమిస్తే చంద్రుడుంటాడా అక్కడ?
ప్రజాసహకార సంఘం ఆఫీసుముందు
పడివుంటానంటాడు గూర్ఖాలా,
అక్షరం రెక్కలు కొట్టుకుంటుంది
కాగితం పంజరంలోంచి ఎగిరిపోయి
జనం నాల్కమీద వాలాలని.
కదిలేనాల్క
చైతన్యాన్ని నిర్మించే కార్ఖానా.
పలికే అక్షరం
ప్రపంచాన్ని మేల్కొలిపే నౌబత్ ఖానా.
అక్షరం ప్రవహిస్తుంటుంది
శబ్దం పడవతో అంగలేసుకుంటూ.
చైతన్యం ప్రయాణిస్తుంటుంది
మట్టినీ మబ్బునూ
చెట్టునూ మెరుపునూ
పిడికిట్లో ఇమిడించుకుంటూ
అడుగుల్లో విసిరేసుకుంటూ.

— డాక్టర్ సి.నారాయణరెడ్డి

---

చాలా కాలం తర్వాత కలుసుకొన్నారు ఆ యిద్దరు మిత్రులూ.

"కుశలమా? పెళ్ళైందా? పిల్లలా?" అడిగాడు మొదటి వ్యక్తి.

"కుశలమే. పెళ్ళయింది. పిల్లలు కూడా- నాక్కాదుసుమా: నేను ప్రేమించిన అమ్మాయికి" చెప్పాడు రెండవ వ్యక్తి.

—ఎ.వి. రామారావు, గుత్తెనదీవి

HINDU RELIGION

## THE MANIFESTATIONS OF THE LORD

Dr. Venkat N. Kanumalla
Flushing, New York.

Arjuna, the middle of the Pāndava brothers asked the Supreme Lord, Sri Krishna to explain him His manifestations and associations in different species of life among the humans, celestials, animals, plants and many more conveivable objects and the Supreme Lord Sri Krishna is Himself revealing His divine potencies which He has gracefully shown at a later stage to Arjuna.

" I am the Self Seated in the hearts of all embodied beings and I am the beginning, the middle and the end of all embodied beings. Of the twelve types of suns, I am Vishnu. Among the wind gods, I am Marīchi, and I am the Moon, the lord of all the shining stars. Of the four Vedas, I am the Sāma Veda, Indra among all the heavenly beings. Of the sense organs, I am the Mind and I am the conciousness in all living beings. Of the eleven Rudras, I am Sankara, and I am Kubera (the treasurer) among all the Yakshas and Rakshasas. Of the eight vasus, I am Agni (the fire god) and among mountains, Meru. Among the priests I am Brihaspati. Of the leaders of Armies, I am the Commander-in-Chief Skanda and among reservoirs of water, I am the sea.

Of the Maharshis (great sages) Bhrigu (with an eye in the foot); of the letters (alphabets) Om; Of all the Yagnas (sacrifices) Japa Yagna (chanting His holy name); Of the immovables, the Himalayas. Of all the trees, the Peepal Tree; Of all the divine sages, Nārada; Of the celestial singers, Chitraratha; Of all the accomplished sages, Kapila. Of all the horses, Uchaisravas (born out of the ocean of milk); of all the elephants Airāvata (carrier of Indra); Of all the human beings, the Emperor. Of all the weapons Vajrāyudha (the weapon made out of the back bone of a great sage Dadhichi); Of the cows, Kamadhēnu (desire fulfilling cow); Of the progenitors, Manmadha (cupid, god of love); among snakes, Vāsuki (Snakes are single headed and Vasuki is used as a rope to churn the ocean of milk). Of the Serpents (many headed Nāgas), Ananta; Among the aquatic creatures, Varuna (the god of rain); among Pitrus (manes) Aryamā and Yama, among the controllers.

Of the demons, I am Prahlāda; among those who count, Death; lion among the beasts and Garuda (eagle) among the birds. Among the moving things, wind; among those who bear weapons, Lord Ramachandra, crocodile among the watery creatures and the river Ganges among the flowing streams. Among all sciences, the science relating to the soul and fair discussion among arguers. I am Death that seize all; Of all the mantras, Gāyatri; Of the months, Mārgasira (Dec.-Jan.); Of the seasons, Spring. Gambling among the deceitful; the splendour of the splendid; among the Yādavas, Lord Krishna (Himself); among Pandavas, Arjuna; Vyāsa among the meditative sages and among wise seers, Sukra. Punishment of those who punish, silence among all secrets and wisdom of the wise.

I am also the seed of all beings adn there is nothing movable or immovable that can exist without Me. There is no end, Arjuna, to My manifestations and whatever is aforesaid is only a very small fraction of My whole self. Anything with power, splendour or energetic is only a fragment of Me. I alone control, regulate and end besides creating all these universes with only a part of Myself."

" OM SHANTI " .. PEACE, THE CELESTIAL OFFERING.

అజ్ఞానినా మయా దోషా నశేషాన్విహితాన్ హరే!
క్షమస్వ త్వం క్షమస్వ త్వం శేష శైల శిఖామణే ||

**FOR SPECIALIZED & PERSONAL CARE**

**FROM NEWBORNS TO TEENS**

VIJAYA RADHAKRISHNA, M.D.,F.A.A.P.

(Over 15 Years of Experience)

**OFFICE HOURS BY APPOINTMENT**

OPEN MONDAY - SATURDAY

57 Brunswick Woods Dr.
East Brunswick
NJ 08816

**(201) 390-7552**

1034 Stelton Road
Piscataway
NJ 08854

**(201) 981-1399**

**telugujyothi**

A LITERARY MAGAZINE FROM THE TELUGU FINE ARTS SOCIETY INC



## COVER PAGE DESIGN

THE MONOGRAM IS BY MR. MAHESH SALADI, NEWYORK. EMBLEM OF INDIA THE ASHOKA PILLAR, KALASAM (THE SACRED POT), EMBLEM OF ANDHRA PRADESH, THE LAMP, SIGNIFYING 'TELUGU JYOTHI' ARE ALL EMBEDDED IN TELUGU KAKATIYA SCULPTURE REPRESENTING OUR HERITAGE. NOVEMBER 1ST HAPPENS TO BE THE "ANDHRA PRADESH," THE TELUGU LAND FORMATION DAY. IT IS 30 YEARS (1956) THAT THE STATE OF AP WAS FORMED UNITING ALL TELUGUS. THE INNER DESIGN IS FOR THE CELERATION OF DEEPAVALI, FESTIVAL OF LIGHTS (AGAIN NOV. 1ST THIS YEAR) IS BY MR MAREMANDA SRINIVASA RAO OF SRISALLAM, KURNOOL. (COURTESY OF ANDHRA JYOTHI) THIS IDEA IS TAKEN FROM THE FIRST TELUGU CONFERENCE OF NORTHAMERICA SOUVENIR AND THE DESIGN IS BY DR. RAVINDRANATH GUTHIKONDA. IT IS 10 YEARS SINCE THE START OF PREPARATIONS FOR THE CONF. INTENDED TO PROPAGATE TELUGU CULTURE IN U.S.A.




NJ CARTOON WINNER




NJ CARTOON WINNER


## OUR EDITORIAL BOARD CONSISTS OF

DR. KIDAMBI RAGHUNATH
DR. K.V. RAO
MR. LAXMINARAYANA TANGIRALA
MR. MAHESH SALADI
DR. K.V.R. CHARI

ADDITIONAL EDITORS WILL BE ADDED LATER. MY PERSONAL THANKS TO ALL THESE.
KR


YOUTH: PLEASE SEND IN ARTICLES ABOUT YOUR NEEDS. ARE WE HELPFUL? WE APPRECIATE YOUR IDEAS AND SUGGESTIONS —— KR


# CORAL & JADE NOVELTY
## 80-35, 159TH ST., JAMAICA N.Y. 11432
## 22KT JEWELRY FROM MADRAS, DELHI & LONDON

BANGLES: GOLD, PEARLS, MEENA
EAR RINGS, PENDANTS RING SET
ALSO SETS IN PRECIOUS STONES
MANGALSUTRAS, VARIETY OF
JHUMKA EAR RINGS AND
**WEDDING SETS**

PRESENT PRICES FROM $ 15.70 TO $ 19.50 PER GM.

OM PENDANTS WITH LAXMI, DURGA
GANESH, HANUMAN, SAI BABA ETC.
BABY RINGS & CHAINS, GENT'S RINGS
ALL PURPOSE CHAINS, AND MANY
MORE TO CHOOSE FROM

**24 KT BANGLES & CHAINS**

**ALL READY TO WEAR JEWELRY**

## FASHION JEWELREY SETS (G.P)

WITH RICE SHAPE PEARLS, COLORED CUBIC ZIRCONIA, CRYSTAL SETS
SETS WITH SEMI PRECIOUS STONES & MANY NECKLACE DESIGNS
OVER 100 DIFFERENT KIND OF EAR RINGS TO CHOOSE FROM

**OPEN 7 DAYS BY APPOINTMENT ONLY**

**SHANTA BHAT (718) 591 5154**
APPROX. 3 MILES FROM HINDU TEMPLE, FLUSHING.

**MAIL ORDERS ACCEPTED.**

## A BRAND NEW SECTION IN " TELUGU JYOTHI "

### §§ YOUR Qs & OUR As. §§

Thinking about returning to India, hours, days, weeks, months, years and decades have passed. As the families are growing bigger, responsibilities and attachments are increasing. Slowly but surely, we are being entrapped in the American way of lifestyles. This country offers a number of, quite often irresistable attractions and temptations. Devoid of family and friend circles, as we were used to in India, a number of us are concerned about our and our family's future. Each one assumes that his or hers is unique. WE WOULD LIKE TO PROVIDE YOU A FORUM TO EXPRESS YOUR OPINIONS (SUGGESTIONS) AND SEND US ANY QUESTIONS, YOU MAY HAVE. WE WILL TRY TO GET ANSWERS FROM RESPONSIBLE, IF POSSIBLE FROM PROFESSIONAL INDIVIDUALS. YOUR NAME AND ADDRESS WILL BE KNOWN TO THE EDITOR ONLY. QUESTIONS & ANSWERS WILL BE PUBLISHED IN TELUGU JYOTHI UNDER SCRAMBLED INITIALS. Your cooperation and views are appreciated.

"We, the board of trustees, the Editor, Members of TFAS or anybody connected with the Association, the persons answering the questions or the professional persons hereby declare that they are not responsible for any or all the consequences, physical, emotional, mental, social, personal or monetary, arising out of this forum. You are advised not to participate, actively or passively, if you have any reservations.........Editor, Telugu Jyothi.

## "తెలుగు జ్యోతిలో సరిక్రొత్త శీర్షిక:

## మీ ప్రశ్నలు - మా జవాబులు

ఇండియాకు తిరిగి వెళ్దామనుకుంటూండగానే, గంటలు, రోజులు, నెలలు, సంవత్సరాలు, దశాబ్దాలు గడచిపోయాయి. కుటుంబాలు పెద్దవవుతున్న కొద్దీ బాధ్యతలు, అనుబంధాలు పెరుగుతున్నాయి. ఈ అమెరికన్ వ్యవస్థలోనికి మనకు తెలియకుండానే జారుకొంటున్నాము. ఈ దేశం రకరకాల సమస్యలను, వద్దనలేని పరిస్థితులను కల్పిస్తుంది. హిందూ దేశములోని బంధువులు, దగ్గరి స్నేహితులు ఇక్కడ లేనందువల్ల, మనం మన సమస్యలను ఆలోచనలను చెప్పుకోవడానికి వీలుపడటంలేదు. ఒక్కొక్కసారి ఈ సమస్యలు పెద్దవై, విపరీతాలకు కూడా దారి తీస్తున్నది. మనలో ప్రతి ఒక్కరూ ఈ సమస్యలు తమకు మాత్రమే పరిమితము అనుకొంటున్నారు. మీ సమస్యలను వర్ణించుకోవడానికి ఈ శీర్షిక క్రింద అవకాశము కలిగిస్తున్నాము. మీ ప్రశ్నలకు జవాబులు తగినవారి చేత ఇప్పించేందుకు ప్రయత్నిస్తాము. మీ పేర్లు, చిరునామాలు ఒక సంపాదకులకు మాత్రమే తెలుస్తుంది. మీ ఇనీషియల్స్ ను కలగాపులగం చేసి ప్రశ్నలు, జవాబులు ప్రకటిస్తాము. మీ సహకారం కావాలి.

"తెలుగు కళాసమితి బోర్డ్ ఆఫ్ ట్రస్టీలు, సంపాదకులు, తె.క.స సభ్యులు, దీనితో అనుబంధము కలవారు, ఈ ప్రశ్నలకు జవాబులు వ్రాసేవారు, ఈ శీర్షిక వల్ల కలిగే (ఏమైనా కలిగితే), ఏర్పడే పరిస్థితులకు — శారీరక, మానసిక, సాంఘిక, సామూహిక, వైవాహిక, వ్యక్తిగత, ద్రవ్యరూపేణా, ఏమైనాసరే — ఏమాత్రం బాధ్యులు కారని ముందుగా తెలియజేస్తున్నాము. మీకే విధమైన సంకోచమున్నా, ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా గానీ ఈ శీర్షికలో పాల్గొనకండి. సం॥ తె.క.స.


BANK OF BARODA

# We bring you 78 years of service. Dedication and Experience... ...We bring you our image —

We bring you the experience and growth of 78 years of Banking Services.

The image that is solid, sincere and diversified with worldwide network of 60 Overseas branches/offices located over 14 countires spread out all over the continents. We have a wide network of about 1900 branches all over India.

The bank has thus over the years acquired an excellent national standing and an International status. We believe our success and image speaks for itself.

Please call for further information:

**Bank of Baroda**
(A Govt. of India Undertaking)

One Park Ave., New York, New York 10016
Phone: (212)578-4550

**Services:**

1. Deposits at Competitive Rates
2. Financing of International Trade
3. Foreign Exchange
4. Remittances to India and Other Countries.

Member FDIC

## NEWS

1. The following children have participated in VINAYAKA POOJA on Sept. 7, 1986-Kumaris Pranati, Niharika Dhulipala, Usha Raghunath, Padma Jonnada, Rekha & Devika Umasankar, Bhavani Ravanan and Masters Vivek & Krish Sailam, Madhav Rao, Keshav Dama and Pradeep. TFAS appreciats their participation. We request the parents to encourage others to participate in these functions. Thank You..... TFAS.

2. ఈ క్రింది మన సభ్యులు ఈ మధ్యనే నూతన గృహ ప్రవేశములు చేశారు. వారందరికీ తెలుగు కళాసమితి నూతన వసతి లో సకలారోగ్యైశ్వర్యాలు సిద్ధించాలని కోరుతున్నది.

   Mr. Sankara Rao Polepalle, 11, Paterson Ct. Holmdel, NJ 07733. (201) 264-7422

   Mr. K. Narahari Rao, 11 Wagon Wheel Drive Mt. Laurel, NJ. (609) 778-2116

   Mr. Madhusudana Rao Pasupuleti, 731Eastern Lane, Bricktown, NJ 08723,(201)920-6457

   Mr. Chandra M. Kintala, 29 Mountain Ave. Warren, NJ 07060. (201) 580-0991

3. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర కార్మిక మంత్రి, ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు శ్రీ టంగుటూరి అంజయ్య గారు అక్టోబరు 18, 1986 గుండెపోటు వల్ల మరణించారని తెలుపుటకు చింతిస్తున్నాము. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని తె.క.స. ప్రార్థిస్తున్నది.

§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§§

**An Important Appeal**

We are sending TELUGU JYOTHI by the third class mail under non-profit organization rate We are hearing complaints that the issues are not reaching the readers on time. We normally mail the issues before 5th of the month. The post office told us thatthe magazine will reach within 1-3 weeks depending on their load. If you do not receive them by the3rd week, please let us know. PLEASE LET US KNOW YOUR CHANGE IN THE ADDRESS IMMEDIATELY. POST OFFICE WILL NOT REDIRECT THE THIRD CLASS MAIL. When the magazine is returned to us TFAS will be paying between 60-75¢ penalty for each issue. Unfortunately we cannot afford to send the magazine by first class because it will cost 73-90¢ just for postage. YOUR COOPERATION IS GREATLY APPRECIATED. Please encourage your friends and neighbors to subscribe to the magazine by becoming life members of TFAS. This will assure them a copy of their own and you can preserve your copy. If we can increase the membership to more than 1000, we can send the magzine as a newspaper like Newsweek, Time etc. which will reach you within 2-3 days. We believe that TELUGU JYOTHI is the only Telugu monthly published by a non-profit association and distributed throughout U.S.A. regularly. KR


# OUR COMPLIMENTS

# TO

# B & A SECURITIES CORPORATION

**...For a job well done...**

We appreciate their acumen in Private Placement Real Estate investments and maintaining highest standards of professionalism.

**B & A Securities Corporation**
**477 E. Butterfield Road, Suite 401**
**Lombard, Illinois 60148**

**Chinna B. Boddipalli, President**

**In Illinois: 312-964-2255**
**Toll Free: 800-323-6368**

Balcor

An American Express Company

AMERICAN EXPRESS

# తెలుగు కళా సమితి

సగర్వంగా సమర్పించు

## "దీపావళి వేడుకలు - ప్రభలు"

నవంబరు 8, 1986, శనివారం, మధ్యాహ్నం 3.30 గం॥
కనాకమాక్ మిడిల్ స్కూల్, విదర్‌స్పూన్ స్ట్రీట్,
పిస్కాటవే, న్యూజెర్సీ

### కార్యక్రమము

| | MTS. |
|---|---|
| 1. ఆహ్వానము : డా. రామకృష్ణ జొన్నాడ | 2 |
| 2. ప్రార్థనాగీతం : శ్రీ లక్ష్మీనారాయణ తంగిరాల | 3 |
| 3. కార్యక్రమ వివరణ : శ్రీ. సి.యస్. శాస్త్రి | 2 |
| 4. దీపావళి - ప్రాముఖ్యత : శ్రీ రామచంద్రుల వాణీప్రసాద్ శాస్త్రి | 10 |
| 5. విఘ్నేశ్వర పంచరత్నం - నృత్యం కుమారి శ్రీరేఖ దయానిధి | 5 |
| 6. మధురానగరి - నృత్యం కుమారి విజయ ప్రవీణ | 5 |
| 7. అదిగో అల్లదిగో - బృంద నృత్యం కుమారిలు భారతి చిమ్మిరి, శ్రీరేఖ దయానిధి, సంగీత తెంబుర్ని, లతా మల్లవరపు, బీనా నాయర్, అర్చన తంపి. | 5 |
| 8. పాట ... కుమారి రాధికా రామన్ కుట్టి | 3 |
| 9. నృత్యం.. కుమారి మాలా సత్యనారాయణ | 10 |
| 10. వీణ .. కుమారి విద్యా నాగరాజ్ | 10 |
| 11. తిల్లాన .. నృత్యం.. కుమారి శశికళ దయానిధి | 5 |
| 12. "దంత వేదాంతం" నాటిక<br>రచన: శ్రీ భమిడిపాటి రాధాకృష్ణ<br>దర్శకత్వం: డా. ఏ. సత్యనారాయణ<br>పాత్రధారులు: శ్రీయుతులు యర్రగుంట్ల రఘునాధరావు, డా. అప్పాజోస్యుల సత్య నారాయణ, డా. అప్పాజోస్యుల శ్రీనివాస రావు, తాడికొండ శివకుమార శర్మ, మరువాడ రాజేశ్వర రావు, రావినూతల రమణా రావు, కుమారి కిరణ్మయి. | 45 |
| 13. వందన సమర్పణ | 10 |
| 14. విందు భోజనము | " |

ప్రయోక్తలు:

**కుమారిలు అఖిల శాస్త్రి, మరియు ఉషా బండ్లమూడి**

# TELUGU FINE ARTS SOCIETY

proudly presents

## A GRAND DEEPAVALI CELEBRATION

On November 8, 1986, Saturday at 3.30 P.M
at Conackamack Middle School, Witherspoon St.
Piscataway, New Jersey

### PROGRAM

1. Welcome .. Dr. Ramakrishna Jonnada
2. Prayer.. Mr. Laxminarayana Tangirala
3. Program Introduction..Mr. C.S. Sastry
4. Significance of Deepavali.. Mr. Ramachandrula Vani Prasad Sastry
5. Vigneswara Pancharatnam .. Dance Ms. Sri Rekha Dayanidhi
6. Madhuranagari .. Dance.. Ms. Vijaya Praveena
7. Adigo Alladigo .. Group Dance.. Ms. Bharathi Chimmiri, Ms. Sri Rekha Dayanidhi, Ms. Sangeeta Temburni, Ms. Latha Mallavarapu, Ms. Beena Nair, Ms. Archana Tampi
8. Song... Ms. Radhika Raman Kutty
9. Dance.. Ms. Mala Kurbalakota
10. Veena... Ms. Vidya Nagaraj
11. Tillana .. Dance... Ms. Sasikala Dayanidhi
12. DANTA VEDANTAM .. Play..
    Written By: Mr. Bhamidipati Radhakrishna
    Directed By: Dr. A. Satyanarayana
    Participants: Mr. Yerraguntla Raghunatha Rao, Dr. Appajosyula Sathyanarayana, Dr. Appajosyula Srinivasa Rao, Mr. Tadikonda Siva Kumara Sarma, Mr. Maruvada Rajeswara Rao, Mr. Ravinuthala Ramana Rao, Ms. Kiranmayi
13. Vote of Thanks
14. Dinner

**MASTER OF CEREMONIES:**

**Ms. Akhila Sastry & Ms. Usha Bandlamudi**

అందరూ

Directions: 287 North to South Randolphville Road Exit - After Ramp Make a Right - First Light Make Left on New Brunswick Road - After 3/4 Mile it Becomes Hoes Lane - Pass Centennial Avenue - At The Sixth Light and Piscataway Medical Center Make a Right on to Park Avenue - First Right on to Witherspoon Street - School is on Right After 1/8 of Mile.
287 South to Possumtown Road Exit - After Ramp Right - First Right Make Left on Centennial Avenue - Next Light Make Right on Hoes Lane - At the Sixth Light and Piscataway Medical Center Make Right on Park Avenue - First Right on to Witherspoon Street - After 1/8 Mile School is on the Right.
Verrazano-Narrows to 278 West to 440 South to Outerbridge Crossing to 287 North.
Lincoln & Holdand Tunnel to New Jersey Turnpike to Exit 10 to 287 North.
Garden State Parkway South to Route 1 South to 287 North. Garden State Parkway North to 287 North.

తప్పక రండి.

# ఆంధ్రుల చరితం

సంకలన: వావిలాల కృష్ణశాస్త్రి.

800—700 బి.సి.

'ఐతరేయ బ్రాహ్మణ' అనే ప్రాచీన గ్రంథంలో ఆంధ్ర దేశం గురించి మొట్టమొదటిసారిగా వ్రాయడం జరిగింది.

500—300

ఆపస్థంభుడు ఈ కాలంలోనే ధర్మాలను సూత్రీకరించడం జరిగింది. బౌద్ధమతం కూడా ఈ ప్రాంత ప్రజలకు తెలియడమైనది.

263

శాతవాహన వంశానికి చెందిన "శిముక" ఆంధ్ర దేశానికి మొట్టమొదటి రాజుగా పరిపాలనకు వచ్చాడు. అతని కాలంలోనే అమరావతి స్థూపం, జగ్గయ్యపేట దగ్గర శిల్పాలు వగైరా చెక్కబడ్డాయి.

198—188

శాతవాహన వంశానికి చెందిన మరో రాజు "శాతకర్ణి—1" మొట్టమొదటి సారిగా లోహపు నాణాలను డబ్బుగా వాడుకోడానికి ముద్రించాడు. అదే పేరుగల "శాతకర్ణి—2" అనే తర్వాత వచ్చిన రాజు తూర్పు మాళ్వ, కళింగ దేశాలపై దండెత్తి, "శకు"లను ఓడించి పాటలీపుత్రాన్ని జయించాడు.

28 బి.సి.

శాతవాహన వంశీకులలో "పులొమావి" అనే 15వ రాజు "కణ్వు"లను ఓడించి మహారాజ్యాధిపత్యాన్ని చేపట్టాడు.

62 ఎ.డి.

"గౌతమీపుత్ర శతకర్ణి" రాజ్యం చేసిన ఈ కాలంలో ఆంధ్ర శాతవాహనుల సామ్రాజ్యం ఉత్తరాదిన గంగానది నుండి దక్షిణాదిన కన్యాకుమారి వరకు వ్యాపించి ఉండినది. ఈ మహారాజు తన పేరున "నహాపాణ" అనే నాణాలను తిరిగి గుద్దించాడు.

128

శాతవాహన రాజులలో చివరివాడు "యజ్ఞశ్రీ శాతకర్ణి". ఇతని కాలంలోనే పశ్చిమ ప్రాంతం శాతవాహనులు "శకు"లకు పోగొట్టుకొని, ఒక్క ఆంధ్ర ప్రాంతాన్నే ఏలుతూ ఉన్నారు.

163

(1) శాతవాహన వంశీకులు క్షీణించి పోయారు.
(2) కృష్ణానది తీరాన్న "ఇక్ష్వాకులు", పశ్చిమాన్న "అభిరాసులు", "శకులు", తూర్పున "కళింగులు", దక్షిణాన్న "ఛుతు శతకర్ణులు" బలవంతులు అయ్యారు.
(3) ప్రజలలో బౌద్ధమతం బాగా నాటుకుని పోయింది.
(4) తర్వాత వంద సంవత్సరాలలోను, అమరావతి స్థూపాలు, నాగార్జున కొండ (అప్పటి పేరు—"శ్రీ పర్వతం") బౌద్ధమత కేంద్రా లయ్యాయి.

200—400

(1) ఈ రెండువందల సంవత్సరాలలోనూ, "బృహత్పలాయనులు", "శలంకాయనులు", తదితర వంశీకులు ఆంధ్ర దేశాన్ని పాలించారు.
(2) 350 ఎ. డి. లో సముద్రగుప్తుడు ఆంధ్ర దేశంపై దండెత్తాడు.
(3) ఈ కాలంలోనే హిందూ మతం ప్రాముఖ్యతకు వస్తూ, సంస్కృతం, ప్రాకృత భాషను తొలగించడం ప్రారంభం అయింది.
(4) ప్రజలకు, విగ్రహారాధన "మహాయానుడు" బోధించాడు.

400—600

(1) తూర్పులో "విష్ణుకుండినులు", దక్షిణాగిన "పల్లవులు" హిందూ మతానికి ప్రోత్సాహం యిచ్చారు.
ఈ కాలంలోనే "ఉండవల్లి" గుహలు, మహాబలిపుర శిల్పాలు చెక్కబడ్డాయి.

631

(1) ఆంధ్ర దేశాన్ని "చాళుక్యులు" జయించారు, చాళుక్య రాజ్య స్థాపన.
(2) చైనా యాత్రికుడు హ్యాయన్—త్సాంగ్ ఈ కాలంలోనే ఆంధ్ర దేశాన్ని సందర్శించారు.

848

చాళుక్యులలో ప్రఖ్యాతి గడించిన "గుణగ విజయాదిత్య" అనే రాజు మిగత రాజుల నందర్ని ఓడించి మహారాజు అయి, "తెలుగు భాషను" ఆదరించిన రాజులలో మొదటి రాజు అయ్యాడు.

999 చాళుక్యులు రాజ్యాన్ని పోగొట్టుకొని, చోళులకు సామంతులు అయ్యారు.

1019—1061

(1) రాజరాజ నరేంద్రుడు వేంగి దేశాన్ని పరిపాలించాడు.
(2) ఆదికవి నన్నయ భట్టారకుడు ఆంధ్ర మహా భారతాన్ని 1050 ఎ. డి. లో వ్రాయడం మొదలుపెట్టి, రాజరాజ నరేంద్రునికి అంకితం యిచ్చాడు.

1076 చాళుక్యుల పరిపాలన అంతం అయింది.

1104 పల్నాటి యుద్ధం.

1198

(1) కాకతీయ రాజు "గణపతిదేవుడు" రాజ్యానికి వచ్చాడు.
(2) "గణపతిదేవుడు" తెలుగు దేశాన్ని అంతా తన పరిపాలన క్రిందకు తెచ్చి, విదేశ వర్తకాన్ని ఎంతో ప్రోత్సహించాడు.

1250

కవి తిక్కన ఆంధ్ర మహాభారతాన్ని, ఒక్క అరణ్యపర్వం మినహా, పూర్తి చేశారు.

1262

(1) రుద్రమదేవి కాకతీయ రాజ్యాధిపతి అయింది. ఈమె మొట్టమొదటి తెలుగు రాణి.
(2) ఖడ్గతిక్కన భార్య, చిన్నమాంబ మొట్టమొదటి తెలుగు కవయిత్రి అయింది.
(3) "మార్కోపోలో" ఆంధ్ర దేశాన్ని సందర్శించాడు.

1328 ఢిల్లీ చక్రవర్తి ప్రతాపరుద్రుడిని ఖైదీగా బంధించడం, కాకతీయరాజ్య పతనం.

1336 విజయనగర సామ్రాజ్య స్థాపన.

1350 ఎర్రాప్రగడ కవి అరణ్య పర్వాన్ని వ్రాసి, ఆంధ్ర మహా భారతాన్ని పూర్తి చేశాడు.

1324–1440

(1) రెడ్డి రాజులు ఆంధ్ర దేశంలో పలుచోట్ల పరిపాలకు లయ్యారు.
(2) యోగి వేమన ఈ కాలంలో జీవించాడు.

1469–1474

" Athanasius Nikitan " అనే రష్యను యాత్రికుడు "బహమని" రాజ్యాన్ని పర్యటించాడు. ఈ రాజ్యం కృష్ణా నది తూర్పుదాకా ఉండేది.

## History of Andhras

A Small Synospsis

IN THE YEARS 800-700 B.C THE FIRST REFERENCE ABOUT ANDHRAS WAS WRITTEN. 500-300 B.C. APASTHAMBA WROTE RULES FOR SOCIETY. BUDDHISM WAS PREVALENT. 263 B.C. SIMUKA, A SATAVAHANA KING RULED, 198-188 B.C. KING SATAKARNIS REGIME, 28 B.C PULOMAVI DEFEATED KANVAS AND EXPANDED KINGDOM, 62 A.D. GOWTAMI PUTRA SATAKARNI RULED FROM KASHMIR TO KANYAKUMARI 128 A.D YAGNASRI SATAKARNI — LOST PART OF KINGDOM TO SAKAS. 163 A.D AFTER SATAVAHANAS, IKSHWAKU, SAKAS, ABHIRASAS, KALINGAS, CHUTA SATAKARINI DYNASTIES. 200-400 A.D. SAMUDRA GUPTA FROM NORTH CONQUERED ANDHRAS. SANSKRIT PROMOTED. 400-600 A.D VISHNUKUNDINAS & PALLAVA DYNASTIES. 631 A.D CHALUKYA KINGDOM - VISIT OF HYUEN-TSONG FROM CHINA 848 A.D TELUGU PROMOTED BY GUNAGA VIJAYADITYA. 999 CHALUKYAS WERE DEFEATED BY CHOLAS, 1019-1061 RAJARAJA NARENDRA KING — NANNAYA POET WROTE TELUGU MAHABHARATA. 1076 A.D END OF CHALUKYAS, 1104 PALANADU WAR, 1198 KAKATIYA DYNASTY 1250. TIKKANA POET COMPLETED BHARATAM IN TELUGU. 1262 RUDRAMA DEVI BECAME QUEEN, VISIT OF MARCO POLO 1328 DELHI EMPEROR IMPRISONED PRATAPARUDRA - END OF KAKATIYAS, 1350 YERRAPRAGADA COMPLETED MAHA BHARATAM. 1324-1440 REDDY KINGS. VEMANA LIVED DURING THIS PERIOD. 1469-1474 BAHAMANI KINGDOM, 1490 POTANA WROTE BHAGAVATAM, SRINATHA'S POETRY 1509 SRI KRISHNA DEVA RAYA KINGDOM :- TELUGU FLOURISHED 1591 HYDERABAD - PRESENT CAPITAL OF ANDHRA PRADESH WAS BUILT. 1650-1673 KSHETRAYYA, 1674 RAMADASU BUILT BHADRACHALAM TEMPLE 1687 - GOLCONDA WAS WON BY MOGHULS, 1756 THYAGARAJA'S BIRTH, 1757 - BOBBILI WAR. 1768 NIZAM CONCEDED COASTAL DISTRICTS TO EAST INDIA COMPANY 1800 NIZAM GAVE RAYALASEEMA DISTRICTS TO EAST INDIA COMPANY. 1806 EIC RULE.

1490 బమ్మెర పోతన భాగవతాన్ని వ్రాశాడు. ఈ కాలంలోనే శ్రీనాథకవి శృంగార కవిత నొలికించాడు.

1509 శ్రీకృష్ణ దేవరాయలు విజయనగర సామ్రాజ్య సింహాసనం ఎక్కాడు. తెలుగు సాహితీ సంస్కృతులకు, ప్రబంధ కవితకు, ఈయన పాలన ఒక స్వర్ణయుగం అనే చెప్పాలి.

1530 శ్రీ కృష్ణదేవరాయుల మరణం.

1591 ఇప్పటి ఆంధ్ర ప్రదేశ్ రాజధాని—హైదరాబాదు నగరం కట్టబడటం.

1650–1673 క్షేత్రయ్య ఈ కాలం వాడే.

1674 భద్రాచలంలో శ్రీ రామాలయం, రామదాసుచే కట్టబడింది.

1687 మొగలు సేనలకు గోల్కొండ పతనం.

1756 తంజావూరు జిల్లా తిరువారూరులో నాదబ్రహ్మ కాకర్ల త్యాగరాజు జన్మించిన పుణ్యకాలం. ఆయన 1847 లో మరణించారు.

1757 విజయనగరం రాజు, బొబ్బిలి రాజుల మధ్య యుద్ధం.

1768 నైజాం కోస్తా జిల్లాలను East India Company కు ధారాదత్తం చేశాడు.

1794 విజయనగరం రాజు "పద్మనాభం" అనే చోట కంపెనీ సేనలతో యుద్ధం చేసి పోరాటంలో మరణించాడు.

1800 నైజాం నవాబు రాయలసీమ జిల్లాలను East India Company కు ఇచ్చేశాడు.

1806 ఆంధ్రలో కంపెనీ పరిపాలన మొదలు.

1852 సర్ ఆర్థర్ కాటన్ చేత గోదావరి నదిమీద ఆనకట్ట కట్టబడింది.

1855 కృష్ణా నదిమీద ఆనకట్ట కట్టబడింది.

1858 కంపెనీ పరిపాలన అంతం అయి, ఆంధ్ర దేశం బ్రిటిషు రాజ్య పరిపాలన క్రిందకు వచ్చింది.

1858–1920

(1) మొట్టమొదటి రైల్వే లైను ఆంధ్ర ప్రాంతంలో (1864)

(2) కందుకూరి వీరేశలింగం పంతులు (1848–1919) —గొప్ప సంఘ సంస్కర్త, ఆధునిక తెలుగు సాహిత్య సృష్టికర్త and father of Andhra Renaissance.

(3) కొండా వెంకటప్పయ్య పంతులు (1866–1948) జాతీయోద్యమానికి ఆంధ్ర నాయకులు. కృష్ణా పత్రికను 1902 లో స్థాపించారు.

(4) కొమర్రాజు వెంకటలక్ష్మణరావు (1877–1923) ఆంధ్రజాతి సంస్కృతి ఒక్కటిగా వూహించిన మొట్టమొదటి వ్యక్తి. ఆంధ్రుల చరిత్ర, సంస్కృతికి సంబంధించిన అనేకమైన పరిశోధనలకు మూలపురుషులు.

(5) తిరుపతి వేంకట కవులు—దివాకర్ల తిరుపతి శాస్త్రి (1871–1919), చెళ్లపిళ్ల వెంకట శాస్త్రి (1870–1950) తెలుగు కవిత్వానికి స్వర్ణయుగం కల్పించారు.

(6) గురజాడ అప్పారావు (1861–1915) గొప్ప కవి, సంఘ సంస్కర్త. కన్యాశుల్కం నాటక రచన 1897.

(7) వావిలాల వాసుదేవ శాస్త్రి—తెలుగులో ప్రప్రథమ సాంఘిక నాటక రచయిత.

(8) ఆంధ్ర పత్రిక పక్ష పత్రికగా బొంబాయి నుండి 1908 లో వెలువడింది. 1914 లో మద్రాసుకు మార్చారు.

1913 ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం బాపట్లలో ఆంధ్ర మహాసభల తీర్మానం.

1918 ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆవిష్కరణ.

1920–1946

(1) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య నాయకత్వాన చీరాలలో సహాయ నిరాకరణోద్యమం (1921)

(2) స్వరాజ్యం కోసం జాతీయోద్యమంలో ఒక్కుమ్మడి ముందంజ వేసిన ఆంధ్ర నాయకులు: కొండా వేంకటప్పయ్య, కాశీనాథుని నాగేశ్వరరావు, ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం (1872–1957), డాక్టర్ పట్టాభి సీతారామయ్య (1880–1959), మహర్షి బులుసు సాంబమూర్తి, గొల్లపూడి సీతారామ శాస్త్రి (స్వామి సీతారాం), అయ్యదేవర కాళేశ్వరరావు, ఎన్. జి. రంగా, తెన్నేటి విశ్వనాథం, కళా వేంకటరావు.

(3) రంప పితూరి; అల్లూరి సీతారామరాజు (1897–?)

(4) ఆంధ్ర విశ్వవిద్యాలయం, ఆవిష్కరణ (1926)

(5) ఉప్పు సత్యాగ్రహం (1930) లో ఆంధ్ర ప్రజలు పూర్తిగా పాల్గొన్నారు.

(6) Quit India Campaign (1942)

1947–56

(1) భారత దేశ స్వాతంత్ర్య దినం (15 ఆగష్టు 1947)

(2) పొట్టి శ్రీరాములు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం 52 రోజులు నిరసనవ్రతం చేసి కీర్తిశేషు లయ్యారు.

(3) ఆంధ్ర రాష్ట్రావతరణ (అక్టోబర్ 1, 1953)—ఆంధ్రకేసరి టంగుటూరు ప్రకాశం, ప్రథమ ముఖ్యమంత్రి. కర్నూలు రాష్ట్ర రాజధాని.

(4) శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం స్థాపన (1954)

1956–1975

(1) ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అవతరణ (1వ నవంబర్ 1956) దీనికి రాజధాని హైదరాబాదు. ముఖ్యమంత్రి బెజవాడ గోపాలరెడ్డి.

(2) డా. సర్వేపల్లి రాధాకృష్ణ, డా. జకీర్ హుస్సేన్, వరాహగిరి వెంకటగిరి వరుసగా అయిన భారత దేశాధ్యక్షులంతా ఆంధ్ర ప్రదేశ్‌కు సంబంధించినవారే.

(3) ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రులు—ఎన్. సంజీవరెడ్డి.

(4) ప్రత్యేక తెలంగాణోద్యమం—1969 డి. సంజీవయ్య, కె. బ్రహ్మానందరెడ్డి.

(5) ప్రత్యేక ఆంధ్రోద్యమం—1972 పి. వి. నరసింహారావు, జె. వెంగళరావు.

(6) మొట్టమొదటి Rail-Cum Road Bridge ఆంధ్ర ప్రదేశ్‌లో గోదావరి నదిమీద—ఆసియాలో కల్లా పొడవైనది. ఆవిష్కరణ (1974).

(7) ప్రపంచ తెలుగు మహాసభలు హైదరాబాదులో జరిగాయి (ఏప్రిల్ 1975)

(8) ప్రప్రథమ ఉత్తర అమెరికా తెలుగు మహాసభలు న్యూయార్క్ (మే 1977).

1852 SIR ARTHUR COTTON BUILT GODAVARI DAM 1855 KRISHNA DAM; 1858 BRITISH RULE, 1858-1920 1864 FIRST RAILWAY LINE, KANDUKURI VEERESHA LINGAM, SOCIAL REFORMER (1848-1919), KONDA VENKATAPPAYYA - KRISHNA PATRIKA JOURNAL, GURAJADA APPARAO - SOCIAL REFORMER, POET OF KANYASULKAM. 1913 DECISION TO FIGHT FOR SEPARATE ANDHRA STATE. 1918 START OF OSMANIA UNIVERSITY. 1920-1946 FREEDOM FIGHT. 1947-56 INDIAN INDEPENDENCE, 1926 ANDHRA UNIVERSITY START, DEATH OF POTTI SRIRAMULU AFTER FASTING FOR 52 DAYS FOR SEPARATE ANDHRA STATE, VENKATESWARA UNIVERSITY (1954) ANDHRA STATE FORMATION (OCT 1, 1953), PRAKASAM. T. FIRST CHIEF MINISTER. KURNOOL AS CAPITAL, 1956-1975 STATE OF ANDHRA PRADESH, NOV 1, '56 FIRST CHIEF MINISTER BEZAWADA GOPALA REDDY, HYDERABAD AS CAPITAL. 1975 FIRST WORLD TELUGU CONFERENCE. 1977 1st NORTH AMERICAN TELUGU CONFERENCE.

WE WOULD WELCOME HISTORICAL ARTICLES OF INTEREST FROM THE READERS. PLEASE PARTICIPATE.

BIBLIOGRAPHY:
1. "Telugu Varu" souvenir, World Telugu conference
2. "Andhra Pradesh" Ugadi Special issue, April 1975
3. "Samagra Andhra Sahityam" by Arudra
4. "Pracheena Kavya Manjari" by G. J. SOMAYAJULU
5. "Andhra Associal Manual" Calcutta, 1969
6. "Andhra History, Milestone" by C.S. PRAKASARAO

(ABRIDGED AND REPRINTED WITH THANKS FROM THE FIRST TELUGU CONFERENACE OF NORTH AMERICA SOUVENIR MAY 1977)

(Our thanks to the author Mr. Vavilala Krishna Sastry, Houston, TX)

# చవితి పండుగ ప్రభావము — కథ —

రచన: శ్రీమతి అలివేలు మంగ శాస్త్రి
East Brunswick, NJ.

ఆ రోజు వినాయక చవితి. మాలతి ప్రొద్దున్నే లేచి దినచర్య ప్రారంభించేందుకని, వంట యింట్లోకి వళ్ళు విరుచుకుంటూ ప్రవేశించింది. ఎదురుగుండా వాష్ బేసిన్ లోనూ, ప్రక్కన కుప్పగా పడివున్న కప్పులు పళ్ళేలు, మసి బారిన గిన్నెలు పడిగాపులు గాస్తూ తన రాక కోసం ఎదురు చూస్తున్నట్లుగా జాలిగా కనిపించాయి. అప్పటివరకూ స్టీరియో కాసెట్ లోంచి వినిపిస్తున్న భక్తిరంజని మధురగీతాలను వింటున్న మాలతి మందహాసం మటుమాయమై బ్లడ్‌ప్రెషరు ఒక్కమాటుగా పైకి పెరిగి నెత్తి తలగిర్రున తిరిగింది. తెల్లవారి లేచింది మొదలు ఇంట్లో అన్నిటినీ చూచి తను జాలి పడవలసిందే గాని, తన్ను చూసి జాలిపడేవాళ్ళు ఎవరూ లేరని అనుకుంటూ మాలతి మొహం ముడుచుకుని గిన్నెల దగ్గరకు వెళ్ళి, టపటప చెంపలు వాయించుతున్నట్లు రాత్రినుండి పడివున్న పళ్ళేలను, గిన్నెలను వాష్ బేసిన్ నుండి బయటకు తీసి విసురుగా అటూ యిటూ పడేస్తూంటే "ఏమిటే! ఇంత ప్రొద్దున్నే చప్పుడుగా వుంది" అనుకుంటూ మాలతి భర్త కేశవరావు గారు ఆఫీసుకు టైమయిపోతుందన్న హడావుడిలో వచ్చి "చూడు, మాలతీ, ఇప్పుడు ఆ గిన్నెలకంత తొందరేమొచ్చిందిగానీ, ముందర నాకు పెట్టేదేదో పెట్టి పంపించు. లేకపోతే ఇక రెండు నిముషాల్లో ఆ వాన్‌పూల్ వాడు యమధర్మరాజల్లె ఎదురై కూర్చుంటాడు," అని అంటున్న భర్త చేతిలో తోమవలసిన మడి పళ్ళెలిచ్చి, చెంప తిరిగేటట్లు కొట్టేయాలన్నంత కోపం వచ్చింది మాలతికి. కానీ, రావుగారు అదేమీ గమనించకుండా మామూలు ధోరణిలో టేబుల్ ముందు కూర్చుంటూ, "అయినా, ప్రొద్దున్నే యీ పని పెట్టుకున్నావేంటి?" అన్నారు. "ఆఁ, ఇవ్వాళ పండుగ కదూ! సరదాగా కాస్త గిన్నెలు తోముకుందామనిపించి తోముతున్నాను." అంది. ఆ మాటల గూఢార్థము తెలుసుకున్న కేశవరావ్, ఆఫీసుకు తొందరగా వెళ్ళాలన్న ఆదుర్దా అణచుకుని, "అది కాదు మాలతీ, ఆ డిష్ వాషరేమైంది?" అన్నారు. "దానికి ఫ్వాయి వచ్చింది. మన వేపు పనిమనుషులకు మల్లేనే అదికూడా పదిరోజులకోమాటు పడకవేస్తుంది, మీరు ముచ్చటగా కొనిచ్చిన డిష్ వాషరు" అంటూ విసురుగా ఫలహారం పళ్ళెం తెచ్చి భర్త ముందర పెట్టింది మాలతి. రావు గారు ప్లేటును ముందుకు లాక్కుంటూ, "నీకూ దాన్ని వుపయోగించుకోవటం చేతకాదు మాలతీ" అని భార్యని బుజ్జగించే ధోరణిలో అంటూ వేడి వేడి ఇడ్లీల్ని వుండుకుని తింటూ అన్నారు. మాలతి కాఫీ వడపోస్తూ, "అవును మరి, నేను వుంటేనే ఈ దేశానికి ఎంత వుపయోగమో - ఆ డిష్‌వాషరు అంతే వుపయోగం" అంది. కాఫీ గ్లాసు అందుకుంటూ, "దేశానికి నీవెంత వుపయోగమో తెలియదుకానీ, నా మటుకు నీవు నూటికి నూరుపాళ్ళూ వుపయోగమేసుమా" అని భార్యవంక చిలిపిగా చూస్తూ, "రోజూ రకరకాల వంటలు చేసి - అమృతంలాంటి భోజనాన్ని అమర్చిపెట్టి, నాకు రాజభోగాన్నిచ్చే నిన్ను, నా మాలతిని, ఆ స్టీల్ ఒక యినుపముక్కలో నా పోల్చేది? నో. నో. ఎవరైనా అలా అన్నారంటే" అంటూ గుప్పెళ్ళు బిగిస్తున్న రావు గారిని, "ఆహా! ఏంచేస్తారేమిటి! కొంపదీసి ఇంకో పనికిరాని వస్తువు నేదైనా తెచ్చి కొంపలో పడెయ్యరుకద. లేకపోతే ఎక్కడా దొరకనట్లు, వెళ్ళి వెళ్ళి, యీ పళ్ళు కడ్డా వుండిపోతున్న డిష్‌వాషర్ ఒకటిని, ఏ గెరేజ్ సేల్లోనో తెచ్చి నా మొఖాన పడేశారు. సాయంత్రం పెందరాడే వచ్చి, దానికసలు నవనాళ్ళూ పని చేస్తున్నాయో లేదో చూడండి." అంది మాలతి, భర్తకు వక్కపొడి అందిస్తూ అంది. "సరేలే, అలాగే చేస్తానుడవే" అంటూ రావుగారు వ్యాన్ కోసం వీధిలోకి పరుగెత్తారు. మిగిలి మిగిలిన గిన్నెలు కడుగుతున్న మాలతికి, వాళ్ళ నాన్నగారు అన్నమాటలు గుర్తుకు వచ్చాయి. "పిల్లలు, చెప్పినట్లుగా విని చదువుకోకపోతే గిన్నెలు తోముకుని బ్రతుకవలసి వస్తుంది అని." "కానీ, ఏం లాభం! ఇప్పుడు ఎన్ని డిగ్రీలు పుచ్చుకున్న వాళ్ళకైనా యిది తప్పడం లేదు. "ఏదో పెద్దవాళ్ళు అలా అనే వాళ్ళే గానీ, ఎవరి పనులు వాళ్ళు చేసుకోవడంలో తప్పేముంది? మనం ఒకప్పుడు, నీకు వంట చేయడం రానప్పుడు హోటలుకు వెళ్ళి తినేవాళ్ళం. ఇప్పుడు నీకు వంట చేయటం చేతైనప్పటికీ ఎప్పుడైనా హోటలుకు వెళ్ళి తినివస్తూంటాం. అంత మాత్రం చేత, వంట చేతైనవాళ్ళు హోటలుకు వెళ్ళి తినకూడదని కాదుగా. అలాగే ఎంత చదువుకున్నప్పటికీ ఎవరి పనులు వాళ్ళు చేసుకోవడంలో తక్కువతనం ఏమీ కాదు." అనే భర్త మాటలు గుర్తుకు వచ్చి, తనలో తనే నవ్వుకుంది మాలతి. ఇంతలోనే వెనుక వున్న కౌంటరు మీద నుండి చిన్న చప్పుడు రావడం మొదలయింది. వెనక్కి చూసిన మాలతికి కౌంటరు మీద తెరిచి వుంచిన సీరియల్ చీరియోస్ ప్యాకెట్టు అల్లల్లాడుతూ కనిపించింది. అది చూసేటప్పటికి మాలతికి తెలియకుండానే గుండె ఝల్లుమంది. కొద్దిగా తమాయించుకుని ఆ పెట్టె ఎందుకలా కదలాడుతోందా అని ఆలోచించింది. గాలివల్లకాబోలు అనుకుంటే కిటికీ తలుపులన్నీ వేసివున్నాయి. ఎప్పుడో తను చూసిన సంఘటనలు ఒకటి వెంట ఒకటి జ్ఞాపకం రావడం మొదలెట్టింది. కోయవాళ్ళు కొంతమంది యిళ్ళకు వచ్చి మాయ మంత్రాలతో గమ్మత్తు కార్యాలను నడిపించడం, వారి చేతిలో వస్తువులను, ఇంకొకరి చేతులలోకి ఎగిరి వెళ్ళేటట్లు చేయడం, లాంటివి. మాలతికి అనుమానం పెనుభూతమై భయం ఎక్కువైంది. ఎందుకైనా మంచిదని తలుపులన్నీ వేసున్నాయో లేదో చూసి, ఏదైనా మాయలవాడొచ్చి మంత్రించి పోయాడేమో నన్న అనుమానంతో ఆ ప్యాకెట్టును చూడసాగింది. ఆ పెట్టె అప్పటినుండి అలాగే కదులుతూ కొద్దికొద్దిగా జరగడము కూడా మొదలెట్టింది. అది చూసేటప్పటికి మాలతికి గుండెల్లో రైఫిలు మిషన్లు కొడుతున్నట్టనిపించింది. ఇంట్లోనూ, ఇరుగూ పొరుగూ ఎవరి పనుల మీద వాళ్ళెళ్ళిపోయారు. మాలతికి మతిపోయి, ఏం చేయాలో తోచక పోలీసులకు ఫోను చేద్దామా అనిపించింది. కానీ పోలీసులంటే అమిత భయం. తడబడుతున్న చేతులతో భర్తకు ఫోన్ చేసింది. బ్రతుకు జీవుడా అనుకుని తడారిపోతున్న గొంతుకతో ఆయనకన్నీ చెప్పింది. "మాలతీ, భయపడకే. ఆ పెట్టెలో ఏదో ఎగిరే పురుగు పడివుంటుంది. అందుకనే కౌంటరు మీద మూతలు సరిగ్గా పెట్టమని మొత్తుకుంటూంటాను" అంటూ తన జాగ్రత్తను తనే మెచ్చుకుంటూన్న భర్త మాటలకడ్డు తగులుతూ, మాలతి కోపంగా, "మీకేమైనా మతి పోయిందా! అసలే భయంతో నేను మొత్తుకుంటూంటే, మీరు పంచాంగము చెప్తున్నారేమిటి? ఆ పెట్టె మంత్రించినట్లు ఒక ప్రక్కనుండి ఇంకో ప్రక్కకు జరుగుతుందని మొత్తుకుంటూంటే అర్థం చేసుకోకుండా, పైగా పురుగు దూరిందేమో! చీమ దూరిందేమో చూడు అంటారేమిటండీ! ఖర్మ! పురుగందులో దూరి రోలర్ స్కేట్ వేసుకుని షికార్లు చేస్తోందనుకుంటున్నారా? వచ్చి చూడండి!" అంటూ కేకలేసింది. "నాకు యిప్పుడు చాలా ముఖ్యమైన మీటింగుంది మాలతీ! వెంటనే రావడానికి కుదరదు. అయినా భయం లేదని చెప్పాగా! ఇలాంటివేవీ జరుగలేదు మనకి. గోంగూర పచ్చడిలో వెంట్రుకలు చుట్టలు రావడం, సేమి

మూడే గిన్నెల్లో రోజెస్ యాదడము మనకలవాటేగా. అందుకని నీకేం భయం లేదు. నీ ప్రాణానికి నా ప్రాణం అడ్డువేస్తానులే. నేనేం చేస్తావంటే ఒక కర్రలాంటిది తీసుకుని ఆ పెట్టెను క్రిందకు పడేయి. అదే బయటకు వస్తుంది." అన్న భర్త ఉచిత సలహాలకు మాలతి ఉక్రోషంతో "చాలా థ్యాంక్స్. మీ ఉన్నతమైన ఉపాయానికి, పాపం రమ్మంటే రావడం చేత కాని మీరు నా ప్రాణాలకు పెద్ద గొప్పగా అడ్డుపడతారని ఎలా అనుకోగలను? కనుక మీరు అక్కడే కాలుజారి పడండి. నా ప్రాణాలు నా దగ్గరే వుంటాయి. మీకు పెళ్ళాం కన్నా ఆఫీసు మీటింగులు ముఖ్యం కదా." అని మాలతి నిష్ఠూరంగా ఫోనులో భర్తకు చెబుతూ వుంటే, కౌంటరు మీది పెట్టె ప్రక్కకు పడి, లోపలినుండి ఓ చిన్న సైజు ఎలుక, చెలికి గాజులు తొడుక్కున్నట్టుగా, నాలుగు చెరి ఖ్యాప్ రింగులను తోకకు తగిలించుకుని, మాలతి వైపుకు పెద్ద లాంగ్ జంప్ చేసి శరవేగంగా ప్రక్క గదిలోకి పారిపోయింది. ఇది చూసిన మాలతి కెవ్వున కేక పెట్టి చేతిలో వున్న ఫోను రిసీవరు ప్రక్కకు పారవేసి, పరుగులంకించుకుంది ఎలుకను చేజ్ చేస్తూ. ఫోను తెగిన తీగెలాగ గోడకు వేళ్ళాడుతోంది. అవతలనుండి కేశవరావుగారు ఫోనులో "మాలతీ, ఏమైందని" అరుస్తున్నారు. ఇక్కడ మాలతి కాలుతగిలి, గోడకు ఆనించి పెట్టివున్న ఇనుప కుర్చీల దొంతర, గూడ్సుపెట్టెల షంటింగ్‌కు మల్లే ఒకటి వెనకాల ఒకటి కుప్పగా కూలిపడ్డాయి. ఆ చప్పుడు, చెవిదగ్గర ఫోను పెట్టుకుని కూర్చున్న కేశవరావుకు కొండ విరిగి మీద పడినంతగా వినిపించింది. ఇంకేముంది, నిజంగానే మాలతి ఊహించినట్టుగా ఎవరో ఇంట్లోకి జొరబడి, తనను హింసపెడుతున్నాడేమో" నన్న అనుమానం వచ్చిన రావుకి వళ్ళంతా చెమటలు పట్టి, ఒక్కంగలో కార్పూల్ స్టీవ్ దగ్గరకు వెళ్ళి, మాటలు తడబడుతూండగా, తన్ను త్వరగా ఇంటికి చేర్చమని, తను కారు నడిపే పరిస్థితిలో లేనని ప్రాధేయపడ్డారు. అసలు సంగతేమిటో తెలియని స్టీవ్, చెమటలు కారిపోతున్న రావుగారిని చూసి హార్ట్ ఎటాక్ వచ్చివుంటుందని గ్రహించి, దగ్గరలో వున్న డాక్టరు దగ్గరకు తీసుకెళ్ళాడు. రావుగారికి ఒక భయానికి తోడు ఇంకో భయంపట్టుకుంది. ఇంకక్షణం ఆలస్యం చేస్తే వాళ్ళు ఆస్పత్రికి మోసుకెళ్ళే ప్రయత్నము చేస్తారని తెలియగానే, తనకేమీ జబ్బు లేదని, నార్మల్‌గా వున్నానని తెలుపుతూ ఇంట్లో ఏదో సీరియస్ వుంది గాబట్టి తనక్కడికి అర్జంటుగా వెళ్ళాలని చెప్పారు. అసలే కేసులురాని ఆ డాక్టరుగారు, వచ్చిన పేషంటును వదులుకోలేక, మీ హార్ట్ చాలా వీక్‌గా వుంది, ఇంజక్షను యిస్తాను అని చెప్తూ, దబ్బనంలాంటి సూదిలో ఒక్క పోటు పొడిచాడు. రావు గారు ఏమీ చెప్పలేని మూగ బాధలో, మూలుగుతూ, స్టీవ్ వెనకాల సీట్లో కారెక్కి కూర్చున్నారు.

ఇంటికి వెళ్ళాక మాలతిని ఏ స్థితిలో చూడవలసి వస్తుందోనని, ప్రాణాలన్నీ బిగబట్టుకుని, ఆంజనేయ దండకము నెమరు వేస్తూ ఇంట్లోకి పరుగెత్తారు. అప్పుడే మాలతి అపరిమితమైన ఆనందంతో ముద్దుల కొడుకు చిట్టిబాబుతో గుమ్మందగ్గర ఎదురొచ్చింది. [illegible] చూసి రావుగారు మొద్దుబారిపోయి, కళ్ళప్పగించి ప్రతిమలా నిలబడ్డారు. "ఏమిటండీ అలా నిలుచుండి పోయారు" అన్న మాలతి మాటలకు తేప్పరిల్లి "మాలతీ, నీకేమీ అవలేదా?" అనడిగారు. "నాకేమవడమేమిటి, యింకో శుభవార్త చెప్దామని నేననుకుంటూంటే. మన చిట్టిబాబుకు మెడికల్ స్కూల్లో సీటొచ్చింది" అని అన్నదే సంతోషమైన వార్త చెబుతే ఎంతెత్తు ఎగురుతారో అను

కుంటున్న మాలతి ఎత్తుకాదుకదా, రావుగారు ఒక్క అంగుళం కూడా ముందుకు కదలలేదు. మాలతికి కంగారెక్కువై "ఏమిటండీ! ఏమైంది మీకు! వంట్లో సమంగా వుందా? జ్వరమేమైనా తగిలిందా?" అని గుక్క తిప్పుకోకుండా అడుగుతూ నుదుటి మీద చేయి వేసింది. రావుగారు అప్పటికి కోలుకుని మెడకు ఉరిత్రాడల్లే వేలాడుతున్న 'టై'ని విప్పుకుంటూ, భార్యవేపుకు అయోమయంగా చూస్తూ "ప్రొద్దుట నుండి నువ్వు చేసిన అడ్వెంచర్ గురించి చెప్పవేం ముందు!" అనడిగారు. భర్త మాటలు విని, "ఏమనిషో, ఎక్కడో అరణ్యాలలో వుండి తపస్సు చేసుకుంటూ వుండవలసిన ఆయనను దేముడు పొరపాటున పదిమందిలోకి తెచ్చి యీ ప్రపంచములో పడేశాడు" అని మనసులో అనుకుంటూ, "కన్నతండ్రి అయి వుండి, సంతోషమయిన వార్త చెబితే సంతోషించకపోగా ఎడ్వెంచరు, బడ్వెంజరు అంటూ మాట్లాడుతారేమండీ! ఇంకొకరైతేనా, చెప్పిందే తడవుగా, పది కొట్లకు పరుగెత్తి, చెప్పులు అరిగేటట్టు తిరిగి ఖరీదైన బహుమతులను తెచ్చి పడేసేవారు." అని మూతి, ముక్కు మూడు వంకర్లు తిప్పింది మాలతి. "అయితే ఇంకేం గందరగోళం జరుగలేదా? మనింట్లో??" అనడిగారు రావుగారు తాపీగా. "గోళాలు, గోలలు లేవు గానీ. ఇవ్వాళ ఏమైందో తెలుసా!! మనం ఎంత దృష్టవంతులమో!!! చవితి పండుగ పూట ఏనుగును చూసినా, ఎలుకను చూసినా [illegible] పుణ్యమూ, పురుషార్థమూ [illegible]. అలాంటి మహత్తరమైన పుణ్యం మనకు దక్కింది. విఘ్నేశ్వరుని వాహనమైన ఎలుకను కళ్ళారా చూశాను" అని కళ్ళుమూసుకుని చెంపలేసుకుంది మాలతి. అప్పటికంతా అర్థం అయిన రావుగారు "సంతోషించాను గానీ, ఆ చీరియోస్ బాక్స్ గార్బేజిలో వేసెయ్. ఎలుక ప్రసాదమని పది మందికీ పంచి పెట్టకుండా." అంటూ ఉద్ధారణ్ణి చేసిందో లేదో నని చూడటానికి వంటింట్లోకి నడిచారు. రావుగారు. ~~~~~~~~


# Sari Emporium

**A UNIQUE SARI AND FABRIC STORE**

SERVING CENTRAL NEW JERESEY

**KIND OF A STORE**
**YOU HAVE BEEN WAITING FOR**
**WHERE QUALITY COSTS LESS**

**§§§§§ GRAND DIWALI SALE §§§§§**
**is going on/save**
**upto 40%**

16 Marconi Avenue
1341 Corner Oak Tree Road
Iselin, NJ 08830
(201) 283-4768
¶ Exit 131 off Garden State Parkway
- Take left at the exit. Then
Sharp left - Right at next light.

## దీపావళి వంటలు ... శ్రీమతి రాణి రెంబ, Flushing, NY

1. వేరుశనగపప్పు బర్ఫీ:

కావలసిన సరుకులు: 1 కప్పు వేరుశనగపప్పు
2 కప్పులు Evaporated Milk, 2 కప్పుల చక్కెర, 1/4 కప్పు నెయ్యి

విధానం: వేరుశనగపప్పును ఎర్రగా వేయించి పొట్టు తీసి, పాలల్లో ఒక గంటసేపు నాన్చాలి. నానిన పప్పును పాలతో కలిపి రుబ్బాలి. తరువాత చక్కెర వేసి, సన్నటి సెగ మీద ఉడకనివ్వాలి. నెయ్యి అప్పుడప్పుడూ పోస్తుండాలి (మంచి దళసరి గిన్నెను వాడండి) ముద్ద బాగా ఉడికి గట్టిపడిన తరువాత పళ్ళెమునకు నేయి రాసి, నాలుగు ప్రక్కలా సర్ది ముక్కలుగా కోసుకోవచ్చును. వారం రోజులు నిలువ వుంటుంది. ఇదే కొలతలతో బాదం పప్పుతో కూడా చేసుకోవచ్చును. అయితే బాదంపప్పును వేయించనవసరంలేదు. నానితే చాలు.

2. వేరుశనగపప్పు మైసూరుపాక్: సరుకులు: ఓ కప్పు వేరుశనగపప్పు, 2½ కప్పుల చక్కెర, 2½ కప్పుల నెయ్యి.

విధానం: వేరుశనగపప్పును వేయించి, పొట్టు తీసి మెత్తగా పొడి చేసుకోవాలి (సన్నటి రవలాగా అవుతుంది). చక్కెర లేతపాకం వచ్చాక ఈ పొడిని వేసి నేయి వేస్తూ కలుపుతూండాలి. మైసూరు పాకులాగా ముద్దపడినాక, నేయి రాసిన పళ్ళెములో సర్ది ముక్కలుగా కోసుకోవాలి (మైసూరు పాకు దగ్గర పడినాక నెయ్యి పైకి వస్తుంది. అయినట్టు గుర్తు)

3. Milk Powder బర్ఫీ: సరుకులు: 1 కప్పు మైదా, 1 కప్పు Milk Powder 3 కప్పుల పంచదార, 5 చెంచాల నెయ్యి: విధానం: మొదట బాణలిలో నేయి వేసి మైదా ఎర్రగా వేయించుకోవాలి. చల్లారిన మైదాను ప్లేటులో వేసి Milk powder లో బాగా కలపాలి. పంచదారలో 1/4 కప్పు నీళ్ళు పోసి పొయ్యిమీద వుంచి, లేత పాకం రాగానే, మైదా, Milk powder మిశ్రమాన్ని వేసి సన్నటి సెగమీద కలుపుతూ వుండాలి దగ్గర పడనాకే నేయి రాసిన పళ్ళెంలో వేసి ముక్కలుగా కోసుకోవాలి.

---

ఒక టీచరు ఉద్యోగానికి రాజీనామా ఇస్తూ ఇలా రాసింది--

"నేటి పాఠశాలల్లో టీచర్లు హెడ్ మాస్టర్లంటే భయపడుతున్నారు. హెడ్ మాస్టర్లు స్కూలు కరస్పాండెంటు, సెక్రటరీలంటే భయపడుతున్నారు. సెక్రటరీలు, కరస్పాండెంట్లు పిల్లల తల్లిదండ్రులను చూసి భయపడుతున్నారు. తల్లిదండ్రులు పిల్లలంటే భయపడుతున్నారు. పిల్లలకే ఎవరంటేనూ భయంలేదు.

---




# Krishna M. Vempaty

ATTORNEY AND COUNSELLOR AT LAW

*All legal services including*
*Discrimination, Real Estate, Wills, Estates*
*Accidents, Family Law & Immigration*

BACHELOR OF LAWS (OSMANIA)
MASTER OF LAWS (OSMANIA)
MASTER OF COMPARATIVE LAWS
(PENNSYLVANIA—IVY LEAGUE)
FORMERLY OF THE DELHI LAW FACULTY

1123 BROADWAY

ROOM 302

NEW YORK, NY 10010

(212) 242-3333



*SHAMIANA*

**SHAMIANA SWEET CENTER**
*DIV. OF MAYA OVERSEAS FOOD INC.*

**72-27 37TH AVE.**
**JACKSON HTS. N.Y. 11372.**

**SWEETS, SNACKS & SAVOURIES OF INDIA AND PAKISTAN**

**CONTACT MRS. MODI FOR SPECIAL PRICES ON BULK PACKINGS OF SWEETS, SAMOSAS(ALL TYPES), AND OTHER SAVOURIES FOR *TFAS* READERS.**

(718) 458-8512

*MAIL ORDERS PROMPTLY EXECUTED.*

SOME ITEMS IN 1986 TAX REFORM ACT (TRA)

DAMA VENKAIAH *

1. Business Car Write Offs - Before the TRA, taxpayers could write off the cost of business cars over three years-25% of the cost the first year, 38% the second year, and 37% the third year. But the TRA changes this for cars placed in service after 1986.

-NEW LAW- Cars are now five-year writeoff property. Actually, it takes six years to write off the cost of a car.

Reason: Under the TRA, your depreciation deductions start on July 1 of the year you place the car in service. So the five-year writeoff period runs over into a sixth calendar year.

-TAX SURPRISE- Despite the longer depreciation periods, there will only be a small cut in your annual writeoffs-at least in the early years.

Reason: The TRA accelerates the rate at which you write off your cost. For example, under the old rules, you could deduct 63% of your cost in the first two years, under the TRA, its 52%.

-ACTION- If you are planning to buy a business car in the next several months, try to place it in service before 1987. Then seek to maximize your percentage of business use of 1986.

If you put the car in service in late December, 1986, and use it only for business, you are entitled to a 1986 depreciation deduction of 25% of the car's cost (subject to a $3,200 deduction ceiling). You keep the big writeoff even if your business use percentage drops below 100% in subsequent years (as long as it does not drop it 50% or less). And you lock in the present three-year depreciation schedule for computing your 1987 and 1987 deductions.

2. Untouched Tax Breaks - Under the TRA, employers can continue to provide their employees tax-free fringe benefits, such as:

. Up to $50,000 of group-term life insurance;
. $5,000 of death benefits;
. Dependent care assistance (but subject to an annual $5,000 ceiling starting in 1987)
. Health insurance.

Most fringe benefits that are tax-free must be provided to employees on a nondiscriminatroy basis. That means the employer must provide the benefits to rank-and-file workers as well as to key employees.

-NEW LAW CHANGE- Starting in 1987, health plans funded through an insurance carrier are covered by nondiscrimination rules, the same rules that apply to self-insured health plans. So employers can no longer provide tax-free health plan benefits on a key employee-only basis.

The TRA also provide a uniform definition of key employees that applies to several types of fringes, In general, it tightens the nondiscrimination rules by reducing the income needed for a worker to be deemed a key employee.

3. Deduction For Self Employed - A health plan offers top tax benefits for company employees. But what if you are self-employed and run your business as a sole proprietorship. Can you benefit from a health plan?

Under prior law, a health plan was only for employees. Any health insurance premiums you paid on your own behalf (or reimbursements you received under a self-insured plan) were not deductible on your return.

-NEW TAX BREAK- Starting in 1987, a self-employed individual is allowed to deduct 25% of what he pays for himself under an insured or self-insured health plan. The plan can also cover his dependents if it covers his employees' dependents. The remaining 75% of the payments are deductible medical expenses.

The new deduction, however, is not available to a self-employed who is eligible to participate in a health plan furnished by his or his spouse's employer.

*Tax, Insurance & Pension Consultant

తెలుగుకళా సమితి (న్యూజెర్సీ) వారి 1986 మినీ కథల పోటీలో రు.250/-లు బహుమతి పొందిన కథ



# శాంతి వేసిన సూటి ప్రశ్న

## వవేరావ్

మావూర్లోనే మా చిన్నాన్న కూతురు లత పెండ్లికి వచ్చిన బంధు మిత్రులంతా ఒక్కొక్కరే వెళ్ళిపోవటంతో మాకంతా కొంత తీరిక చిక్కింది. ఎక్కడో భోపాల్‌లో వున్న తమ్ముడు రమేష్ ఈ పెండ్లికి కుటుంబంతో రావటంతో మా ఇల్లు పిల్లలతో సందడిగా తయారయింది. దసరా సెలవులు కూడ కలిసి రావడంతో పిల్లల అల్లరికి హద్దు లేకుండా వుంది. మా నాని కి క్షణం కూడా తీరిక లేదు. మా రమేష్ పిల్లలు అయిదేళ్ళ శాంతి, పదేళ్ళ విజయ్‌లు ఊహ తెల్సిన తర్వాత మా పల్లెకు రావటం ఇదే మొదటిసారి కావటం వల్ల వాళ్ళకు ఇక్కడి పద్ధతులన్నీ విచిత్రంగా వున్నాయి. మా నానిగాడు వాళ్ళకు పెద్ద హీరో అయిపోయాడు. చిన్న పిల్లలు కేరింతలు కొడుతూ ఈత కొడ్తుంటే విజయ్‌కి చెప్పలేనంత ఆశ్చర్యం.

దసరా పండుగలు రానే వచ్చాయ్. "దసరా పండుగలు మునుపటి లాగా ఎవ్వరూ జరుపుకోవటం లేదురా అబ్బాయ్!" మా బామ్మ తన గత స్మృతులు నెమరు వేసుకోసాగింది. నిజంగానే నవరాత్రులూ వేడుకలు జరుపుకోవటం దసరా పండుగల ప్రత్యేకత. అలాంటిది ఒక్క విజయదశమి రోజు మాత్రమే పండుగ వాతావరణం కనపడుతోంది. పెరుగుతున్న ధరల్లు, తరుగుతున్న ఆస్తులు, ప్రకృతి చిన్నచూపు గ్రామీణ జీవితంలోని వెలుగును హరించాయి. యాంత్రికంగా పండుగలు జరుపుకోవడం, ముఖ్యంగా మధ్య తరగతి కుటుంబాలు "అమ్మయ్య!" అని ఊపిరి పీల్చుకోవటం సర్వ సాధారణమైంది.

"ఆ రోజుల్లో ఈ పండుగలకు బొమ్మల కొలువు ఎంత బాగా తీర్చేవారో! మీ తాతగారు చైనా పింగాణి బొమ్మలు, ముచ్చటైన రకరకాల మట్టి బొమ్మలు తెచ్చేవారు. ఊరు ఊరంతా బొమ్మల కొలువు చూట్టానికి తరలి వచ్చేది. బామ్మ చెప్పటం ఆపేసరికి మా నానిగాడు "మరి తాతగారు తెచ్చిన బొమ్మలన్నీ ఎక్కడ దాచేసారు మామ్మా!" అని ఆసక్తితో అడిగాడు. వింటున్న పిల్లల కళ్ళల్లో రంగురంగుల బొమ్మల కొలువు కదలాడినట్టే వుంది.

"తాతగారు తెచ్చిన బొమ్మలన్నీ ఆ మూలగదిలో పెద్ద చెక్క పెట్టెలో వున్నాయ్రా!" బామ్మ అనటంతో పిల్లలంతా బిల బిలమంటూ మూలగదిలోకి పరుగు తీశారు. అంత వరకూ గుర్తింపు లేక అచేతనంగా పడి వున్న ఆ పెద్ద చెక్క పెట్టే వాళ్ళకి ఎంతో అపురూపమైంది. అక్కడక్కడా వున్న పగుళ్ళలోంచి లోనికి చూసిన పిల్లలకి అందులో ఏమీ కనపడకపోవటంతో నిరాశే మిగిలింది. "ఏనుగు బొమ్మలున్నయ్యా మామ్మా!" మా రమేష్ కూతురు శాంతి ప్రశ్న. "ఉన్నాయమ్మా. అన్ని రకాల బొమ్మలు ఉన్నాయ్"

బామ్మ ప్రేమతో శాంతిని దగ్గరికి తీసుకొంది. మా ఇంట్లో లేక లేక పుట్టిన ఆడపిల్ల కావటంతో శాంతిని రమేష్‌తోపాటు భోపాల్‌లో వుంచటం మా బామ్మకిష్టం లేదు. ఆమె వద్దనే వుంచుకొని పాప అచ్చటా ముచ్చటా చూసుకోవాలని ఆమె తాపత్రయం. పిల్లలంతా బొమ్మల కొలువు పెట్టాలని పట్టుబట్టటంతో మరలా బొమ్మలన్నీ బయటకు తీయాల్సి వచ్చింది. ఒక్కొక్క బొమ్మను పిల్లలు సంభ్రమంగా చూడసాగారు.

మా బామ్మ పిల్లల్లో పిల్లలాగా చకచకా తిరుగుతూ కొలువు ఏర్పరుస్తూ వుంటే మాకే ఆశ్చర్యంగా వుంది.

---

ANNOUNCEMENT FROM THE TELUGU ASSOCIATION OF NORTH AMERICA (TANA) - TANA PHYSICIANS

On the lines of the successful "Medical Conference" organized by TANA Physi ians in Hyderabad (A.P.) in JULY, 1986, another conference is planned for JANUARY 6,7 and . of 1987, in TIRUPATI, ANDH . PRADESH. Those who are interested in participating are requested to contact DR. RAGHAVENDRA PRASAD (213) 402-3220. Another conference on ru l development schemes is being plan d. Details are forthcoming.




బొమ్మల కొలువు చక్కగా తీరింది. చిన్న బొమ్మరిళ్ళు, ఒక వైపు వీధి బావి, మధ్యలో దేవళం, చిన్న పల్లెనే తయారు చేశారు బొమ్మల కొలువుకి. అచ్చుటచ్చుట పచ్చని చెట్లూ, ఆవుదూడ బొమ్మలూ మాడముచ్చటగా వున్నాయ్.

మా రమేష్ కొడుకు విజయ్ చిన్న చిన్న అట్ట ముక్కలు కత్తిరించి మేడలు, వీధి దీపాలు, పార్కులతో చిన్న పట్టణం సృష్టించాడు. మా పిల్లలకంతా ఈ చిన్ని పట్టణం పెద్ద ఆకర్షణగా తయారయింది. మరీ పట్టణంలో మూలగా వున్న చిన్న ఫ్యాక్టరీ, తగరంతో చేసిన చిమ్నీలతో కన్నుల పండుగ్గా వుంది. మా శాంతికి మాత్రం పట్టణం కొలువు కంటే పల్లెలోని బొమ్మరిళ్ళే బాగా నచ్చాయ్. "నాని అన్నయ్య కట్టిన దేవళం బొమ్మరిళ్ళు, ఆవుదూడల బొమ్మలూ ఎంచక్కా వున్నాయ్" అంటున్న శాంతిని ఉడుక్కుంటూ చూశాడు విజయ్.

"లేదమ్మా! విజయ్ అన్నయ్య ఫ్యాక్టరీ భేషుగ్గా వుంది" అన్న నా మాటలకు విజయ్ కళ్ళలో మెరుపు. గర్వంగా తలాడించి బయటికి వెళ్ళాడు విజయ్.

సాయంత్రం పేరంటానికి పిలుపు వెళ్ళింది. మా ఊరిలో పిల్లలందరికీ ఈ బొమ్మల కొలువు పెద్ద ఆకర్షణ. బిలబిలమంటూ పిల్లలంతా రావటం పోవటం. ఇంతలో ఇంట్లోంచి కేకలు. మా విజయ్ వెక్కి వెక్కి ఏడుపు. లోనికి వెళ్ళిన నాకు శాంతిని పెట్టుకొని బాదేస్తున్న వాళ్ళమ్మ కనపడింది. బొమ్మల కొలువులోని విజయ్ కట్టిన ఫ్యాక్టరీ పడిపోయి వుంది. అట్టముక్కలన్నీ చిందర వందరగా పడివున్నాయ్. శాంతి బుగ్గలు ఎర్రగా కందాయి. శాంతి ఫ్యాక్టరీ పాడుచేసిందని పిల్లల గొడవ.

శాంతిని దగ్గరకు తీసుకొని బుజ్జగించి మెల్లగా అడిగాను. "ఎందుకమ్మా శాంతీ! అన్నయ్య ఫ్యాక్టరీ పాడుచేశావు. తప్పకదూ!"

"నేను కావాలని చేయలేదు పెదనాన్నా!" వెక్కిళ్ళతో చెప్పింది శాంతి. అన్నయ్య కట్టిన ఫ్యాక్టరీ లోంచి గ్యాస్ బయటికి వస్తే పక్కనే వున్న ఆవుదూడ బొమ్మలూ, బొమ్మరిళ్ళలోని మనుషులూ, ఇంకా రాజా రాణీ బొమ్మలూ చచ్చిపోవూ? మా భోపాల్‌లో, ఇలాగే ఎంతో మంది చచ్చిపోయారుగా!" అంటూ అయిదేళ్ళ మా శాంతి చెప్పిన జవాబు విని అవాక్కవటం మా అందరి వంతయ్యింది. శాంతి ఇచ్చిన జవాబు మాకు సూటి ప్రశ్నగా మిగిలింది. ●

---

Answer to Problem of the month of last month (Page no. 31)

Q : Name three words with vowels in correct order.

A : The three words are : abstemious; arsenious; and facetious !

---

PROBLEM OF THE MONTH (Answer in nest month issue)

Q : Which letter begins with the fewest words and which letter is found in the fewest words ?

---

INVESTING IN STOCKS, BONDS & TAX SHELTERS

RAM KOLLURI

CERTIFIED FINANCIAL PLANNER

**CAN HELP YOU TO CONSTRUCT AND MANAGE AN INVESTMENT PORTFOLIO TO SUIT YOUR FINANCIAL OBJECTIVES.**

PLEASE CALL (609) 683-4488

KOLLURI FINANCIAL CONSULTANTS, INC.
234 NASSAU STREET, PRINCETON, NJ 08542.

HEALTH AND YOGA — an ideology

By Mr. Rani Veerabhadra Rao
Flushing, New York

Health is joy; Health is Wealth.

A life with good health is a great blessing indeed. What is the earthly use of wealth and possessions if a man cannot eat well on account of a disease of the stomach, if he cannot walk on account of rheumatism or paralysis, if he cannot see the beautiful scenaries of nature on account of cataract or defective vision? Life without good health is a miserable condition, even if one is Lord of the whole earth. Without health there is no enjoyment. Health is the foundation of your career, in fact of your life. To be completely healthy is to live fully-body, mind and spirit performing their tasks efficiently and working together as a harmonious whole. When you are healthy, you enjoy your food, sleep soundly, work hard and tackle your difficulties with courage.

Disease: You should ahve a clear idea of what disease is and how it is caused. Then, you will be able to prevent disease. Disease can be averted if you understand the biological laws which govern life, the rules of health and hygiene and the importance of cleanliness. A more general knowledge of the laws of health would help considerably to prevent sickness and death and improve the health of the people. Disease is only being 'dis' - 'ease'- not at ease. It is the opposite state of comfort, ease and ability to perform the avocations of life. Disorder or deviation from health is a response to retardation of some vital process; it is the state which follows the rupture of the harmonious performance of the various functions of the bodily organs. It ordinarily involves pain and discomfort. The only rational method of treatment is that which takes into consideration the causes, and directs all its efforts towards the restoration of normal functioning throughout the whole system. For instance, habitually taking too much food, or food of an injurious kind, is sure to hurt the stomach.

Before the age of machinery, a man's life was more natural. The people of the past generation were more healthy and strong. On this 20th century, life ahs become (and is becoming) more artificial. Hence, there is much deterioration in health and strength in spite of innumerable doctors and various medical discoveries. Although, we have to a certain extent adapt to the world, we can keep up fairly good health if we can follow some simple rules of health. The human body is the weakest piece of mechanism on earth, likely to go out of order without a moment's notice. Its parts are made not of steel or brass, but of the flimsiest materials

We are an international bank with a large network of Branches in India and 26 overseas offices in key financial centres in 11 countries including at Manhattan, New York and San Francisco, California, in U.S.A. We offer a range of comprehensive banking facilities including:

*With the best compliments of*

**Bank of India**

(A Government of India Undertaking)

**It is the quality of service that makes the difference.**

- **Checking and Savings Accounts (at New York Branch)**
- **Certificates of Deposit including Euro dollar deposits**
- **Remittance Facilities**
- **Support and assistance for promotion of trade, investment, joint venture industries etc., in India and abroad.**

**NEW YORK BRANCH**
Member: FDIC
277 Park Avenue
New York, N.Y. 10172
Telephone: (212) 753-6100

**SAN FRANCISCO AGENCY**
417 Montgomery Street
Suite #1000
San Francisco, California 94104
Telephone: (415) 926-6326

(continued from Page 28 )

imaginable, which cannot be replaced if deranged or worn out. What a blessing it would be if the dyspeptic could cast off his feeble old stomach and replace it by a strong and sound new one, and if the man of weak nerves could tear off his shattered old stuff and put on a grand new system of ramified, throbbing and vigorous nerves. That unfortunately cannot be done. The human machine however, unlike machines of steel and brass, is provided with a circulatory system by which properly chosen nourishment is imparted to the remotest portion of the body and the damaged and worn out tissues repaired. If the mind is kept cool and calm at all times, you will have wonderful health, strength and vitality. Develop the powers of endurance and resistance. Strengthen your body, mind and nerves. Take plenty of exercise in the open air substantial nutritious food.

Have mental and physical recreation.

Be moderate in food. Lead a spiritual life. All diseases will leave your body by themselves. All microbes will die when your vitality, vigour and strength are at a flood tide. This is the secret of health and happiness. Do not go to doctors very often. Qualify yourself as your own doctor. Understand the laws of nature and the principles of hygiene and health. Expose your body to the rays of the sun for a short period daily. This is heliotherapy or sun-treatment. Sun is the source of energy and power. You will derive energy and power from the sun. Adjust your diet. Diet is more important. Take no irritating food. Give up hot. If you can fast for a whole day, it is all the better. FAsting day you can take milk, water and fruits. Nature always tries to keep up healthy. Anger, hatred, fear generate poison in the blood. Anger produces fever, depression etc. Hatred causes nervous weakness, restlessness, cough, fever, indigestion, etc. Fear causes low blood pressure, weakness, destroys red blood cells, makes the face pale, affects the heart, liverand stomach, which produces indigestion, diarrohoea or constipation etc.

Renunciation: REmoves a host of ailments, rheumatism, diabetes, diseases of the liver and blood pressure.

Pure Love: Produces joy, peace of mind and harmonious function of the bodily organs.

Truth: Strengthens the heart and mind, bring happiness, peace of mind, inner calmness and spiritual strength. Meditation: It is a wonderful tonic, tones all systems and organs.

Relaxation: Exercise is necessary for health. Relaxation is equally necessary. You get complete relaxation in sleep. Disturbed sleep or dreamy sleep does not give full relaxation. Do not mistake laziness for relaxation. The lazy man is inactive. Who practises relaxation has vigour, strength, vitality and endurance. He never allows even a small amount of energy to trickle away. He accomplishes wonderful work, gracefully in a minimum amount of time. When you feel sleepy it indicates that your system is in need of rest. Give the needed rest to the brainand body at once. Meditation gives relaxation. (FROM A BOOK BY SIVANANDA)


# KAMALA ENTERPRISES
## INDIAN GROCERY STORE
(ROUTE 27)
251 FRENCH STREET
NEW BRUNSWICK, N.J.
08901
(201) 246-8262
Y.S. MURTHY

- Full Line Of Indo-Pak And West Indies Groceries
- Gold (Bangles, Coins & Chains)
- Jewelry (Semi-Precious Stones, Crystal, etc.)
- Sarees
- Video Movies (Tamil Telegu,
- Malayalam & Hindi Movies For
- Rent From $1.00 A Day
- Fresh Vegetables Every Week Including Karive Paku
  కరివేపాకు

- OUR PRICES CAN'T BE BEAT

CHECK OUT OUR "SALE PRICES" ON SELECTED ITEMS EVERY WEEK.

- ASK FOR OUR MONTHLY PAYMENT PLAN AT NO INTEREST.

OPEN SEVEN DAYS A WEEK
RAIN OR SHINE
STORE HOURS:
MONDAY THRU FRIDAY
10 A.M. TO 8:30 P.M.
SATURDAY & SUNDAY
8:00 A.M. TO 8:30 P.M.
Conveniently Located

SPECIAL
FOR $30.00 purchase Small S.S. Tumbler
FOR $60.00 purchase large Stainless Steel Glass
ALL FOR DELIVERY INFORMATION.

# శృంగార తరంగిణి

*ప ఉర జువాణో గామో మహూమాసో జో అణం పఈ తేరో!*
*జుణ్ణసురా సాహీణా అసఈ మూహెూఢ కిమర ఉ?!!*
*(గాథా సప్తసతి)*

రంగు రంగుల పూలతో ప్రకృతి అంతా రంగవల్లులు తీర్చిదిద్ది నట్లుంది. కొమ్మ కొమ్మకూ కొత్త చిగుళ్ళు. చిగురు చిగురుకూ నోరందిస్తున్న కోయిల. కోయిల కోయిలకూ గుండెను మురిపించే గొంతు. గొంతు గొంతులో గుబులెత్తించే పాట. పాట పాటలో బాధను మరపించే భావం. ఇలాగే ప్రకృతి సర్వస్వమూ ప్రణయ భావంతో పరవశిస్తూంది. పరువం పరవళ్ళు తొక్కు తున్న వనలక్ష్మి అప్పుడే వచ్చిన నవ వసంత కాంతుని ఒడిలో వాలి హోయలు పోతూంది.

'అది ఊరా!' కాదనిపిస్తూంది
చుట్టూ విరివిగా వున్న వృక్షాలూ, వాటిపై ఎగిరే
పక్షులూ చూస్తే.
'మరి— అది అడవా!' ఊహూ.. అదీ
కాదనిపిస్తూంది
అక్కడ వున్న తడకలూ తడకలతో వేసిన
గుడిసెలూ చూస్తే.

ఏమైనా- అది దట్టంగా చెట్టూ చేమలతో కలకలలాడే ఒక పల్లెటూరు అని మాత్రం తెలుస్తుంది. ఆ పల్లెలో దాదాపు అన్నీ గుడిసెలే.

అందులో ఒక గుడిసె ముంగిలిలో కూర్చుని ఒక పల్లె గృహిణి వసంత శోభను కాబోలు తిలకిస్తూంది.

## ఆలంబన

ముతక చీర కట్టినా ముత్యంలా మెరిసిపోతూందా ముద్దు గుమ్మ.

చెట్టూ పుట్టా మధ్య పుట్టడం వల్లేనేమో పుట్టెడు సోయగం పుణికి పుచ్చుకుంది.

నాగరక వక్రత తెలియని నగుమోము పండు వెన్నెల చిందిస్తూంది.

'పువ్వు పువ్వుకూ తుమ్మెద' అంటారు
ఈ పువ్వున కెన్ని తుమ్మెదలో!
"నారీ నారీ నడుమ మురారీ" అంటారు
ఈ నారి ఎందరు మురారుల నడుమ వుందో!!

పండుగ కాబోలు. ఆ రోజు మామూలుగా పనులకె పొలాలకెళ్ళే యువకులెవరూ వెళ్ళ లేదు.

ఆ చెట్టుకిందా— ఈ చెట్టుకిందా, అక్కడా— యిక్కడా ఒక్కొక్కరే చేరి ఆమెనే చూస్తున్నారు. ఏవో సైగలతో వ్యాఖ్యలు చేస్తున్నారు.

ఇది చాలదన్నట్లుగా, చిలిపిగాలి పైటను తొలగించింది. పరువాన్ని యింతలేసి కొంతలతో మరీ యిదిగా చూస్తున్నారు.

ఈ చుట్టూ పరివర్తిస్తున్న ఉద్దీపన విభ వాన్నంతా ఆమె గమనించక పోలేదు. గమనించినా ఏవో ఆలో చనలు నెమరేసుకుంటూంది.

మధ్య మధ్య ఇంటిలో నుంచి ముసలి భర్త దగ్గులూ, మూల్గులూ, ఎడనెడా రమ్మని పిలుపులూ — వినిపిస్తు న్నాయి.

అప్పట కూర్చున్నంత సేపూ ఆమె శరీరం — మనస్సు— రెండూ రెండు మథించిన సముద్రాలై పోయాయి. ఎన్ని అలలో! ఎన్ని సుడులో! ఎన్ని నురుగులో!

పైట సవరించుకొని లేచిందామె.

'అబ్బ!! ఇందాకటి సైగలు ఫలించాయి' అనుకుంటూ ఎవరికి వారు 'నా కోసమే!' అని భావిస్తూ ఎదురు చూస్తున్నారా యువకులంతా. కానీ, ఆ గృహిణి అడుగులు ముందుకెయ్యలేదు. వెనక్కు నడిచింది. వెనక్కు నడుస్తున్నా అందులో 'ముందడుగు' వుంది. ముందు చూపు వుంది.

ఆమె లోపలికి వెళ్ళి తలుపులేసుకుంది.

వెర్రెత్తించే వసంత ఋతువు.
ఊహలు పెంచే ఒంటరితనం.
ఉన్నా లేనట్లుండే ముసలి భర్త
పట్టు చిక్కని పరువం—
పైగా ప్రాయపు పోరు—
రా! రా! రమ్మని పిలిచే కోడెల జోరు—

ఇన్ని వున్నా పట్టుదప్ప లేదా గృహిణి. తన యింటి తలుపులు మూయడంతో యువకులందరి తలపులకు తలుపులు మూసింది.

ఎదురుగా—

'వాళ్ళంతా నిన్నాస్వాదించాలని చూస్తే
నీవు నన్నాస్వాదించాలని- నీకై ఎదురు
చూస్తు న్నా!"
అన్నట్లుంది— మద్య పాత్ర
మద్యానికే మత్తు గూర్చే ఆమె నేత్రాలు
మద్యపాత్రపై నిలిచాయి.

—మాదుగుల నాగఫణి శర్మ


IATA

**With Best Compliments From**

"For a fare deal ........" dial

"మీ ప్రయాణ సౌకర్యాలకు, వసతులకు మమ్మల్ని సంప్రదించండి. మీ రక్షణే మా కర్తవ్యం"...................

**SKYLINE INTERNATIONAL TRAVEL CORP.,**
307 East 44th. Street Suite 514
New York, N.Y. 10017

*All domestic and International Travel.*
*Prompt and Excellent Service.*
*Competative Air Travel Fares.*

*For more information please call:-*
*Mr.VIVIAN or*
*Mr.CHALAPATHI N.RAO*
*Chairman*

*Tel : 212-573-9016*
*212-370-9392*
*Telex : (ITT) 4941370*
*(answer back) SKYLINE*

## పండుగలు - ఓ అభిప్రాయం

సంక్రాంతి, ఉగాది, దీపావళి - ఈ మూడు పండుగలు ఎంతో కళకళలాడుతూ అందరు తెలుగువారూ ఏకమై చేసే పండుగలు. కొన్ని వేలమైళ్ళ దూరంగా వున్నా, మన పద్ధతులను పిల్లలకు తెలియజేయాలని, మన సంగీత, సాహిత్య, కళలను నేర్పించి ప్రదర్శనలనిప్పించుతున్నందుకు ఎంతో గర్వించవలసిన విషయం. అలాగే పండుగభోజనము అంటారు. మన బంధువుల తోటి, అక్క చెల్లెళ్ళ తోటి పండుగలు జరుపలేకున్నా మన స్నేహితులతో ఎంతో ఆనందంగా జరుపుకుంటున్నాం; ఇంత దూరాన వున్నామే అనే ఆలోచనలను రానివ్వకుండా. అందరూ తలో చేయి వేయకపోతే ఏ పనీ కొనసాగదు. "ఇంటింటికి ఒక పువ్వు ఈశ్వరుడికో మాలా" అన్నట్లు, అందరూ కలిసి వంటలు, పిండి వంటలు చేయకపోయినా, ఆ అలసట లేకపోయినా పండుగ అనిపించదు. అక్క చెల్లెళ్ళు, అన్నదమ్ములు, వదినా మరదళ్ళు, తల్లీ దండ్రులూ దూరంగా వున్న మనకు మన స్నేహితులే మనవారు. మన సంస్కృతి అటూ వుండేది ఈ పండుగలవల్లనే. మన వూళ్ళల్లో మన బంధువులంతా తలా ఓ పని చేసుకుంటూ, కబుర్లు చెప్పుకుంటూంటే పండుగ ఉత్సాహం కలుగుతుండేది. 'పండుగ వస్తుందంటే నే భయం బాబూ! ఏ పనులు చెప్పుతారోనని. నాకేం వంట పనులు చెప్పకుండేం' అనుకుంటే అసలు పండుగలకు, పరమార్థానికి, పరానికి కూడా దూరమవుతాము. "పండుగ" అంటే పరమ సంతోషాన్నిచ్చేది అని అర్థము.

— శ్రీమతి రాణి అంబ
Flushing, NY.


Live the good life.

THE EQUITABLE
Financial Services
The Equitable Life Assurance Society of the United States, N.Y., N.Y.

THOGA VISWAM
(201) 549-7575
(201) 499-9825

Low cost TERM-LIFE insurance designed to fit for the needs of your family.

PREFERRED ANNUAL PREMIUM FOR $200,000

| | Age30 | Age40 | Age50 | Age60 |
|---|---|---|---|---|
| MALE | $242 | $286 | $653 | $1470 |
| FEMALE | $221 | $259 | $604 | $1227 |

Discount at $500,000 and $1,000,000

Please contact me also regarding:-

Universal life, Whole life and Single premium policies. IRA, KEOGH, SUPER IRA New DISABILITY INCOME and HEALTH Insurance.

MY INTEREST IS IN YOU AND YOUR WELFARE.



718-899-5959

OPEN SEVEN DAYS A WEEK

ALI ENTERPRISES

AUDIO VIDEO OUTLET, INC.

73-08 37TH AVENUE, JACKSON HTS. NY 11372

TV'S, VCR'S, MAJOR APPLIANCES, ETC. (110-220 VOLTS)

RETAIL . WHOLESALE . EXPORT

MAIL ORDERS EXECUTED PROMPTLY

BIGGEST EXPORTER OF 220 VOLTS APPLIANCES TO INDIA

SPECIAL DISCOUNTS FOR TFAS MEMBERS

## ఆమె....నేను

ఆఫీసు పనిమీద విజయవాడ వెళ్ళాను. తిరుగు ప్రయాణంలో భీమవరంలో దిగవలసివచ్చింది. దిగి. పని ముగించుకుని ఆదరా బాదరా బస్టాండుకి వెళ్ళాను. అప్పటికే నర్సాపురం బస్సులన్నీ వెళ్ళిపోయాయి. లాస్ట్ ట్రెయిన్ వుంది. తిరిగి రిక్షాలో బయలుదేరి గబగబా స్టేషన్ కి వచ్చాను. ట్రయిను గంట లేటు. వెయిట్ చేస్తూ కూర్చున్నాను. కాలక్షేపానికి ఏదో పత్రిక కొని తిరగవేస్తున్నాను. కథ చదువుతూ పరిసరాలు మర్చిపోయాను. రివ్వున వేసే చలిగాలికి సన్నగా వణుకు మొదలైంది. కాళ్ళు ముడుచుకొని బెంచీపై పెట్టుకొని కూర్చున్నాను. ఊహూ....లాభం లేక పోయింది. చలి తీవ్రమైంది. అర్ధరాత్రి వేళ....సిగరెట్ దొరుకుతుందా.... ఏమో అనుకుంటూ. పాన్ షాపు కోసం చుట్టూ చూశాను. నా ప్రక్కన బెంచీ వెనుకగా....చలికి వణుకుతూ. చాలీచాలని గుడ్డలతో "అందాల్ని" కప్పుకుంటున్న అతివ. స్వాతంత్ర్యం వచ్చినందుకు సంతోషించాలో. లేక. ముప్పయి అయిదు సంవత్సరాలైనా అభివృద్ధి లేకపోగా. నానాటికి "దిగజారి" పోతున్నందుకు సిగ్గుపడాలో తెలియని "స్థితి"—ఈ పరిస్థితి. ఆమె: వర్షం వల్ల ఎటు వెళ్ళాలో తెలియక. ప్రక్కన నన్ను చూస్తూ. నేనంత తీక్షణంగా చూస్తున్నందుకు సిగ్గుపడ్తూ. చాలీచాలని వస్త్రాలు సర్దుకుంటూ... వాస్తవంలోకి వచ్చిన నేను: దిక్కుచచ్చిపోయి....ఆమె ఎలా అర్థంచేసుకుందో....అంతలోనే తేరుకున్నాను మేల్కొన్న మానవత్వంతో నా సూట్ కేస్ తెరిచి. పాత బట్టల జత యిచ్చాను- కట్టుకొని. శరీరం "కప్పుకోమని". ఆమె బట్టలు తీసికొని "అటు" వెళ్ళింది.... ఎంతకీ తిరిగి రాకపోతే 'సభ్యత' కాకపోయినా. కుతూహలంగా 'అటు' చూశాను ఏమైందా అని. దూరంగా టీ స్టాల్ దగ్గర.. నేనిచ్చిన బట్టలు కుదువ బెట్టి. ఆత్రంగా రొట్టె కొనుక్కుని తింటూ. ఆమె.... ....నేను నివ్వెరబోయాను... శరీరం దాచుకోమని యిచ్చిన బట్టలు. క్షుద్బాధతీర్చాయి ....ఏ అవసరం గొప్పది? నాలో నేనే మథనపడిపోయాను....

—భాగవతుల

## "షాక్ ట్రీట్ మెంట్"

గ్రామం. సూర్యం హాలు చేరేసరికి క్యూ హనుమంతుడి తోకలా గేటు బైటికి వచ్చేసింది. నిరుత్సాహంతో స్కూటరు మ ఇంటిదారి పట్టిద్దామని అనుకునేంతలో సూర్యంకి క్యూలోవాళ్ళ కాలేజీబ్యూటీ సరళ కనిపించే సరికి మెదడులో మెరుపులాంటి ఆలోచనవచ్చి రామంను స్కూటరు మీద రూంకి వెళ్ళిపొమ్మన్నాడు! తను సరళతో హాయిగా సినిమా చూసి రాత్రికి రూంకి వస్తాననగానే సహజంగా నెమ్మదైన స్వభావం గల రామం విషయం అర్థంగాక తెల్లమొహం వేశాడు

సూర్యం సరళను చూసి చిన్న నవ్వు పారేశాడు. అతని చొరవకి సరళ కంగారు పడింది.

"హలో! మీరొక్కరేనా లేక ఇంకా ఎవరైనా వచ్చేరా."

"అబ్బే! నేను...." సరళ వాక్యం పూర్తి కాకుండానే సూర్యం— "రక్షించేరు- నాకు కూడా ఓ టిక్కెట్టు తియ్యండి" అంటూ సరళ చేతిలో పది కాగితం పెట్టి ఆమె చెపుతున్నది వినకుండా బైటికి నడిచాడు సిగరెట్టు కాల్చుకోడానికి.

సరళ నోటికి రుమాలు అడ్డుపెట్టుకొని కిసుక్కున నవ్వింది పది నిమిషాల్లో సరళ దూరంగా నించున్న సూర్యం చేతిలో ఒక టిక్కెట్టు పెట్టి గబగబ నడుచుకుంటూ గేటుదాటిలోపలికి వెళ్ళిపోయింది.

హాల్లో స్లయిడ్సు వేస్తున్నారు. సూర్యం లోపలికి వెళ్ళి ఎ. 12 నంబర్ కుర్చీలో కూర్చొని గేటు వైపు చూస్తున్నాడు సరళ కోసం. బెల్లిలవ్వు అవుతున్నా సరళ రాక పోవడంతో సూర్యంలో కంగారు పుట్టింది. ఇంతలో ఒక అరవై ఏళ్ళ వృద్ధుడు చీకటిలో తడుముకుంటూ లైటుబాయ్ చూపించిన ఎ. 13 నెంబరు కుర్చీలో కూచున్నారు.

"సార్! ఈ సీటు మీదేనా" సూర్యం ప్రశ్నించాడు ముసలాయన్ని

"నేను క్యూలో గంటలకొద్దీ నుంచోలేనని మా మనవరాలు నాకు టిక్కెట్టు తీసిపెట్టింది" అంటూ సంగతి వివరించేరు సరళ తాత గారు.

సూర్యం గుండె గుభేలుమంది. ఎ. సి. హాల్లోకూడా చెమటపట్టింది సూర్యానికి అసలు విషయం అర్థమయేసరికి.

ఆ షాక్ నుంచి తేరుకోడానికి సూర్యం హాలు బైటికి నడిచేడు. ముసలాయన తన వేపే తెల్లబోయి చూస్తూంటే.

-అంగర వెంకటనారాయణరావు

"నిన్న ఎగ్జిబిషన్ కెళ్ళాలని నేనూ. సినిమాకెళ్ళాలని మా ఆవిడ ఛాలెంజ్ చేసుకున్నాం...."

"ఇంతకీ సినిమా ఎలా ఉంది?"

—తురాయి మురళీధర్, వరంగల్





## LAKSHMI PALACE

HOUSE OF QUALITY PRODUCTS
103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006
NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

WE CARRY:

* GROCERIES
* SAREES
* SMALL ELECTRICAL 110/220 VOLTS APPLIANCES
* JEWELERY & 24 KT. GOLD

VIDEO RENTALS IN HINDI, TAMIL, TELUGU, KANNADA, MALAYALAM, PUNJABI AND BENGALI MOVIES AT ATTRACTIVE RATES.
WE HAVE THE LATEST MOVIES.

STORE HOURS: WEEKDAYS 5-8 P.M. SAT. 12-6 P.M. SUN. 12-5 P.M

(201) 227-3564

CORALS, PEARLS , JADE , CRYSTALS
TURQUOISE AND COSTUME JEWELRY
AT DISCOUNT PRICES

NEETHA CORALS
IMPORTER

CALL : NEETA ACHARYA
TEL 718-779-2947
34-36 , 70 TH STREET
JACKSON HEIGHTS, NY 11372
* 4 BLOCKS FROM SAM & RAJ *
* 2 MILES FROM HINDU TEMPLE VIA NORTHERN BLVD *
* OPEN 7 DAYS BY APPOINTMENT
* MAIL ORDERS WELCOMED

# మాయా వినోదం

— బి.వి. పట్టాభిరామ్

## మాజిక్ సెన్స్

మెజీషియన్ టేబుల్‌మీద ఒక చిన్న డబ్బా వుంటుంది. దాంట్లో కొన్ని ప్లాస్టిక్ బిళ్ళలు ఉంటాయి. వాటిలో ఎరుపు రంగునీ, నీలం రంగునీ కూడా వుంటాయి. ఇపుడు మెజీషియన్ ఒక కాగితంమీద ఏదో వ్రాసి మడిచి ప్రేక్షకులలో ఒకరికి ఇచ్చి అతని జేబులో ఉంచమంటాడు. తరువాత ప్రేక్షకులలో మరొకరిని పిలిచి, డబ్బాలో ఉన్న ప్లాస్టిక్ బిళ్ళలను రెండేసి చొప్పున చూడకుండా బయటకు తీయమంటాడు. అలా తీసినపుడు రెండూ ఎరుపు రంగువే వస్తే, వాటిని కుడిచేతివైపు ఉంచమనీ, నీలం రంగువి వస్తే, ఎడమ చేతివైపు ఉంచమనీ చెప్తాడు మెజీషియన్. ఒకవేళ ఒకటి ఎరుపు రంగుదీ, మరొకటి నీలం రంగుదీ వచ్చినపుడు వాటిని టేబుల్‌మీద మధ్యగా ఉంచమంటాడు. అలా ఆ ప్రేక్షకుడు డబ్బాలో ఉన్న మొత్తం టోకెన్‌లను రెండేసి చొప్పున తీస్తూ అన్నింటినీ టేబుల్‌మీద 3 వరుసలలో సర్దుతాడు. ఇపుడు మొత్తం టోకెన్లను రంగులవారీగా లెక్కపెట్టమని చెప్తాడు మెజీషియన్. వారు లెక్కపెట్టిన తరువాత అంతకుముందు ఇంకో ప్రేక్షకునికి ఇచ్చిన కాగితంలో ఏమి రాసివుందో చదవమంటాడు. దానిలో "నీలంరంగు టోకెన్‌ల కంటే ఎరుపురంగు టోకెన్‌లు 8 ఎక్కువ వున్నాయి" అని వ్రాసి వుంటుంది. లెక్కపెట్టి చూస్తే సరిగ్గా కాగితంలో వ్రాసినట్లే వుంటుంది. ఇందులో మేజిక్ ఏమీ లేదు.

మీరు టోకెన్లను డబ్బాలో వేసినపుడే 24 ఎరుపు రంగువీ, 16 నీలం రంగువీ వేస్తే సరిపోతుంది. మీదే గెలుపు. యీ అంశం ఎలా చెయ్యాలో విపులీకరించడంకన్నా మీరు చేసి తెలుసుకుంటేనే సరదాగా వుంటుంది. ●

## వివిధ పత్రికల ప్రశంస

### ఆకర్షణీయంగా సాగిన "శ్రీకృష్ణ చాతుర్యం"

ఆంధ్రప్రభ హైదరాబాద్, మార్చి 20

వంశీ ఆర్ట్ థియేటర్స్, రేలంగి ఆర్ట్ అకాడమీ ఉమ్మడి ఆధ్వర్యంలో శ్రీ త్యాగరాయగానసభలో మార్చి 17న ప్రదర్శించిన "శ్రీకృష్ణచాతుర్యం" పౌరాణిక నాటిక ఆకర్షణీయంగా ఉన్నది. తిరుపతి వేంకట కవులు రచించిన "శ్రీకృష్ణరాయబారం" నాటకానికి ఇది సంక్షిప్తరూపం. రానున్న కురుక్షేత్ర యుద్ధంలో సహాయం అందించమని కోరడానికి వచ్చిన దుర్యోధన, అర్జునలను శ్రీకృష్ణుడు తన వాక్చాతుర్యంతో పలకరించి యుద్ధంలో తన సైన్యాన్ని దుర్యోధనునకు, తను మాత్రం అర్జునునకు సాయపడేటట్టు అంగీకరింపజేయటం, ఈ నాటిక సారాంశం. శ్రీకృష్ణుడిగా అమలాపురం కన్నారావు, అర్జునునిగా కాజా శరత్ బాబు పద్యాలను రమ్యంగా చదివారు. దుర్యోధనుడి పాత్రలో ఎల్. వి.యస్. శాస్త్రి హుందాగా ఉన్నారు. దర్శకుడు శ్రీ కె. జి. రాంప్రసాద్ అక్కడక్కడ "షాడోప్లే" ఏర్పాటు చేసి పూర్వ కథ ఘట్టాలను చూపించడం యుక్తియుక్తంగా ఉన్నది.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ ఎల్లోరా మారుతున్న సమాజ అభిరుచులకు అనుగుణంగా నాటకాన్ని రూపొందించినందుకు ప్రయోక్తలను అభినందిస్తూ, రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా కళాకారుడు కావటంవల్ల ఆయనను వంశీ వంటి సాంస్కృతిక సంస్థల కార్యకర్తలు సామూహికంగా కలిసి, రాష్ట్రంలో సంగీత, నృత్య, నాటక కళలకు ఇతోధిక సహాయము అర్థించవచ్చని సూచించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డా॥ సి. నారాయణరెడ్డిగారు అన్నికాలాల వసస్త్వాల గల ప్రేక్షకులకు ప్రమోదకరంగా ఉండే రీతిలో కావ్యానికి దీటైన నాటకం "శ్రీకృష్ణరాయబారం" అని వివరించారు.

"Sri Krishna Chaturyam" the shortened version of Krishna Rayabaram written by Tirupati Venkata Kavulu, was presented at Sri Thyagaraya Gana Sabha on March 17, under the auspices of Vamsee Art Theatres Amalapuram Kanna Rao as Sri Krishna and Kaja Sarat Babu as Arjuna rendered the verses well, L. V. S. Sastry as Duryodhana fitted his role K.G. Prasad directed. The introduction of shadow play for showing a few scenes in flash back was imaginative.

Mr. Ellora, who presided over the function held on the occasion, said that the State Government ought to come forward with more help for promotion of fine arts, the Chief Minister who was an actor should be approached in concert by the cultural organisations like Vamsee Mr. Ellora said,

Dr. C. Narayana Reddy, who was the chief guest, said that the time honoured drama achieved its indelible mark in the people's minds because of its appeal to different aesthetic tastes.

Deccan Chronicle

## ఎగిరే కవితలు

నా హృదయ హరిత పత్రం మీది
నవ్య భావాల గొంగళీ పురుగులు
రమ్యమైన కవితల సీతాకోక చిలుకలై ఎగురుతాయి
రంగు రంగుల కలల రెక్కలతో_రేపటి తోటల్లో

__కె. దినకర్, విశాఖపట్నం

Century 21

REALTOR® MLS

ANN CAIAZZO REALTY, INC.
623 Georges Road
North Brunswick, New Jersey 08902
Business (201) 246-2220
Residence (201) 297-7422

FOR YOUR EVERY REAL ESTATE NEED

o Buying a home
o Selling a home
o Commercial and Investment propert
o Relocation assistance

MURALI B. MANIKONDA
Sales Associate

*Each Office is Independently Owned and Operated*

N. SETHIA (N.Y.), INC.

IMPORTERS OF BURLAP & HEMP
EXPORTS - YOU ASK, WE WILL SUPPLY

*Vivek Bendre*
VICE PRESIDENT

310 MADISON AVENUE, SUITE 704
NEW YORK, N.Y. 10017
TEL: 212/557-1114/15/54
TLX: WU 128250

## AN APPEAL

A three year old Telugu boy PRAVIN DIBBA is undergoing liver transplant at the University of Minnesota Hospital. Pravin's parents William Dibba (father) and Prasamma (mother) live in BRONX/NY.

DIBBA LIVER FUND has been established under the auspices of CHILDREN'S TRANSPLANT ASSOCIATION to meet about $10,000 of expenses. Please donate generously. Checks can be written in the name of "CHILDREN'S TRANSPLANT ASSOCIATION: MEMO: DIBBA LIVER FUND" and send to
Dr. Hanumantha Rao Andavolu
17 Willow Lane
Irvington, NY 10533.
Phone: (914) 591-5064.

*For Your Legal Needs in the Tri-State Area*

**RADHIKA S. NAGUBANDI**

**ATTORNEY AT LAW**

**49 Maple Avenue, New City, NY 10956**

- REAL ESTATE
- IMMIGRATION
- MATRIMONIAL
- WILLS
- PROBATE
- PARTNERSHIPS
- INCORPORATIONS
- ESTATE PLANNING
- BUSINESS MATTERS

- *Admitted to practice law in NY, NJ, CT & MN*
- *Juris Doctor (cum laude), Hamline School of Law, MN*
- *Recipient of American Jurisprudence Awards*
- *Bachelor of Law, Andhra University, India*

APPOINTMENTS CAN BE MADE IN NEW YORK & NEW JERSEY

**(914) 634-3696 — (914) 634-4004 (evenings)**

ఇప్పుడే అందిన వార్త : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రులు శ్రీ జలగం వెంగళరావు గారు కేంద్ర పరిశ్రమల శాఖా మంత్రి గా నియమించబడ్డారు. తె.క.స. ఆయనకు అభినందనలు తెలుపుతున్నది.

DO YOU WANT TO KNOW HOW THE TAX REFORM BILL AFFECTS YOUR INCOME AND SAVINGS. MR. VENKIAH DAMA KINDLY CONSENTED TO ANSWER YOUR QUESTIONS. IF YOU PREFER, ANONYMITY OF YOURSELF WILL BE MAINTAINED. ONLY THE EDITOR WILL KNOW YOUR IDENTITY. PLEASE BENEFIT BY THE FORUM. KR.

**You have a friend**



**FOR YOUR EVERY BANKING NEED**

**STATE BANK OF INDIA**

NEW YORK BRANCH
460 PARK AVENUE
NEW YORK, NY 10022
PHONE: (212) 371-5600

FLUSHING BRANCH
42-08 MAIN STREET
FLUSHING, NY 11355
PHONE: (212) 445-3900

MEMBER F.D.I.C.

* OUR SPECIALITY – BANKING BY MAIL *

SERVICES OFFERED

INTERNATIONAL BANKING
DEPOSIT ACCOUNTS
LETTERS OF CREDIT
COLLECTIONS
FOREIGN EXCHANGE

CHECKING ACCOUNTS
– Regular
– Business
– Money Market Account

INVESTMENT ACCOUNTS
– Money Market Certificates
– Certificate of Deposit

LOANS
Lines of Credit for
– Individuals
– Business

OTHER SERVICES
– Remittances/fund transfers by drafts, mail transfers and wire transfers

Youth Forum

ANSWERS TO THIS MONTH'S 20 QUESTIONS. (P. 7 )

K.V.Rao

1. New Zealand(1893).
2. France, Spain and USSR in that order, USA is the fifth largest producer.
3. The idea of birth stones can be traced to ancient Israel, when they first classified 12 different gems for 12 tribes of Israel.
4. Mozambique and Angola.
5. Tanzania was formed by merger of Tanzanika and Zanzibar.
6. In Cuba(Guantanamo base).
7. If you have said as 'kangaroos', you lost it. Correct answer : Rabbits
8. France started constructing Panama Canal first, but after a bitter loss of the workers to yellow fever, they gave it up. Then USA did it.
9. Indonesia.
10. Mexico.
11. Last foreign power to rule Russia was France, (upto 1882)
12. In Switzerland in 1883. It is called Red Crescent in muslim countries.
13. Russia, Prussia and Austria conquered Poalnd within 24 hours of invasion and annexed their conquered pieces to their countries !
14. Carribean Islands are known as 'sugar islands' due to high sugar cane production, in almost all of them.
15. About 2 years ago, Israel blew up Iraq's nuc. reactor in "self defence"
16. Until some seeds were secretely smuggled out of the country, Brazil virtually had monopaly of rubber until 1875. Now synthetic rubber is making natural rubber less commercial.
17. USA first, Turkey 2nd largest army in NATO.
18. Venezuala.
19. Although Russia declared war on Japan during WW II, and the war has ended, somehow Russia and Japan have not signed a treaty yet.
20. Netherlands : in 1948 and again in 1980 !


# FORTH MARKETING

*143-01 HOLLY AVENUE*
*FLUSHING, NEWYORK - 11355*

GROWERS ** WHOLESALERS ** RETAILERS
*of all Tropical Vegetables & Fruits*

FRESH VEGETABLES JUST PLUCKED FROM GARDEN AVAILABLE EVERY WEEK

DRUMSTICKS ••• PAPRI ••• EGG PLANT ••• BITTER GOUARD
LONG BEANS ••• WINTER MELON ••• CHINESE SQUASH
INDIAN SQUASH ••• PICKLE MANGOES
FRESH CURRY & CORRIANDER LEAVES
AND MANY MORE

**VISIT OUR STORE WHERE QUALITY COUNTS MORE AND COSTS LESS**

*Monday thro Friday : 9a.m. to 7 p.m.*
*Saturday, Sunday & Holiday : 9a.m. to 8p.m.*

We are just located adjacent to the HINDU TEMPLE SOCIETY OF NORTH AMERICA

*(718) 445-5700 Bus.* *(718) 353-7678 Res.*

# WE GO HOME EVERY DAY.

When you want to go home to India you naturally think of Air-India. We go home every day. We depart every night from New York to London and India. We have the fastest flights, too.

What's more, you'll feel at home the moment you board an Air-India flight. We have Indian flight attendants. We have four channels of Indian music. We provide you with the latest Indian movies. And we offer you the authenticity of vegetarian and non-vegetarian Indian cuisine. And western cuisine, too.

There's no place like home. And no airline like Air-India.

Come home with us. We're your airline.




एअर-इंडिया

**AIR-INDIA**

**WE'RE YOUR AIRLINE**

For arrival and departure information 718-632-0100

TOLL FREE RESERVATIONS

Continental U.S. 800-223-7776; New York City 212-751-6200 • For Reservation Cancellations 212-751-8398